ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్

: fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

10-7-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 159 పేజీలు: 10+4 వెల: 6.50


భారత్‌పై చైనా 'వాటర్ బాంబ్'!

కర్ణాటకలో సిఎం మార్పు అనివార్యమా?

5



బుధవారం హైదరాబాద్‌లో నిర్వహించిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌లో పాల్గొన్న ముఖ్యమంత్రి, మంత్రులు

స్పీకర్ అనుమతితో నిపుణులను కూడా రప్పిద్దాం

కెసిఆర్ తేదీ చెప్తే చాలు.. వచ్చేస్తాం

జగన్‌తో కెసిఆర్ బంధం వల్లే తెలంగాణకు తీవ్ర నష్టం

నదీ జలాలు, కాళేశ్వరంపై పిపిపిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## అసెంబ్లీకి వస్తారా..

# ఫాంహౌస్‌కు రమ్మంటారా?

## సభలో ఉభయుల నిర్ణయాలపై చర్చిద్దాం..





పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌లో ప్రసంగిస్తున్న సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై9:** బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీ ఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓపెన్ ఆఫర్ ఇచ్చారు. కెసిఆర్ పాలనలో నిర్ణయాలు, మా పాలనలో నిర్ణయాలపై చర్చిద్దాం, వీధుల్లో,పబ్బుల్లో,క్లబ్బులో కాకుండా అసెంబ్లీలో చర్చి ద్దాం, రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. స్పీకర్ అనుమతితో నిపుణులను కూడా అసెంబ్లీకి ఆహ్వానిద్దాం, మీరు శాసనసభ సమావేశాలు పెట్టాలని ఎప్పుడు స్పీకర్‌కు లేఖ రాసినా మేం సిద్ధం అని స్పష్టం చేశారు.బుధవారం ప్రజా భవన్‌లో కృష్ణా నది జల వివాదాలు,కాళేశ్వరం ప్రాజెక్టు సమస్యలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 'మీ హయాంలో, మా హయాంలో తీసుకున్న నిర్ణయాలపై చర్చ పెడదాం. సభా నాయకుడిగా నేను మాట ఇస్తున్నా. ఎలాంటి గందరగోళం లేకుండా.. ఎవరి గౌరవానికి భంగం కలగకుండా చూసుకునే బాధ్యత నాది. కెసిఆర్ మీరు రండి.. ఎక్స్‌పర్ట్స్ ను >>2

## ప్రధాని మోడీకి నమీబియా

# అత్యున్నత పురస్కారం

'ఆర్డర్ ఆఫ్‌ది మోస్ట్ ఏన్షియంట్ వెల్‌విట్‌షియా మిరాబిలిస్'ను అందజేసిన అధ్యక్షురాలు డా.నెటుంబో



విండ్‌హోక్‌లో ప్రధాని మోడీకి'ఆర్డర్ ఆఫ్‌ది మోస్ట్ ఏన్షియంట్ వెల్‌విట్‌షియా మిరాబిలిస్'ను అందజేసిన నమీబియా అధ్యక్షురాలు డా.నెటుంబో నండిఎన్‌దైత్వా

**విండ్‌హోక్ (నమీబియా), జూలై 9:** ఐదుదేశాల పర్యటనలోభాగంగా తన చిట్టచివరి పర్యటనగా నమీబియాపర్యటనలో ఉన్న ప్రధానిమోడీ ఆదేశ అత్యున్నత పురస్కారం అందుకున్నారు. >>2

# కాటేసిన కల్తీకల్లు



## ఇద్దరు మహిళలు సహా నలుగురి మృతి

## చికిత్స పొందుతున్న సుమారు ఇరవైఐదు మంది

## ఐదు కాంపౌండ్లు సీజ్.. నిర్వాహకుల అరెస్టు



కల్తీ కల్లు తాగి మరణించిన చాకలి బొజ్జయ్య, నారాయణమ్మ, స్వరూప, సీతారామ్ (ఫైల్)

**హైదరాబాద్, జూలై9, ప్రభాతవార్త:** రాజధాని హైదరాబాద్ మహానగరంలో మరోసారి కల్తీకల్లు కలకలం రేపింది. రెండు రోజుల క్రితం కూకట్‌పల్లిలో జరిగిన ఘటనలో నల్గురు మృతిచెందగా.. సుమారు ఇరవైఐదు మంది వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. కొందరి పరిస్థితి విషమంగా ఉంది. అయితే మృత్యువాతకు కారణమైన కంపౌండ్‌తో పాటు మరో నాల్గింటిని ఎక్సైజ్ అధికారులు సీజ్ చేశారు. నిర్వాహకులపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. అయితే కల్లుసేవించి అస్వస్థకు గురికాగానే ఎవరికీ వారు ఆసుపత్రుల్లో చేరారు. వాంతులు, వీరేచనాలతో వరుసకట్టడంతో కల్తీకల్లు విషయం వెలుగుచూసింది. సమాచారం అందుకున్న ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు పలువురు ఎమ్మెల్యేలు, అధికారులు హుటాహుటీన నిమ్స్ ఆసుపత్రుకి వెళ్లి బాధితులను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని మంత్రి వైద్యులను ఆదేశించారు. కూకట్‌పల్లిలో హెచ్ఎంటీ కాలనీలోని కల్లు కంపౌండ్‌లో మంగళవారం రాత్రి జరిగిన కల్తీకల్లు ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను వెంటనే నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. >>2

## హెచ్‌సిఎ అధ్యక్షుడు, మరో ఇద్దరి

# అరెస్టు

### ఐపిఎల్ టిక్కెట్ల గోల్‌మాల్ కేసు

### సిఐడి కార్యాలయంలో విచారణ



**హైదరాబాద్, జూలై 9, ప్రభాతవార్త:** గత మార్చిలో జరిగిన ఐపిఎల్ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు (ఎస్ఆర్ హెచ్)ను టికెట్ల విషయంలో తీవ్ర ఇబ్బం దులకు గురిచేసిన ఘటనలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఎ) అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు సహా ఇతర సభ్యులను సిఐడి అధికారులు బుధవారం నాడు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అప్పట్లో జరిగిన గోల్‌మాల్ వ్యవహారాలకు సంబంధించి కీలక పత్రాలను కూడా సిఐడి జప్తు చేసింది. అనంతరం అరెస్ట యిన వారిని లక్‌డికాపూల్‌లోని సిఐడి కార్యాలయానికి తరలించి అక్కడ ప్రశ్నిస్తున్నారు. బిసిసిఐ పరిధిలో దేశ వ్యాప్తంగా వున్న రాష్ట్రస్థాయి క్రికెట్ సంఘాలలో తీవ్రమైన అభియోగాలను ఎదుర్కొంటున్న హెచ్‌సిఎ మరో మారు వార్తల్లో నిలిచింది. >>2



# ఎరువుల కొరత తీరుస్తాం

## సిఎం రేవంత్ వినతిపై కేంద్ర మంత్రి నడ్డా హామీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై9:** తెలంగాణ రైతులకు ఎరువుల కొరత లేకుండా అన్ని విధాలా సహకారం అందిస్తామని కేంద్ర రసాయన, ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డా హామీ ఇచ్చారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. మంగళవారం ఢిల్లీలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలోని బృందం కేంద్ర మంత్రిని కలిసి రాష్ట్రానికి సరిపడా యూరియా, ఎరువులు సరఫరా చేయాలని కోరారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి జూలై, ఆగస్టు నెలల్లో యూరియాను నిరాటంకంగా సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తి పై స్పందించిన కేంద్ర మంత్రి నడ్డా రైతుల అవసరాలను తీర్చడానికి మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణకు అవసరమైన మేరకు సరఫరా ఉండేలా చూసుకోవాలని ఎరువుల శాఖ >>2

# 'ఫ్యూచర్'లో భారీ పరిశ్రమలు

### ఆర్ఆర్ఆర్‌తో వివిధ పారిశ్రామిక క్లస్టర్ల నిర్మాణం

### మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టు ప్రతిష్టాత్మకం

### సిఐఐ సదస్సులో డి.సిఎం భట్టి





బుధవారం సిఐఐ సదస్సులో పాల్గొన్న డి.సిఎం భట్టి

**హైదరాబాద్, జూలై 9, ప్రభాతవార్త:** తెలంగాణ పెట్టుబడులకు స్వర్గధామమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆధునికత అభ్యుదయానికి కేంద్రంగా రాష్ట్రం ఉందని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో బుధవారం కాన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రీజినల్ రింగ్ రోడ్డును ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోందని తెలిపారు. రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణంతో ఫార్మా, ఐటీ కంపెనీలతో పాటు హౌసింగ్, అగ్రికల్చర్, హ్యాండ్లూమ్స్ వంటి అనేక రకాల పారిశ్రామిక క్లస్టర్ల నిర్మాణం జరుగుతుందని వివరించారు. హైదరాబాద్‌కు ప్రపంచం నలుమూలల నుంచి పెట్టుబడులు తరలివస్తున్నాయని తెలిపారు.మూసి పునర్జీవనంప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా చేపట్టామన్నారు. పెట్టుబడులకు హైదరాబాద్‌తో పాటు, రాష్ట్రం స్వర్గ ధామం లాంటిదని చెప్పారు. రాష్ట్రంలో నైపుణ్యం ఉన్న కార్మికులు ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తక్కువ ధరకు లభిస్తారన్నారు. చక్కటి వాతావరణం, కాలుష్య రహితం, 24 గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా వంటి అనేక అంశాలు పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయని వెల్లడించారు. నైపుణ్యం ఉన్న మానవ వనరులను సృష్టించడమే లక్ష్యంగా రాష్ట్రంలోని 100 ఐటిఐలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చామని తెలిపారు. ప్రస్తుతం హైదరాబాదులో హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ మూడు సిటీలు ఉన్నాయని, త్వరలో ఫ్యూచర్ సిటీ ఫోర్త్ సిటీ గా అందుబాటులోకి రాబోతుందన్నారు. ఫ్యూచర్ సిటీలో పరిశ్రమల ఏర్పాటుకు ప్రపంచవ్యాప్తంగా పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో పారిశ్రామికవేత్తలు కీలకం రాష్ట్ర అభివృద్ధికి, ఉపాధి కల్పన, సంపద సృష్టికి పారిశ్రామికవేత్తల సలహాలు సూచనలు స్వీకరించి అమలు చేసేందుకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామికవేత్తలను తమ కుటుంబ సభ్యులుగా పరిగణిస్తుంది, కలిసి సాగుదాం రాష్ట్రంలో మార్పుకు శ్రీకారం చూడదామని పేర్కొన్నారు. పారిశ్రామికవేత్తలు నిధులను పాఠశాలలు, నాలెడ్జ్ సెంటర్ల కోసమే కాకుండా రైతులు, మహిళల ప్రగతి కోసం కూడా ఖర్చు చేయాలని సూచించారు. సాంకేతిక యుగంలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, అనలి టిక్స్, ఆటోమేషన్ ఇవన్నీ నిర్ణయాలు తీసుకునే విధానాన్ని ఇవి మార్చి వేస్తున్నాయని చెప్పారు. రాష్ట్రంలో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ వల్ల ఎన్నో రంగాల్లో సామర్థం పెరిగిందన్నారు. లైఫ్ సైన్స్ నుంచి మొదలు పెడితే లాజిస్టిక్స్, మ్యానుఫ్యాక్చరింగ్ నుంచి పరిపాలన వరకు సామర్థ్యం పెరిగిందని వెల్లడించారు. ఆపరేషన్ సామర్థం కోసం కాకుండా బలమైన వ్యూహాత్మక నిర్ణయాల కోసం టెక్నాలజీపై పట్టు సాధించాలని సూచించారు.

# గురుకులాల్లో గొడ్డు చాకిరి!







## గిరిజన విద్యా సంస్థల్లో దాదాపు 1500 మంది పార్ట్‌టైం టీచర్లు, 500 మంది లెక్చరర్లు, 420 మంది కాంట్రాక్టు సిబ్బంది

**ప్రభాతవార్త, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన గురుకులాల్లో పని చేస్తున్న పార్ట్ టైం టీచర్స్, లెక్చరర్స్, నాన్ టీచింగ్ స్టాఫ్ చేత గొడ్డు చాకిరి చేపిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పేరుకే పార్ట్ టైంగా పూర్తిస్థాయిలో విధులతో చాలీచాలని వేతనాలతో ఇక్కడ శ్రమ దోపిడీ జరుగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గిరిజన గురుకుల విద్యా సంస్థల్లో దాదాపు 1500 మంది పార్ట్ టైం టీచర్స్, 500 మంది లెక్చరర్స్, 420 మంది కాంట్రాక్టు సిబ్బంది, 200మంది అవుట్ సోర్సింగ్ సిబ్బంది పనిచేస్తున్నారు. పార్ట్ టైం టీచర్స్‌కు నెలకు రూ.18,200, లెక్చరర్స్‌కు రూ.23,400, కాంట్రాక్ట్ సిబ్బందికి రూ.19,500, ఔట్సోర్సింగ్ సిబ్బందికి రూ.15,600 వేతనం చెల్లిస్తున్నారు. రెగ్యులర్ లెక్చరర్స్, టీచర్స్ రూ.1 లక్ష నుంచి రూ.2 లక్షల 50 వేల వరకు కూడా వేతనాలు తీసుకుంటున్నప్పటికీ పార్ట్ టైం టీచర్స్, లెక్చరర్స్‌కి నెలకు రూ.25,000 దాటకుండా >>2

### తక్కువ జీతాలతో వేళాపాళలేని విధులు

### 2 దశాబ్దాలుగా వేడుకుంటున్నా జీతాలు పెంచని వైనం

### ఉద్యోగ భద్రత లేని పార్ట్‌టైమర్లు

## ఎపిలో 7 మండలాల విలీనం వల్లే భద్రాచలం

# భూముల వివాదం

2 మంత్రి కొండా సురేఖ



## రేపు తెలంగాణకు


# అమిత్‌షా

**హైదరాబాద్,జులై 9, ప్రభాతవార్త:** కేంద్ర హోంశాఖమంత్రి అమిత్‌షా తెలంగాణ పర్యటన ఖరారైంది. ఈనెల 11న హైదరాబాద్‌లో జరిగే అధికార భాషా ఉత్సవంలో అమిత్ షా పాల్గొనను న్నారు. అఖిల భారతీయ రాజ్ భాషా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం.. హిందీతో పాటు భారతీయ భాషలను ప్రోత్సహించడానికి, పరిపాలనలో విదేశీ భాషల ప్రభావాన్ని తగ్గించడానికి ఉద్దేశించింది. అయితే ఈ కార్యక్రమం వివరాల గురించి ఇంకా అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు.

# కూలిన వంతెన

## గుజరాత్‌లో దుర్ఘటన:10 మంది మృతి

## నదిలోపడిపోయిన చిన్నవాహనాలు



వదోదరలో బుధవారం కూలిన వంతెన దృశ్యం

**వదోదర (గుజరాత్), జూలై 9:** గుజరాత్‌లోని వదోదరలో బుధవారం తెల్లవారుజామున వంతెన మధ్యాభాగం కూలిపోయింది. దీనితో వంతెనపై వస్తున్న వాహనాలు కొన్ని నదిలోపడిపో యాయి. ఈ ప్రమాదంలో 10 మంది మృతి చెందారు. ఇప్పటివరకూ ఆరుగురిని కాపాడారు. పద్రా వద్ద మహిసాగర్ నదిపై ఉన్న గంభీర వంతెన కూలటంతో నాలుగు వాహనాలు నదిలో పడ్డాయి. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సహా వివిధ శాఖల సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గల్లంతైన మరికొందరి కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. వదోదర ఆనంద్ పట్టణాలను >>2



నమీబియాలోని విండ్హోక్ విమానాశ్రయంలో బుధవారం తనకు స్వాగతం పలకడానికి వచ్చిన కళాకారుల డ్రమ్స్ వాయిస్తున్న ప్రధాని మోడీ

# ప్రధాని మోడీకి నమీబియా అత్యున్నత పురస్కారం

>> 'ఆర్డర్ ఆఫ్‌ది మోస్ట్ ఏన్షియంట్ వెల్‌విట్‌షియా మిరాబిలిస్' పురస్కారాన్ని ఆదేశ అధ్యక్షురాలు డాక్టర్ నెటుంబో నంది ఎన్‌దైత్వా ప్రధానిమోడీకి బుధవారం ఈ పురస్కారం అందచేసారు. నమీబియా రాజ్యాంగం దఖలుపరిచిన అధికారాల ఆధారంగా నమీబియా అత్యున్నత పురస్కారాన్ని విభిన్న రంగాల్లో విశిష్టసేవలందించిన భారతప్రధాని నరేంద్రమోడీకి అందచేస్తున్నందుకు ఎంతో గర్వంగా ఉందని వ్యాఖ్యానించారు. నమీబియాలో శాంతి, సమన్యాయం స్థాపనకోసం సామాజిక ఆర్థిక అభివృద్ధికోసం ప్రధానిమోడీ అవిరళ కృషిచేసారని ఆమె ఈసందర్భంగా పేర్కొన్నారు. కేవలం నమీబియాకే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా శాంతిసామరస్యం కోసం విశేషకృషిచేసారన్నారు. ఈ పురస్కారంతోప్రధానిమోడీ ప్రపంచ దేశాలనుంచి 27 అత్యున్న తపురస్కారాలను అందుకున్నట్లయింది. ప్రస్తుత పర్యటనలో ఇది నాలుగో పురస్కారం. 1995లో స్థాపించిన ఈపురస్కారాన్ని 1990లో నమీబియా స్వాతంత్ర్యం పొందినప్పటినుంచి అమలులోకి తెచ్చారు. విబిన్నరంగాల్లో నమీబియాకోసం అందించిన సేవలు, నాయకత్వ లక్షణాలున్న ప్రముఖులు, విదేశీ ప్రముఖులకు ఈపురస్కారాన్ని అందచేస్తున్నారు. నమీబియాలో అత్యంత పేరున్న ప్రముఖ ఎడారిమొక్క వెల్‌విట్షియా మిరాబిలిస్ పేరుతో ఈ అవార్డును అందిస్తున్నారు. అంతకుముందు ప్రధానిమోడీ నమీబియా అధ్యక్షురాలు నెటుంబో నాండిఎన్‌దైత్వాతో ద్వైపాక్షిక చర్చలుజరిపారు. డిజిటల్ టెక్నాలజీ, రక్షణరంగం, భద్రత, వ్యవసాయం, హెల్త్‌కేర్, విద్యారంగం, సంక్లిష్ట ఖనిజ వనరుల పరంగా పరస్పరం సహకరించుకోవాలనినిర్ణయించారు.

# కూలిన వంతెన

>> కలిపే గంభీర వంతెన కూలటంతో ఆ రెండు పట్టణాల మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గుజరాత్ నుంచి సౌరాష్ట్రకు వెళ్లే వాహనాలకు ఈ వంతెన ప్రధాన మార్గంగా ఉంది. సరైన మరమ్మతులు లేకపోవడం వల్లే కూలిపోయిన వంతెన కూలిపోయిందని అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. వంతెన కూలిన సమాచారాన్ని బుధవారం తెల్లవారుజామున స్థానికులు అగ్ని మాపక దళం, రెస్క్యూ బృందానికి సమాచారం అందించారు. అగ్ని మాపక శాఖ, ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు వెంటనే రంగంలోకి దిగాయి. ముగ్గురిని నది నుంచి సజీవంగా బయటకు తీశారు. ఇప్పటి వరకు ఆరు మృతదేహాలను గుర్తించగా, మరికొందరు నదీ గర్భంలో చిక్కుకు పోయినట్లు అనుమానిస్తున్నారు. సహాయక చర్యలు ఇంకా కొనసాగు తున్నాయి. ప్రమాదం జరిగిన సమయంలో అనేక వాహనాలు వంతెన మీదుగా వెళుతున్నాయని స్థానికులు చెప్పారు. వడోదర, ఆనంద్ జిల్లాల అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ప్రమాదం విషయం తెలియగానే ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ అధికారులను అప్రమత్తం చేశారు. నిపుణులను సంఘటనా స్థలానికి పంపి వంతెన కూలిపోవడానికి గల కారణాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. కులిపోయన వంతెనను 1985లో నిర్మించినట్లు మంత్రి రుషికేష్ పటేల్ పేర్కొన్నారు. అవసరమైనప్పుడు దాని నిర్వహణను ఎప్పటికప్పుడు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రమాదానికి గల కచ్చితమైన కారణాన్ని తెలుసుకుంమని ఆయన అన్నారు. ఒక ట్రక్కు, ఒక ఎకో, కొన్ని బైక్‌లు కింద పడిపోయాయి. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. వంతెనపై ఇరుక్కుపోయిన ట్యాంకర్ కింద పడకుండా చర్యలు తీసుకుంటున్నాం రెస్క్యూ బృందాలు చర్యల్లో నిమగ్నమై ఉన్నాయని ఆనంద్ జిల్లా కలెక్టర్ ప్రవీణ్ చౌదరి పేర్కొన్నారు. ఆనంద్ ఎస్పీ గౌరవ్ జసాని ప్రమాదంపై స్పందించారు. ఆనంద్ వడోదరలను కలిపే వంతెనలో ఒక భాగం కూలిపోయిందని తెలిపారు. మూడు నుంచి నాలుగు వాహనాలు నదిలో పడిపోయాయని సహాయక చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. రెస్క్యూ బృందాలు ఇప్పటి వరకు 9 మృతదేహాలను వెలికి తీసినట్లు హోంమంత్రి హర్ష సంఘ్వీ తెలిపారు. మరో ఆరుగురిని 6 మందిని రక్షించినట్లు వెల్లడించారు.

# ప్రభాకర్‌రావు లాప్‌టాప్, సెల్‌ఫోన్ జప్తు

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

## నేడు మళ్లీ విచారణ

హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త: రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో మొదటి ము ద్దాయిగా వున్న ఎస్ఐబి మాజీ బాస్ ప్రభాకర్ రావు అప్పట్లో వాడిన లాప్‌టాప్, సెల్‌ఫోన్‌ను సిట్ అధికారులు జప్తు చేశారు. ఎస్ఐబి బాస్‌గా పనిచేసిన సమ యంలో వాడిన లాప్‌టాప్, సెల్‌ఫోన్‌ను తమకు ఇవ్వాలని సిట్ అధికారులు కోరుతుండడం తెలిసిందే. అమెరికా నుంచి భారత్‌కు వచ్చి రెండు నెలలు అవుతునా న్న వీటిని పోలీసులకు ఇచ్చేందుకు ఆయన ససేమిరా అన్నారు. ఇవి తన వద్ద లేవని ఒకసారి, పాడయినట్లు మరోసారి చెప్పినా చివరకు సిట్ అధికారుల నుంచి ఒత్తిడి పెరగడంతో వాటిని పోలీసులకు అందజేశారు. కాగా ప్రభాకర్ రావు నుంచి జప్తు చేసిన లాప్‌టాప్, సెల్‌ఫోన్‌ను సిట్ అధికారులు ఫోరెన్సిక్ లాప్‌కు పం పారు. వీటిలోని డేటాను తిరిగి వెలికి తీసేందుకు సిట్ అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ సమయంలో ప్రభాకర్ రావు కీలక హోదాలో వుండడం తో ఆయన వాడిన లాప్‌టాప్, సెల్‌ఫోన్ సిట్ విచారణలో కీలకంగా మారింది. అయితే వీటిలో డేటా ఏమేరకు వుందనేది తెలియడం లేదు. ఒకవేళ వీటిలోని డేటాను ధ్వంసం చేసి వున్నా ఫోరెన్సిక్ లాప్ అధికారులు తిరిగి తెప్పించే వీలుంది. గతంలో కొన్నిసార్లు ఫోరెన్సిక్ లాప్ అధికారులు ధ్వంసం అయిన కంప్యూటర్లు, సెల్‌ఫోన్లు, లాప్ టాప్‌లలో డేటాను తిరిగి వచ్చేలా చేయడంతో సిట్ అధికారులు దీనిపై ఆశగా వున్నారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరిగేందుకు ఏడాది ముందు అంటే 2022 నవంబర్ నుంచి 2023 నవం బర్ వరకు ప్రభాకర్ రావు లాప్‌టాప్, సెల్‌ఫోన్ కాల్ డేటాను బయటకు తీయాలని సిట్ అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఆ సమయంలో ప్రభాకర్ రావు ఎవరెవరి ఫోన్లను ట్యాపింగ్ చేశారు...? దీనికి సంబంధించి ఎవరెవరితో మాట్లాడారు...? ఇందులో ఉన్నతాధికారులు ఎందరు...? రాజకీయ నేతలు ఎందరు...? అనే దానిపై సిట్ అధికారులు స్పష్టత కోసం ప్రయత్నిస్తున్నారు. మరోవైపు రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఎ న్నికలకు నెల రోజుల ముందు అంటే 2023 అక్టోబర్, నవంబర్ నెలల మధ్య ప్రభాకర్ రావు బృందం 618 మంది ఫోన్లను ట్యాపింగ్ చేసినట్లు సిట్ ఇప్పటికే గుర్తించింది.

# ఎపిలో 7 మండలాల విలీనం వల్లే భద్రాచలం భూముల వివాదం

## మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్,జులై 9, ప్రభాతవార్త: ఏపీలో ఏడు మండలాలు కలవడంతోనే భద్రాచలం దేవాలయ భూములు వివాదం తలెత్తిందని,ఇది చాలా రోజులుగా నడుస్తోందని మంత్రి కొండా సురేఖ అన్నారు. మంత్రి కొండా సురేఖ బుధవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఈ ఆలయ భూముల్లో ఇప్పటికే 60 కట్టడాలు వచ్చాయి.చాలా రోజుల నుంచి వారికి నచ్చజెబుతున్నాం..కానీ ప్రతిసారి గొడవలు జరుగుతూనే ఉన్నాయి.. ఈసారి ఏకంగా దాడి చేసే ప్రయత్నం చేశారన్నారు.దీనిపై ఏపీలో కేసు నమోదు చేయాల్సి ఉందని, అందుకే తాము చర్యలు తీసుకోవడం సాధ్యం కావడం లేదన్నారు. ఏపీ ప్రభుత్వం సరిగ్గా స్పందించడం లేదని, ఈ అంశంపై ఇప్పటికే ఏపీ ప్రభుత్వానికి లేఖ రాశామన్నారు. ఏపీతో మాట్లాడాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను సైతం రిక్వెస్ట్ చేశామన్నారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామికి పురుషోత్తపట్నంలో భూములున్నాయి. ఆ భూమిలో అనుమతి లేకుండా భవన నిర్మాణ పనులు చేపడుతుండటంతో భద్రాచలం టెంపుల్‌సిబ్బంది దాన్ని అడ్డుకునే క్రమంలో ఆ గ్రామస్థులతో తరచూ ఘర్షణ జరుగుతోందన్నారు.ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో భద్రాద్రి రాముడికి సుమారు 1,300 ఎకరాల భూమి ఉండగా.. అందులో అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నంలోనే గరిష్ఠంగా889.5 ఎకరాలు ఉందని, పురుషోత్తపట్నంలోని భూమి ఎక్కువ భాగం ఆక్రమణకు గురైందన్నారు. కోర్టు తీర్పు ప్రకారం ఈ భూమిపై దేవస్థానానికి హక్కులు లభించాయి కాని వీటిని పురుషోత్తపట్నం వాసులు పరిగణనలోకి తీసుకోవటం లేదన్నారు.

# కొరత తీరుస్తాం

>> అధికారులను ఆదేశించారు. యూరియాను వ్యవసాయేతర అవసరాలకు మళ్లించకుండా, రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు సమానంగా ఎరువులు పంపిణీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వ అధికారులను కోరారు. ఇదే సమయంలో తెలంగాణలో యూరియా వినియోగం పెరుగుతుండటంపై కేంద్ర మంత్రి నడ్డా ఆందోళన వ్యక్తం చేశారు. 2023-24 యాసంగి తో పోలిస్తే 2024-25 యాసంగిలో యూరియా అమ్మకాలు 21శాతం అధికమయ్యాయని అన్నారు. రసాయన ఎరువుల అధిక వినియోగాన్ని తగ్గించి, సేంద్రీయ, సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి కేంద్రం ప్రణామ్ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రోత్సాహకాలు అందిస్తుందని ప్రస్తావించారు.

## వారం - వర్జ్యం

10-07-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు
పౌర్ణమి రా. 2.05
పూర్వాషాఢ పూర్తి
వర్జ్యం : మ. 2.52-4.33
దు.ఉ. 10.03-10.55, 2) మ. 3.16-4.08
శుభసమయం:ఉ. 6.15-7.00, సా. 6.10-7.00
రాహుకాలం - మ. 1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** సన్నిహితుల సహాయంతో ముఖ్యమైన వ్యవహారాలు పూర్తిచేస్తారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు.

**వృషభం:** ఆస్తి వ్యవహారాలలో ఎదురైన చికాకులు కొంతవరకు తీరుతాయి. వివాహం ఉద్యోగయత్నాలు కలిసివస్తాయి.

**మిథునం:** కొంతకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలు కొంతవరకు తీరుతాయి.

**కర్కాటకం :** జీవిత భాగస్వామి సహాయ సహకారాలతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. వస్తులాభాలు.

**సింహం:** బంధువుల నుండి శుభవార్తలు అందుకొంటారు.ఆస్తి వ్యవహారాలో ఎదురైన చికాకులు కొంతవరకు తీరుతాయి.

**కన్య :** కాంట్రాక్టులు అతికష్టం మీద దక్కించుకొంటారు. రాజకీయ, పారిశ్రామిక రంగాలలోని వారికి కొంత అనుకూలంగా వుండును.

**తుల :** మీలోని ప్రతిభకు గుర్తింపు పొందుతారు. ఆరోగ్య సమస్యలు ఎదురైన అధిగమిస్తారు.

**వృశ్చికం:** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.సంతానం నాకు సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు.

**ధనుస్సు:** గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. దూరప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**మకరం:** కొత్త కార్యక్రమాలకు, వ్యాపారాలు ప్రారంభిస్తారు. చేపట్టిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**కుంభం:** భాగస్వామ్య వ్యాపారాలు ప్రారంభిస్తారు. చేపట్టిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**మీనం :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఫాంహౌస్‌కు రమ్మంటారా?

>> పిలుద్దాం.. స్టేక్ హోల్డర్స్ ను పిలుద్దాం. అర్థవంతమైన చర్చ పెడదాం అని స్పష్టం చేశారు. ఒకవేళ మీ(కెసిఆర్) ఆరోగ్యం సహకరించకపోతే, తారీఖు చెప్పండి.. ఎర్రవల్లి ఫామ్ హౌస్‌కు నేను మంత్రుల బృందాన్ని పంపుతా.. మాక్ అసెంబ్లీ నిర్వహిస్తాం. కాదు కూడదు నేను(సిఎం రేవంత్‌రెడ్డి) కూడా రావాలంటే ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో జరిగే ప్రజాప్రతినిధుల సమావేశానికి రావడానికి నేనుకూడా సిద్ధం అని స్పష్టం చేశారు.కెసీఆర్ తన కంటే చాలా సీనియర్ అని, ఆయన వద్దకు వెళ్లేందుకు తనకెలాంటి భేషజాలు లేవన్నారు. తాను కూడా రావాలని కేసీఆర్ కోరుకుంటే తప్పకుండా వెళ్తానని చెప్పారు.తాను కెటిఆర్ అడిగినట్లుగా రాను. మేం మొదటి నుంచి క్లబ్బులకు పబ్బులకు దూరం. వాస్తవాలను ప్రజలకు అందించడమే మా ఉద్దేశం అని పేర్కొన్నారు. ప్రజా భవన్ లో సమావేశం ఏర్పాటు చేస్తే హరీష్ రావు మా మంత్రి శ్రీధర్ బాబుకు ఫోన్ చేసి అభ్యంతరం వ్యక్తం చేశారట. ఇది గడీ కాదు.. ఇది ప్రజా భవన్.. ఎవరైనా ఇక్కడికి రావచ్చు అని పేర్కొన్నారు.తెలంగాణ హక్కులను ఎవరికీ తాకట్టు పెట్టం. తెలంగాణ హక్కుల విషయంలో దేవుడు ఎదురొచ్చినా నిటారుగా నిలబడి పోరాడుతాం అని పేర్కొన్నారు. అధికారం కోల్పోయి, ఆ తర్వాత డిపాజిట్లు కోల్పోయి, ఆ తరువాత అభ్యర్థులు కూడా దొరకక ఫ్రస్టేషన్‌లో కొందరు విచిత్రమైన వాదన తీసుకొస్తున్నారని బిఆర్ఎస్ నేతలను ఉద్దేశించి మాట్లాడారు. ఏడాదిలోనే సర్వం నాశనమైంది అన్నట్లు.. మళ్లీ వాళ్లు వస్తేనే బాగుపడుతుందన్నట్టు ఒక వితండవాదన తీసుకొస్తున్నారని బిఆర్ఎస్‌ను దుయ్యబట్టారు.సాగునీటి ప్రాజెక్టులపై చట్టసభల్లో చర్చిద్దామని సూచన చేశా, క్లబ్బుల్లో పబ్బుల్లో కాకుండా చట్టసభల్లో చర్చ చేసుకుందామని కోరా, కానీ సడన్ గా ఆయన(కెటిఆర్) వచ్చి ఏదేదో మాట్లాడారు. అలాంటి మాటలకు నేను ఎలా సమాధానం చెబుతానో అందరికీ తెలుసు, కానీ వారిలా ఆ స్థాయికి నేను దిగజారలేను అని పేర్కొన్నారు. ఆనాడు హైదరాబాద్ నగరానికి తాగునీరు అందించిన తరువాతే మిగిలిన జలాలపై చర్చిస్తామని మాట్లాడి ఉంటే పరిస్థితి వేరుగా ఉండేదన్నారు. జూరాల నుంచి పాలమూరు రంగారెడ్డికి నీటిని తరలించుకుంటే ఏపీకి అవకాశం ఉండేది కాదు, తెలంగాణలోకి ప్రవేశించిన వెంటనే కృష్ణా నీటిని ఒడిసిపట్టుకుని ఉంటే.. రాయలసీమకు నీరు తరలించుకు వెళ్ళే అవకాశం ఉండేది కాదు అని చెప్పారు. నీళ్లను తీసుకెళ్లడం ద్వారా పవర్ ప్రాజెక్టు డీ ఫంక్ట్ అవడంతో విద్యుత్ పరంగానూ తెలంగాణకు నష్టం జరిగిందని చెప్పారు. పాలమూరు రంగారెడ్డిలో 2 టీఎంసీలను తరలించాల్సి ఉంటే 1 టీఎంసీకి తగ్గించారు. అంచనాలు పెంచారు.. తరలించాల్సి న నీటిని తగ్గించారు అని బిఆర్ఎస్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో ఏ ఒక్క ప్రాజెక్టును పూర్తి చేయకపోవడంతో రావాల్సి న హక్కులు రాకపోగా.. ప్రయోజనం లేకుండా పోయిందని గత బిఆర్ఎస్ పాలన తీరుపై తప్పుపట్టారు. కృష్ణా జలాల వినియోగం విషయంలో ఉమ్మడి రాష్ట్రంలో పాలకులు చేసిన అన్యాయం కంటే వెయ్యి రెట్లు కెసిఆర్ తెలంగాణకు ద్రోహం చేశారు. ఇందుకు శిక్షించాల్సి వస్తే.. ఉమ్మడి రాష్ట్ర పాలకులను ఒక్క కొరడా దెబ్బ కొట్టాల్సి వస్తే కేసీఆర్ చేసిన పనికి వంద కొరడా దెబ్బలు కొట్టాల్సి న పరిస్థితి అని చెప్పారు. రావాల్సి న నీటి కోసం మేం పోరాటం చేస్తుంటే.. ఇవాళ మాపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని బిఆర్ఎస్‌ను తప్పుపట్టారు. బేసిన్లు భేషజాలు లేవని కేసీఆర్ ఏ రకంగా చెప్తారు?, వారి(ఏపీ) పక్షాన వకాల్తా పుచ్చుకోవడానికి వారికి పాలేరుగా మారారా? అని కెసిఆర్‌ను ప్రశ్నించారు. గోదావరి నదిపై ప్రాణహిత చేవెళ్ల 2007-08 లో మొదలు పెట్టారు.రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లో ఆయకట్టు తొలగించారు. 24,25,26 ప్యాకేజీలను తొలగించారు. మొత్తం 4 లక్షల ఎకరాల ఆయకట్టును తొలగించారు అని చెప్పారు. గోదావరి జలాలలను ఏపీ తరలించుకుపోవడానికి బేసిన్లు, భేషజాలు లేవని చెప్పిన కేసీఆర్, కృష్ణా బేసిన్ కు అనుకుని ఉన్న గోదావరి జలాలను రంగారెడ్డి, నల్గొండ జిల్లాలకు నీరు తరలించకుండా ఎందుకు ఆయకట్టు తొలగించారు. కేసీఆర్ దీనికి సమాధానం చెప్పాలి అని ప్రశ్నించారు. వాళ్ల(ఏపీ) మెప్పు కోసం తెలంగాణ హక్కులను తాకట్టు పెట్టారు. వాళ్లు(బిఆర్ఎస్) చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి రోడ్డెక్కి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో 54 లక్షల ఎకరాలకు నీళ్లిస్తే ఒక ఎకరాకు నీళ్లివ్వడానికి చేసిన ఖర్చు రూ. 93 వేలు, కేసీఆర్ 15 లక్షల ఎకరాలకు నీళ్లిస్తే.. ఒక ఎకరాకు నీళ్లివ్వడానికి వాళ్లు చేసిన ఖర్చు రూ.11లక్షలు అని వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో మొదలు పెట్టిన ప్రాజెక్టుల్లో ఏ ఒక్క ప్రాజెక్టునైనా పూర్తి చేశారా కేసీఆర్ సమాధానం చెప్పాలని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అన్యాయం జరిగిందన్న నువ్వు తెలంగాణ ఏర్పడ్డా ఆ ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదు? అని ప్రశ్నించారు. బేసిన్లు లేవని భేషజాలు లేవని కేసీఆర్ గతంలో చెప్పారని, గోదావరిలో 3 వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయని చెప్పారని, గోదావరి, కృష్ణా, పెన్నా బేసిన్ వరకు నీళ్ల తరలించుకోవచ్చని చెప్పారని, రాయలసీమను రత్నాల సీమగా చేస్తామని కేసీఆర్ చెప్పారని గుర్తు చేశారు. ఏపీ మాజీ సీఎం జగన్‌కు సూచనలతో పాటు టెండర్లు, జీవోలు ఇచ్చేలా సహకరించారని, కేసీఆర్, జగన్ అనుబంధం ఎలాంటిదైనా తెలంగాణకు తీరని నష్టమని విమర్శించారు. ఇద్దరి మధ్యే అనుబంధం పెంచుకుంటే తమకేం అభ్యంతరం లేదని, తెలంగాణ ప్రజలకు మరణ శాసనం రాసే అధికారం కేసీఆర్‌కు ఎవరూ ఇవ్వలేదని వెల్లడించారు. తుంగభద్ర, కృష్ణా, బీమా జలాలు తొలుత గద్వాలకు వస్తాయని, తెలంగాణకు వచ్చిన వెంటనే నీటిని ఒడిసి పట్టుకోవాల్సి ఉందని అన్నారు. తెలంగాణ వదిలితేనే ఏపీ ప్రాజెక్టులకు నీళ్లు దొరుకుతాయని, తెలంగాణకు వచ్చినప్పుడు వదిలేసి ఏపీ నుంచి తిరిగి వచ్చాక చివరకు తీసుకునేలా చేశారని ఆరోపించారు. ముందే ఒడిసి పడితే ఏపీ ప్రాజెక్టులకు నీళ్ల తరలించే అవకాశం లేకుండా ఉండేదని అన్నారు. జూరాల నుంచే నీళ్లు తెచ్చుకుంటే ఏపీ నీళ్లు కొల్లగొట్టే అవకాశం ఉండేది కాదని, కేసీఆర్ నిర్ణయాలు కృష్ణా పరివాహక రైతులకు మరణశాసనంగా మారాయని ఆరోపించారు. ప్రాజెక్టుల్లో తెలంగాణకు వాటా వస్తే తక్కువ ధరకు విద్యుత్ వచ్చేదని, శ్రీశైలం, సాగర్, పులిచింతలలో విద్యుదుత్పత్తిలో వాటా వస్తే తక్కువ ధరకు వచ్చేదని, బారానా, ఆఠానాకు దొరకాల్సి న విద్యుత్‌ను యూనిట్ రూ.10కి కొనే పరిస్థితి వచ్చిందన్నారు.

# హెచ్‌సిఎ అధ్యక్షుడు, మరో ఇద్దరి అరెస్టు

>> హె చ్‌సిఎ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు సహా ఆయన సహచర సభ్యులను సిఐడి అరెస్టు చేయడం సంచలనం రేపింది. ఈ ఏడాది ముగిసిన ఐపిఎల్ సీజన్‌లో హైదరాబాద్ ఫ్రాంఛైజీ అధిపతి ఎస్ఆర్‌హెచ్‌కు ఉప్పల్ స్టేడియం వాడుకునేందుకు హెచ్‌సిఎ అనుమతి ఇచ్చింది. ఇందుకుగానూ నిబంధనల మేరకు ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం హెచ్‌సిఎకు ఫీజు చెల్లించడంతో పాటు స్థానికంగా మ్యాచ్‌లు జరిగినపుడు పది శాతం టికెట్లు ఉచితంగా ఇచ్చింది. అయితే తమకు 20% టికెట్లు ఉచితంగాకావాలని లేకుంటే మ్యాచ్‌లు జరగనిచ్చేది లేదని హెచ్‌సిఎ పెద్దలు అప్పట్లో ఎస్ఆర్‌హెచ్‌ను బెదిరించడం దుమారం రేపింది. దీనిపై ఎస్ఆర్ హె చ్ యాజమాన్యం కూడా తగ్గకుండా ఇష్టం వచ్చినట్లు చేసుకోండని తేల్చి చెప్పింది. దీనికి ప్రతీకారంగా హెచ్‌సిఎ పెద్దలు హైదరాబాద్‌లో జరిగిన ఒక మ్యాచ్‌లో విఐపి గ్యాలరీ బాక్స్‌ను తాళం వేయడం, ఎస్ఆర్‌హెచ్ నిర్వాహకులకు ఇబ్బందులు కలిగించారు. దీంతో ఆగ్రహం చెందిన ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం వున్న ప ళంగా హైదరాబాద్‌ను వీడి మరో నగరానికి వెళ్లేందుకు సిద్ధపడడంతో పాటు దీనిపై హెచ్‌సిఎకు లేఖ రాసింది. ఈలేఖ బయటకురావడం సంచలనంరేపింది. హైదరాబాద్ సన్ రైజర్స్ యాజమాన్యం లేఖ బయటకు రావడంతో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రంగంలో దిగి ఎస్ఆర్‌హెచ్ జట్టును ఎపికి రావాలని తాము అన్ని వసతులు కల్పిస్తామని వెల్లడించింది. నిబంధనల మేరకు పది శాతం టికెట్లు (3900 టికెట్లు) హెచ్‌సిఎకు ఉచితంగా అందజేస్తున్నా మరో పది శాతం టికె ట్లు ఉచితంగా ఇవ్వాలని హెచ్‌సిఎ పెద్దలు బ్లాక్ మెయిల్ చేశారని, ఈ విషయంలో హెచ్‌సిఎ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు వ్యవహారశైలి తమను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేసిందని ఎస్ఆర్‌హెచ్ అధిపతి కావ్య మారన్ తన లేఖలో వెల్లడించారు. ఈ క్రమంలో ఉప్పల్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన ఐపిఎల్ మ్యాచ్ సందర్భంగా విఐపి గ్యాలరీకి తాళం వేశారని, ఇది తమను తీవ్ర అసౌకర్యానికి గురిచేసిందని కావ్య మారన్ తెలిపారు. ఈ వ్యవహారం దుమారం రేపడం తో దీనిపై వెంటనే రంగంలో దిగిన సిఎం రేవంత్ రెడ్డి ఈ ఘటనపై విచారణ చేయాలని విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను ఆదేశించింది. ఈ వ్యవహారంపై ఏకంగా సిఎం రంగంలో దిగడంతో హెచ్‌సిఎ పెద్దలు వెంటనే దిద్దుబాటు చర్యలకు దిగి హైదరాబాద్ సన్‌రైజర్స్‌తో రాజీ కుదుర్చుకున్నారు. మరోవైపు సర్కారు ఆదేశాల దరిమిలా విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు హెచ్‌సిఎ అక్రమాలపై పూర్తిస్థాయిలో విచారణ చేసి అక్రమాలను నిగ్గు తేల్చారు.

# హెచ్‌సిఎ గోల్‌మాల్‌పై నేడు సిఐడి ప్రకటన

హైదరాబాద్,జూలై9, ప్రభాతవార్త: ఐపీఎల్ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతో గొడువపడి వివాదాలకు కారణమైన హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) గోల్‌మాల్ కేసుపై గురువారం సీఐడీ కీలకమైన ప్రకటన విడుదల చేయనుంది. దీనికి సంబంధించి బుధవారం హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్‌రావుతో పాటు మరో ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు సీఐడీ అదనపు డీజీ చారుసిన్హా బుధవారం రాత్రి పేర్కొన్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.



భారీ వర్షం తర్వాత చెరువును తలపిస్తున్న ఢిల్లీ -గురుగ్రామ్ ఎక్స్‌ప్రెస్‌వే పై వెళ్తున్న వాహనాలు, ప్రజలు

# గురుకులాల్లో గొడ్డు చాకిరి!

>> స్వల్ప వేతనాలు మాత్రమే ఇస్తుండటం శోచనీయం. జీతాలు తక్కువ చెల్లిస్తూ విధులు మాత్రం రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా నిర్వహించాలని హుకుం జారీ చేయడం గమనార్హం. దీంతో కురుకులంలో శ్రమదోపిడి బట్టబయలైతోంది. రెగ్యులర్స్‌తో పాటు పూర్తిస్థాయిలో సమానంగా విధులు నిర్వహిస్తున్న తమకు వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని పార్ట్ టైం ఉద్యోగులు దాదాపు రెండు దశాబ్దాలకు పైగా నెత్తి నోరు కొట్టుకుని రోదిస్తున్న ఏ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదు.

**క్షణం క్షణం భయం భయంగా..**

గిరిజన గురుకులాల్లో పనిచేస్తున్న పార్ట్ టైం ఉద్యోగులు రోజుకొకరు ఎక్కడో ఒక్కాడా...రకరకాల కారణాలతో ఉద్యోగాల నుంచి తొలగిపోతుండటంతో క్షణం క్షణం భయం భయంగా వీరు విధులు నిర్వహిస్తున్నారు. 2024 25 విద్యా సంవత్సరంలో రెగ్యులర్ టీచర్స్, లెక్చరర్స్ భర్తీతో దాదాపు 3000 మందికి పైగానే పార్ట్ టైం ఉద్యోగులను తొలగించటంతో వారు రోడ్డున పడ్డారు. వీరికి ఎటువంటి ఉద్యోగ భద్రత లేకపోవడం గమనార్హం. గిరిజన గురుకులాల్లో 20 ఏళ్లకు పైగా పని చేసే పార్ట్ టైం బోధన, బోధనేతర సిబ్బంది ఉండటం విశేషం. ఉద్యోగ భద్రత కల్పించకపోవడం, వేతనాలు కూడా పెంచకపోవడంతో కొందరు రిటైర్మెంట్ కు దగ్గరగా కూడా ఉండటం గమనార్హం. గత ఏడాది ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న దాదాపు 5 వేల మందికి పైగా కాంట్రాక్టు లెక్చరర్స్ ను గత బిఆర్ఎస్ సర్కార్ రెగ్యులర్ చేసింది. 2014 ముందు పనిచేసిన ప్రతి ఒక్కరూ రెగ్యులర్ అయ్యారు. పదేళ్ల సర్వీస్ ఉన్న వాళ్లు కూడా రెగ్యులర్ అయ్యారు. మరి అప్పటికే గిరిజన గురుకులాల్లో దాదాపు 20 ఏళ్లు కు పైగా సర్వీస్ పూర్తి చేసిన పార్ట్ టైం ఉద్యోగులు ఉన్నప్పటికీ గత ప్రభుత్వం కూడా వీరి పైన కనీసపు జాలి చూపించలేదు. దీంతో గిరిజన గురుకులాల పార్ట్ టైం ఉద్యోగులు ఎంతగానో నష్టపోయారు.కనీసం కాంగ్రెస్ సర్కార్ అయినా మినిమమ్ టైమ్స్ స్కేల్ ఇస్తుందని గత 18 నెలలుగా ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నప్పటికీ ఎండమావు గానే మిగిలిపోయింది.

**ఇది గొడ్డు చాకిరి కాదా ...!?**

రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన గురుకులాల్లో పనిచేస్తున్న పార్ట్ టైం టీచర్స్,లెక్చరర్స్, సిబ్బంది విధుల నిర్వహణలో వేళాపాల లేనేలేదు. వీరు ప్రతిరోజు ఉదయం8 గంటలకు బడికి వస్తే, రాత్రి10గంటలకు ఇంటికి పోవాల్సి న పరిస్థితి ఏర్పడింది. ఉదయం టిఫిన్ డ్యూటీ, 8:15 నిమిషాలకే తరగతుల నిర్వహణ, మధ్యాహ్నం లంచ్ డ్యూటీ, సాయంత్రం స్నాక్స్ డ్యూటీ,మళ్ళీ రాత్రి 7 నుంచి 10 గంటల వరకు నైట్ స్టడీ అవర్స్ పేరుతో డ్యూటీ, హౌస్ మేడం డ్యూటీ, నైట్ స్టేయింగ్ డ్యూటీ, అవసరమైతే గేటు డ్యూటీ కూడా వీరితో చేపిస్తుండటం గమనార్హం. బయట వేరే అవకాశాలు దొరకక, చేసే గత్యంతరం లేక పార్ట్ టైం ఉద్యోగులు బతుకు బండిని భారంగా ఈడుస్తున్నారు. ఎవరికి చెప్పుకోలేక, చెప్పుకున్న సమస్య పరిష్కారం కాక వారు సతమతమవుతున్నారు. ఎవరైనా రెగ్యులర్ అధ్యాపకులు వస్తే అర్ధాంతరంగా ఉద్యోగాల నుంచి తొలగి పోవాల్సి ందే. ఇటీవల కాలంలో అలా ఈ ఉద్యోగాలను వదిలి రోడ్డును పడ్డ కుటుంబాలు ఎన్నో ఉన్నాయి.అక్రమ డిప్యూటిషన్ లు సైతం విచ్చలవిడిగా ఇవ్వడంతో కొందరు పార్ట్ టైం ఉద్యోగులు తొలగి పోవాల్సి వచ్చింది. ఇంత జరుగుతున్న వీరి పట్ల ఏ అధికారి కూడా కనీసకు సానుభూతిని తెలియ చేయకపోవడం గమనార్హం. శ్రమ దోపిడీ జరుగుతున్నా ఇది అన్యాయం అని తెలిసినా కూడా ఎవ్వరు కూడా నోరు మెదపటం లేదు. రేష్నలైజేషన్ పేరుతో త్వరలో మరికొంతమంది పార్ట్ టైం ఉద్యోగస్తులను తొలగిస్తారు అన్న వార్తలతో వీరికి కునుకు పట్టడం లేదు. కొన్ని కోర్సులను కూడా రద్దు చేస్తారని ప్రచారం జరుగుతుండటంతో ఖిమూలిగే నక్కపైఖి తాటికాయ పడ్డఖి చందంగా వీరి పరిస్థితి తయారయింది. పార్ట్ టైం నాన్ టీచింగ్ స్టాఫ్ పరిస్థితి కూడా అధ్వాన్నంగా ఉంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులర్ ప్రక్రియ పూర్తికాకుండానే అర్ధాంతరంగా నిలిచిపోయింది. వీరి పరిస్థితి అడకత్తెరలో పోకచక్కలా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన గురుకులాలలో పనిచేస్తున్న పార్ట్ టైం ఉద్యోగస్తుల శ్రమ దోపిడీపై దృష్టి సారించాలని పార్ట్ టైం ఉద్యోగస్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు. కనీసం తమకు మినిమం టైం స్కేల్ వర్తింపచేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# కాటేసిన కల్తీకల్లు

>> మెరుగైన వైద్యం అందించాలని ఆగమేఘాలపై అధికారులను ఆదేశించింది. అయితే బాధితులు క్రమక్రమంగా పెరుగుతుండడంతో అత్యవసరానికి ఐదు అంబులెన్సులను సిద్ధం చేశారు. ఈ ఘటనలో చికిత్స పొందుతూ బుధవారం నలుగురు మృతి చెందారు. నగరంలోని సాయిచరణ్ కాలనీకి చెందిన సీతారాం (47), చాకలి బుజ్జయ్య (55), నారాయణమ్మ (65), స్వరూప (52)లు ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. 674 లీటర్ల కల్తీకల్లు బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిర్వాహకులైన నగేష్ గౌడ్, బట్టి శ్రీనివాస్ గౌడ్, టి. శ్రీనివాస్ గౌడ్, టి.కుమార్ గౌడ్, తీగల రమేష్‌లకు చెందిన మరో ఐదు కంపౌండ్లు బాలనగర్ ఎక్సైజ్ పరిధిలోనే ఉన్నాయి. వాటిని సైతం ఎక్సైజ్ పోలీసులు దాడులు చేపట్టి సీజ్ చేశారు. వారందరిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

**అస్వస్థతతో ఆసుపత్రులకు పరుగు...**

వారంత కూలీనాలి చేసే కార్మికులు పొద్దంతా కాయకష్టం చేసుకుని మహిళలు, వృద్ధులు, పురుషులు సాయంకాలం కల్లుసేవిస్తుంటారు. ఆ రోజు కూడా సుమారు 25మంది మహిళలు, పురుషులు సదరు కల్లుకంపౌండ్‌కు వెళ్లి కల్లును సేవించారు. వీరంతా కూకట్‌పల్లిలో హైదర్‌నగర్, ఎల్లమ్మబండ, తదితర ప్రాంతాలవారే. మరుసటి రోజు సోమవారం నుంచి నిషా ఎక్కి ఒక రోజు తర్వాత కళ్లుతిరగడం, బీపీ హెచ్చుతగ్గులు, వాంతులు, వీరోచనాలతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వారిని వెంటనే ఆయా కుటుంబ సభ్యులు వేర్వేరు ఆసుపత్రులకు తరలించారు.వారంతా కల్లు సేవించడంతోనే అస్వస్థతకు గురైనట్లుగా తెలుసుకున్న ఆసుపత్రి సిబ్బంది దీనిపై పోలీసులకు సమాచారం అందించారు. ఆసుపత్రికికు చేరుకుని విచారణ చేపట్టారు. హోలిస్టిక్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ స్వరూప అనే మహిళ మృతిచెందగా..కుటుంబసభ్యులు అంత్యక్రియలకు ఏర్పాట్లు చేశారు. సాధారణ మృతి కాదని, కల్తీకల్లు ఘటన అని నిర్ధారించుకున్న పోలీసులు మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అంతకు ముందు కల్తీకల్లు నమూనాలను ఎక్సైజ్ పోలీసులు ల్యాబ్‌కు తరలించారు.

**ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి, ఎమ్మెల్యేలు పరామర్శ...**

కల్తీకల్లు ఘటనలో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, అరికెపుడి గాంధీలు వేర్వేరుగా వచ్చి పరామర్శించారు. ఘటనకు కారణమైన కల్లుకంపౌండ్ సీజ్ చేయడంతో పాటు నిర్వాహకులైన వారిపై కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునారవృత్తం కాకుండా భద్రత చర్యలు చేపడుతామన్నారు. అదేవిధంగా ఎక్సైజ్‌శాఖ నిర్లక్ష్యంతోనే మృత్యువాత, అనారోగ్యపాలయ్యారని ఎమ్మెల్యేలు విమర్శించారు. బాధ్యులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

**సమగ్ర విచారణ చేపట్టాలి: ఈటెల రాజేందర్, ఎంపీ**

కల్లీకల్లు ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని ఎంపీ ఈటెల రాజేందర్ డిమాండ్ చేశారు. కంపౌండ్లను కట్టడి చేయాలని తెలిపారు. బాధితులను ప్రభుత్వం తరపున వైద్యం అందించాలి. ఆదాయం కోసం ప్రభుత్వం మద్యం దుకాణాలను ప్రోత్సాహిస్తుంది.ఔషదాల కంటే మద్యం దుకాణాలే అధికంగా నడుస్తున్నాయని విమర్శించారు.

# మస్క్ 'గ్రోక్ చాట్‌బాట్'ను చుట్టుముట్టిన వివాదాలు

**వాషింగ్టన్, జూలై 9:** ప్రపంచ శ్రీమంతుడు ఎలాన్ మస్క్‌కు చెందిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) స్టార్టప్ అభివృద్ధి చేసిన 'గ్రోక్ చాట్‌బాట్' తీవ్ర వివాదంలో చిక్కుకుంది. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ లో ఈ చాట్‌బాట్ నియంత అడాల్ఫ్ హిట్లర్‌ను సమర్థిస్తూ చేసిన వ్యాఖ్యలు పెను దుమారం రేపాయి. ఈ ఘటనతో ఏఐ నైతికత, భద్రతపై మరోసారి తీవ్ర చర్చ మొదలైంది. ఇటీవల టెక్సాస్‌లో సంభవించిన వరదల్లో చిన్నారులు మరణించడాన్ని కొందరు సోషల్ మీడియాలో సంబరంగా జరుపుకున్నారు. ఈ తరహా విద్వేషపూరిత పోస్టులను ఎదుర్కోవడానికి 20వ శతాబ్దపు చారిత్రక నాయకుల్లో ఎవరు సరైన వ్యక్తి అని ఒక వినియోగదారుడు ప్రశ్నించగా, గ్రోక్ ఏఐ అనూహ్యమైన సమాధానం ఇచ్చింది. ఇలాంటి నీచమైన శ్వేతజాతి వ్యతిరేక ద్వేషాన్ని ఎదుర్కోవడానికి నిస్సందేహంగా అడాల్ఫ్ హిట్లర్ అని వ్యాఖ్యానించింది. మరో పోస్టులో, చనిపోయిన పిల్లల గురించి రాడికల్స్ ఆనందపడటాన్ని ప్రస్తావిస్తే నన్ను అప్పుడు హిట్లర్ అంటారా, అయితే ఆ మీసం నాదేనండి" అంటూ పోస్ట్ చేసింది. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో వినియోగదారుల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. వెంటనే స్పందించిన గ్రోక్ సంస్థ, ఈ అనుచితమైన కంటెంట్‌ను తమ దృష్టికి తెచ్చినందుకు ధన్యవాదాలుతెలిపింది. "గ్రోక్ ఎక్స్‌లో పోస్టులు చేసే ముందు విద్వేషపూరిత ప్రసంగాలను నిరోధించడానికి చర్యలు తీసుకున్నామని ఒక ప్రకటనలో పేర్కొంది. ఎలాన్ మస్క్ కూడా దీనిపై స్పందిస్తూ, గ్రోక్ పనితీరును గణనీయంగా మెరుగుపరిచామని చెప్పారు.

# 34 మెడికల్ కాలేజీలకు ఎన్ఎంసి గ్రీన్ సిగ్నల్

**హైదరాబాద్,జూలై 9, ప్రభాతవార్త :** తెలంగాణలోని 34 ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు ఎన్ఎంసీ(నేషనల్ మెడికల్ కమిషన్) గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఒక్క కాలేజీకి కూడా జరిమానా ఎన్ ఎంసీ జరిమానా విధించలేదు. 4090 ఎంబీబీఎస్ సీట్లు యథావిధిగా కొనసాగనున్నాయి. ఫ్యాకల్టీ కొరతను అధిగమించేందుకు తీసుకుంటున్న చర్యలను ప్రశంసించిందింది ఎన్ఎంసీ. ఫ్యాకల్టీ కొరతను అధిగమించేందుకు టీచింగ్ ఫ్యాకల్టీకి పెద్ద సంఖ్యలో ప్రమోషన్లు ఇచ్చింది. ప్రభుత్వం 44 మంది సీనియర్ ప్రొఫెసర్లకు, అడిషనల్ మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లుగా ప్రమోషన్లు కల్పించింది. వారందరికీ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రిన్సిపాల్స్, టీచింగ్ హాస్పిటల్లకు సూపరింటెండెంట్లుగా నియమించింది.. అసోసియేట్ ప్రొఫెసర్లుగా పనిచేస్తున్న 278 మందికి, ప్రొఫెసర్లుగా పదోన్నతులు కల్పించింది. ఈ ప్రమోషన్లతో అన్ని కాలేజీల్లో ప్రొఫెసర్ల కొరత, డిపార్ట్మెంట్ హెచ్వోడీల సమస్య తీరనుంది. అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా పనిచేస్తున్న సుమారు 231 మంది అసోసియేట్ ప్రొఫెసర్లుగా ప్రమోషన్లు ఇచ్చేందుకు ఆరోగ్యశాఖ చర్యలు ప్రారంభించింది.అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్,అడిషనల్ డీఎంఈ వంటి పోస్టులను నేరుగా రిక్రూట్ చేసుకునే అవకాశం లేకపోవడంతో, ప్రమోషన్ల ద్వారా ఈ పోస్టులను భర్తీ చేస్తుంది.607 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను నేరుగా భర్తీ చేసేందుకు మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఇటీవలే నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇదిగాక సుమారు మరో 714 పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. ఈ అంశాలన్నీ మెడికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ అధికారులు ఎన్ఎంసీకి వివరించారు. దీంతో ఎన్ఎంసీ సంతృప్తి వ్యక్తం చేసింది.కొన్ని టీచింగ్ హాస్పిటల్లలో బెడ్ల సంఖ్య తక్కువగా ఉందని ఎన్ఎంసీ లేవనెత్తింది. ఈ నేపథ్యంలో 21 టీచింగ్ హాస్పిటల్స్‌లో కలిపి సుమారు 6 వేలకుపైగా బెడ్లను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ప్రతి కాలేజీ పర్యవేక్షణకు మెడికల్ కాలేజీ మానిటరింగ్ కమిటీ(ఎంసీఎంసీ) లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీలు అన్ని కాలేజీల్లో పర్యటించి, కాలేజీ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నాయి. రాష్ట్రంలో 2022 నుంచి 2024 మధ్యలో ఒకేసారి 25 కాలేజీలు ఏర్పాటైన తీరును ఎన్ఎంసీకి అధికారులు వివరించారు. అన్ని కాలేజీలకు, వాటి అనుబంధ టీచింగ్ హాస్పిటల్స్‌కు భవనాలను నిర్మిస్తున్న విషయాన్ని ఎన్ఎంసీ తెలియజేశారు. భవన నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన ఎన్ఎంసీ, అన్ని పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసుకుని విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించింది.

4 నెలల్లో పూర్తిస్థాయిలో అన్ని సమస్యలను పరిష్కరించుకోవాలని ఎన్ఎంసీ సూచించింది. ఈ మేరకు అన్ని కాలేజీలకూ పర్మిషన్లను యథావిధిగా కొనసాగిస్తున్నట్టు స్పష్టం చేసింది.మరోవైపు ఎంబీబీఎస్ కౌన్సిలింగ్ ప్రక్రియను ప్రారంభించేందుకు కాళోజి హెల్త్ యూనివర్సిటీ సిద్ధమవుతోంది.త్వరలోనే నీట్ స్టేట్ ర్యాంకులను విడుదల చేయనున్నారు. ఆ తర్వాత మెడికల్ కౌన్సిలింగ్ కమిటీ షెడ్యూల్ ప్రకారం కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభిం చనున్నారు.

# నటి ముచ్చర్ల అరుణ ఇంట్లో ఇడి సోదాలు

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త:** చెన్నై నగరంలో వుంటున్న టాలీవుడ్ నటీ అలనాటి హీరోయిన్ ముచ్చర్ల అరుణ ఇంట్లో బుధవారం కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) అధికారులు సోదాలు నిర్వహించారు. అరుణ భర్త మోహన్ గుప్తా రియల్టర్. ఆయనకు సంబంధించిన వ్యాపార లావాదేవీలపై అందిన ఫిర్యాదుల నేపథ్యంలో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. చెన్నైలోని కపాలీశ్వరన్ నగర్‌లోని అరుణ ఇంట్లో పది మందికి పైగా ఈడీ అధికారులు రెండు బృందాలుగా వచ్చి సోదాలు చేబట్టారు. సోదాల సందర్భంగా పలు పత్రాలను ఈడీ జప్తు చేసినట్లు తెలిసింది. దీనిపై ఈడీ అధికారులు ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదు. దీనిపై అరుణ కుటుంబం కూడా మీడియాతో మాట్లాడలేదు. టాలీవుడ్‌లో 1980దశకంలో వచ్చిన సీతాకోకచిలుక సహా పలుచిత్రాల్లో ఆమె హీరోయిన్‌గా నటించారు.



# శ్రీశైలం 3గేట్లు ఎత్తివేత

## 882 అడుగులకు చేరుకున్న డ్యాం

### కొనసాగుతున్న విద్యుదుత్పత్తి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 9, ప్రభాతవార్త:** శ్రీశైలం ప్రాజెక్టు 4గేట్లు తెరుచుకున్నాయి. కర్ణాటక నుంచి కృష్ణా నదికి భారీగా వరద జలాలు రావడంతో జూరాల నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు గత నెల రోజుల నుంచి దాదాపుగా ప్రతిరోజు నీళ్లు వచ్చి చేరుతున్నాయి. దీంతో ప్రాజెక్టు నీటిమట్టలు గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులగాను ప్రస్తుతం 882అడుగులకు చేరుకున్నది. ఇక నీటినిల్వలు 215 టీఎంసీలకు గాను 201.1205 టీఎంసీలకు చేరుకున్నాయి. ప్రాజెక్టు మూడుగేట్లను 10 అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. కాగా భారీ ఇన్ ఫ్లోతో ఏపీలోని పోతిరెడ్డిపాడుతో పాటుగా తెలంగాణలోని మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి నీళ్లు విడుదల చేస్తున్నారు. అలాగే కుడి గట్టు జలవిద్యుత్ కేంద్రానికి 31,978, ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రానికి 35,315 క్యూసెక్కులు ద్వారా రెండు తెలుగు రాష్ట్రాలకు విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతుంది. ప్రస్తుతం ప్రాజెక్టుకు జూరాల నుంచి 28,658 క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 57,515 క్యూసెక్కుల నీళ్లు వచ్చి డ్యాంలోకి చేరుతున్నాయి.విద్యుత్ ఉత్పత్తితో పాటుగా కల్వకుర్తి ఎత్తిపోతల, పోతిరెడ్డి పాడు రిజర్వాయర్లకు మరియు నాగార్జునసాగర్‌కు నీళ్లు తరలి వెళ్తున్నాయి.



# రాజస్థాన్‌లో కూలిన జాగ్వార్: ఇద్దరు పైలట్లు మృతి

**జైపూర్, జులై 9:** భారత్ వాయుసేనకు చెందిన జాగ్వార్ యుద్ధ విమానం కూలి పోయింది. రాజస్థాన్‌లోని చురు జిల్లాకు చెందిన భనుడా గ్రామ సమీపంలో ఈ ఘటన జరిగింది. ఇద్దరు పైలట్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో పౌర ఆస్తులకు ఎలాంటి నష్టం వాటిల్లలేదు అని ఐఎఎఫ్ వెల్లడించింది. ఆ యుద్ధ విమానం సూరత్‌గఢ్ ఎయిర్‌బేస్ నుంచి టేకాఫ్ అయింది. కూలిపోవడానికి ముందు అది నియంత్రన కోల్పోయినట్లు కనిపించిందని స్థానికులు వెల్లడించారు. ఆకాశంలో పెద్ద శబ్దం వినిపించిందని మండిపోతూ పొల్లాలో పడిందని చెప్పారు. శకలాల నుంచి ఒకరి మృతదేహాన్ని వెలికితీశారు. ఆ యుద్ధవిమానంలో చెలరేగిన మంటు పంటపొలాలకు వ్యాపించాయని, వాటిని తాము ఆర్పామని స్థానికులు చెప్పారు.

## ఫోన్ ట్యాపింగ్‌పై యేడాదిన్నరగా సాగుతున్న విచారణ

# అన్ని నిబంధనలు కాలరాసిన ఎస్ఐబి

## మలిదఫా విచారణలో నిందితులుగా చేరనున్న రాజకీయ నాయకులు?

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఏడాదికిపైగా రోజుకో మలుపు తిరుగుతున్న నేపథ్యంలో దీని విధి విధానాలపై మరోసారి చర్చ మొదలయ్యింది. దేశంలో ఫోన్ ట్యాపింగ్ బ్రిటీష్ కాలం నుంచే అమల్లో వుండగా దేశానికి స్వాతంత్రం వచ్చాక కూడా ప టిష్ట చట్టాల మధ్య పరిమితంగా అమలు చేయసాగారు. ఉమ్మడి ఎపి వరకు వస్తే 1980 దశకంలో మావోయిస్టు కార్యకలాపాలు ఎక్కువగా సాగుతున్న వేళ అ నంతర కాలంలో ఏర్పాటైన గ్రేహౌండ్స్, స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబి) విభాగాలకు తోడుగా వుండేందుకు ఫోన్ ట్యాపింగ్ యూనిట్‌ను ఎస్ఐబికి అ నుబంధంగా ఏర్పాటు చేశారు. మొదట్లో చిన్నపాటి యూనిట్‌గా వున్న ఈ విభాగం 1990 దశకంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి సిఎం అయ్యాక మరింత ఆధునీకరిం చబడి నక్సలిజం ఏరివేతకు, అసాంఘీక కార్యకలాపాలను అణచివేసేందుకు తనవంతు సహాయాన్ని అందించింది. ఇంతటి ఘన చరిత్ర కలిగిన ఫోన్ ట్యాపింగ్ యూనిట్ కొన్నేళ్లుగా కొందరు అధికారుల దుందుడుకు చర్యల కారణంగా భ్రష్టు పటి పోయింది. ఒక్క మాటలో చెప్పాలంటే చట్టపరంగా ఒక పద్దతి ప్రకారం పనిచేయాల్సిన ఫోన్ ట్యాపింగ్ యూనిట్ చట్ట వ్యతిరేకంగా వ్యవహరించినట్లు దీనిపై విచారిస్తున్న సిట్ తేల్చింది ఫోన్ ట్యాపింగ్‌పై సర్కారు ఏర్పాటు చేసిన రి వ్యూ కమిటీకి నాంకే వాస్తేగా కొన్ని నంబర్లు ఇచ్చి అంతకు వందింతల నంబర్లను ట్యాపింగ్ చేయడం ద్వారా ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ యూనిట్ అతిపెద్ద చట్ట ఉల్లంఘనకు పాల్పడింది. టెలికాం చట్టాలను ఉల్లంఘించిన నేరానికి ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డ పోలీసు అధికారులకు మూడేళ్ల నుంచి పదేళ్ల వరకు జైలు శిక్షపడే వీలుందని వారంటున్నారు.

ఫోన్ ట్యాపింగ్ అనేది ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలలో కొనసాగుతున్నదే. అయితే దీనిని పటిష్ట చట్టం మధ్య పగడ్బందీగా అమలు చేయాల్సి వుంది. ఇం దులో ఏమాత్రం తేడా వచ్చినా ప్రభుత్వాలు విమర్శలు చవిచూడాల్సి వుంటుంది. ఇజ్రాయిల్ దేశం నుంచి కేంద్రం పెగాసేస్ అనే టెక్నాలజిని వాడుతూ ప్రతిపక్ష నేతల ఫోన్‌లను ట్యాపింగ్ చేస్తుందని కొన్నేళ్ల క్రితం పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు సాగించిన ఆందోళన దేశ వ్యాప్తంగా సంచలనం రేపడం తెలిసిందే. ఇక రాష్ట్రం లో ఏడాదికిపైగా కొనసాగుతున్న ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం అనేక మలుపులు తిరుగుతోంది. ఫోన్ ట్యాపింగ్ అమలు గురించి పరిశీలిస్తే మావోయిస్టు లతో పాటు అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారు, దేశ ద్రోహులపై మాత్రమే అమలు చేయాల్సి వుంది. దీనిపై ఆయా జిల్లాల ఎస్‌పిలు లేదా ఆస్థాయి అధికారులు ఎవరి ఫోన్‌లయితే ట్యాపింగ్ చేయాలో నంబర్లను తెలుపుతూ డిఐజి ద్వారా డిజిపికి లేఖ రాయాల్సి వుంది. ఆ తరువాత దీనిని పూర్తిగా పరిశీలిం చి, ఇదంతా నిజమని నిర్ధారణ అయ్యాక ఈ నంబర్లను హోం శాఖ ముఖ్య కార్యదర్శికి లేఖ ద్వారా పంపాల్సి వుంటుంది. అనంతరం దీనిపై హోం శాఖ ముఖ్య కార్యదర్శి హోం మంత్రికి సమాచారం ఇచ్చి దీనికి సంబంధించి చీఫ్ సెక్రటరీ ఆధ్వర్యంలో ఏర్పాటైన రివ్యూ కమిటీ అనుమతితో బిఎస్ఎన్ఎల్ అయితే టె లికాం శాఖకు ప్రైవేటు కంపెనీలు అయితే వాటి సర్వీస్ ప్రొవైడర్లకు లేఖ రాయాల్సి వుంటుంది. దీని తరువాత ఈ లేఖను పరిశీలించిన టెలికాం లేదా ప్రైవేటు కంపెనీలు ఫోన్ ట్యాపింగ్‌పై తమ పై అధికారులకు అధికారికంగా సమాచారం ఇచ్చి ట్యాపింగ్ చేయడానికి పరికరాలను సమకూరుస్తాయి. ఇదంతా టెలిగ్రాప్ చ ట్టంలో వున్న నిబంధనలు. వీటిని ఎవరూ ఉల్లంఘించేందుకు వీల్లేదు. ఉమ్మడి ఎపి హయాం నుంచి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిన కొంతకాలం వరకు ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి టెలిగ్రాప్ చట్టం సక్రమంగానే అమలయ్యిందని అధికారులు చెబుతున్నారు. అయితే 2015 మే నెలలో ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డిని ఎసిబి అధికారులు అరెస్టు చేసిన తరువాత ఫోన్ ట్యాపింగ్ యూనిట్ పనితీరు వివాదాస్పదంగా మారి పూర్తిగా మసకబారే దశకు చేరింది. ఈ క్రమంలోనే గత ఏడాది మార్చి నెలలో వెలుగుచూసిన గోల్‌మాల్ వ్యవహారాలు అప్పట్లో జరిగిన చీకటి కోణాలను బహిర్గతం చేసింది. అప్పట్లో ఎస్ఐబిలోని ఫోన్ ట్యాపింగ్ యూనిట్ సవ్యంగా పనిచేయలేదని దీనిపై విచారణ చేస్తున్న సిట్ అధికారుల విచారణలో తేటతెల్లమయ్యింది. టెలికాం సహా ప్రైవేటు సెల్‌ఫోన్‌ల కంపెనీలకు ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి సర్కారు నుంచి నాంకే వాస్తేగా కొన్ని లేఖలు పంపినట్లు సిట్ తేల్చింది. అప్పట్లో డిజిపిలుగా, హోం శాఖ ముఖ్య కార్యదర్శులు గా, హోం మంత్రులుగా పనిచేసిన వారికి కూడా ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి పూర్తి సమాచారం అందలేదని సిట్ విచారణలో తేలిందని సమాచారం. ఎస్ఐ బిలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం అంతా ఆ విభాగం నాటి బాస్ ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే జరిగిందని సిట్ చెబుతుండగా నాటి డిజిపిలు, నిఘా విభాగం బాస్‌ల ఆదేశాలనే తాను పాటించానని ప్రభాకర్ రావు వాంగ్మూలం ఇచ్చారు.

అయితే ప్రభాకర్ రావు వాంగ్మూలం అనంతరం సిట్ అధికారులు అప్ప ట్లో చీఫ్ సెక్రటరీలు, డిజిపిలు, నిఘా విభాగం బాస్‌లుగా పనిచేసిన వారి నుంచి వాంగ్మూలం తీసుకున్నా ఇందులో కొందరివే వెలుగు చూడగా మిగతా వారివి గోప్యంగా వుంచారు. చీఫ్ సెక్రటరీలు, డిజిపిలు, నిఘా విభాగం బాస్‌ల వాంగ్మూలంలో తమపై అప్పట్లో ఒత్తిడి వుండడం వల్లే ఫోన్ ట్యాపింగ్‌కు అనుమతించామని వుందని తెలిసింది. దీనిపై స్పష్టత లేదు. సిట్ అధికారులు కూడా దీని గురించి ఏమీ మాట్లాడడం లేదు. ఫోన్ ట్యాపింగ్‌పై ప్రస్తుతం బాధితుల విచారణ కొనసాగుతోంది. మరో వారం పది రోజుల పాటు ఇది కొనసాగే వీలుంది. దీని తరువాత ఈ కేసులో మరికొందరు నిందితులను చేర్చి వారిని విచారించే వీలుం ది. ఈ నిందితులు రాజకీయ నాయకులేనని తెలుస్తోంది.

# ప్రత్యేక బృందాలతో కల్లు దుకాణాలపై నిరంతర నిఘా

## బాధితులను పరామర్శించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

### భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు

**హైదరాబాద్,జులై 9 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని బాలానగర్ స్టేషన్ పరిధిలో కల్తీ కల్లు తాగి పలువురు అస్వస్థతకు గురైన సంఘటన అత్యంత భాదకరమని ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 15 మంది బాధితులను మంత్రి పరామర్శించి ధైర్యం చెప్పారు.వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న ఆయన బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం మంత్రి జూపల్లి మీడియాతో మాట్లాడుతూ సంఘటన జరిగిన వెంటనే ఎక్సైజ్, పోలీసు అధికారులు వెంటనే స్పందించి హుటాహుటిన వారిని హాస్పిటల్స్‌కు తరలించారన్నారు.సకాలంలో వైద్యం అందడంతో బాధితులు కోలుకుంటున్నారని,వారి ఆరోగ్యపరిస్థితి నిలకడగా ఉందన్నారు. అందరూ ఒకే రకమైన లక్షణాలతో భాదపడుతున్నారని, ప్రాథమికంగా ఇది కల్తీకల్లు వల్లే జరిగిందని భావిస్తున్నామని,ఈ ఘటనపై పోలీస్,ఎక్సైజ్ శాఖ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారన్నారు.ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే బాధ్యులెంతటి వారైనా వదలమని స్పష్టంచేశారు. బాధ్యులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారని వెల్లడించారు. కల్లు డిపోలను కూడా సీజ్ చేశారని, కల్లు శాంపిల్స్‌ను సేకరించి ఎక్సైజ్‌కెమికల్ ల్యాబోరేటరీకి, చికిత్స పొందుతున్న వారి శ్యాంపిల్స్‌ను ఫొరెన్సిక్ ల్యాబ్ కు పంపించారని, నివేదిక ఆధారంగా బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవడంతో పాటు కల్లు డిపోల లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. భవిష్యత్ ఇలాంటి ఘటనలు పునరావృతంకాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామన్నారు.ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి కల్లు డిపోలపై నిరంతర నిఘా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చినట్లు చెప్పారు.మంత్రి వెంట ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్, నిమ్స్ డైరెక్టర్ డా.బీరప్ప, నెఫ్రాలజీ విభాగాధిపతి డా. గంగాధర్, డ్యూటీ డాక్టర్లు ఉన్నారు.

# మరో రూ.1,000 కోట్లు రుణం చేసిన సర్కార్

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం రిజర్వు బ్యాంకు (ఆర్బీఐ) నుంచి తాజాగా మరో రూ.1,000 కోట్ల రుణం సేకరించింది. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వ సెక్యూరిటీ బాండ్లను తనఖా పెట్టింది. రిజర్వ్ బ్యాంక్ అధ్వర్యంలో జరిగిన బహిరంగ ఈ వేలంలో పాల్గొని ఈ మొత్తం సేకరించింది. ఈ ప్రభుత్వ సెక్యూరిటీ బాండ్లలో 30 ఏండ్ల కాల పరిమితితో 7.13 శాతం వార్షిక వడ్డీ మీద రూ. 1,000 కోట్లు రుణం తీసుకున్నట్టు ఈ సందర్బంగా రిజర్వ్ బ్యాంక్ పేర్కొన్నది. ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి జూన్ నెలతో కూడిన తొలి త్రైమాసికంలో రూ.14 వేల కోట్ల రుణం కోసం రిజర్వ్ బ్యాంక్‌కు సర్కారు ప్రతిపాదనలు సమర్పించింది. అయితే ఈ ప్రతిపాదనల్లో పేర్కొన్న అంచనా మొత్తానికి మించి రూ.17,400 కోట్ల రుణ సమీకరణ చేసింది. అలాగే ఈ అర్థిక సంవత్సరం జూలై నుండి సెప్టెంబరు వరకూ మూడు నెలల కాలానికి సంబంధించి రెండో త్రైమాసికానికి గాను మరో రూ.12,000 కోట్ల రుణ సమీకరణ కోసం ఆర్బీఐకి ఇండెంట్ పెట్టింది. ఈ నేపథ్యంలో ఈ నెల 1వ తేదీన సెక్యూరిటీ బాండ్ల వేలం ద్వారా రూ.1,500కోట్లుసేకరించగా, ఇప్పుడు మరో రూ.1,000 కోట్లు సమీకరించింది.కాగా ఈ ఆర్థిక సంవత్సరంలో మార్కెట్ రుణాల కింద రూ.64,539కోట్లు సమీ కరిస్తామని బడ్జెట్‌లో ప్రతిపాదించింది.

DEBTS RECOVERY TRIBUNAL – 2
1ST FLOOR, TRIVENI COMPLEX,
ABIDS, HYDERABAD
O.A. NO. 425 OF 2025

Between :
ICICI Bank Limited
Rep. by its Power of Attorney ...Applicant
And
Tulluru Srinivas ...Defendant

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEF PRAYED SHOULD NOT BE GRANTED

To
Tulluru Srinivas
S/o. Madhavarao Tulluru
Plot No. 482, Flat No. G1, Reddy Avenue, Nizampet Main Road, Nizampet, Hyderabad – 500090

Take notice that the Applicant has instituted the above application under Section 19 of the Recovery of Debts & Bankruptcy Act, 1993 against the above named Defendant for recovery of a sum of Rs. 2845950/- (Rs. Twenty Eight Lakhs Forty Five Thousand Nine Hundred Fifty only) together with current and future interest, costs and for other reliefs.

The above mentioned Defendants are therefore hereby directed to appear before this Tribunal in person or through an Advocate or duly authorized agent, in support of his/your defense to show cause on 31.07.2025 at 10:30 AM, as to why reliefs prayed for should not be granted.

Take Notice that in case of default the application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this the 07th day of July, 2025.

REGISTRAR
Debts Recovery Tribunal – 2
1st Floor, Triveni Complex,
Abids, Hyderabad

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II
At: Triveni Complex, 1st Floor, Abids, Hyderabad
OA No. 309 OF 2025

BETWEEN:
M/s. YES Bank Ltd. ....APPLICANT
And
Mr. Kandavalli Sai Avinash ....Defendants

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

To,
**Mr. Kandavalli Sai Avinash, S/o. K Janardhan Rao,** Aged about 31 years, Occ : Pvt. Employee R/o. H.No.11-13-943, Green Hills Colony, Road No. 2, Kolhapet, Saroornagar, Hyderabad-500035. **Also At: Mr. Kandavalli Sai Avinash,** C/o. H.No.11-8-25, Kranthi Nagar Colony, Saroornagar, Hyderabad-500035. **Also At: Mr. Kandavalli Sai Avinash,** C/o. Wells Fargo International Solutions Pvt. Ltd., 7th Floor, Divya Sree Orion Sez, Tower 3, Raidurgam, Hyderabad - 500032. ....Defendant/s

Please take the summons in the above **O.A.No. 309/2025** filed by the Applicant for Recovery of money of **Rs. 24,31,000.79/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA"** daily newspaper and posted the matter on **13/08/2025.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under; (i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted; (ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application; (iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties; (iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal; (v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **13/08/2025 at 10.30 a.m.** at **Debts Recovery Tribunal - II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad - 500001,** in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take Notice that in case of default the Application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this day **7th of July, 2025.**

(By order of the Court)
Signature of the Officer Authorised to issue Summons

# హత్యకేసులో జీవిత ఖైదు

## కన్న కూతుర్నే కడ తేర్చిన మహాతల్లి

**సత్తుపల్లి/ప్రభాతవార్త:** తన మామతో కలిసి కన్న కూతుర్నే గొంతునులిమి చంపిన ఓ కిరాతక కన్న తల్లికీ, ఆమె మామకూ జిల్లా సెషన్స్ కోర్టు జీవితఖైదు విధించింది. నాగరిక సమాజం తలదించుకునే విధంగా సాగిన ఈ మారణ కాండ పూర్వాపరాలిలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా బోనకల్ మండలానికి చెందిన పాలెపు నరసింహారావు అనే వ్యక్తి తన కుమారుడైన హరికృష్ణకు, సత్తుపల్లికి చెందిన సునీతతో వివాహం చేశాడు. వీరిద్దరికీ 12ఏళ్ల వయసున్న పాప ఉంది. కాగా నరసింహారావు స్వయానా తన కోడలితో అక్రమ సంబంధం కొనసాగిస్తున్న క్రమంలో ఓరోజు ఈ భాగోతాన్ని ఆ 12 ఏళ్ళ పాప కళ్ళారా చూసింది. దీంతో ఎలాగైనా పాపని కడతేర్చి ఈ అక్రమానికి ఆధారం లేకుండా చేయాలని దుర్మార్గులిద్దరూ ప్రాణాళిక రచించి ఓరోజు పథకం అమలు చేశారు.

అర్మం కర్మం ఎరుగని ఆ చిన్నారి గొంతుకి వైర్ బిగించి చంపేశారు. కొన ఊపిరితో ఉండగా వైద్యశాలకు తరలించి, పిట్స్‌వచ్చాయని నాటకాలాడే క్రమంలో డాక్టర్లు విషయాన్ని గుర్తించారు. పసి మెడమీద వైర్‌తో బిగించిన గుర్తుల్ని గమనించి, పోలీస్‌లకు ఫిర్యాదు చేయగా, ఎస్ఐ అంజలి కేసునమోదు చేసి విచారించగా అసలు దారుణం బయటపడింది. సమర్ధవంతమైన ప్రాసిక్యూషన్‌తో నేరం రుజువైనందున నిందితులిద్దరికీ జీవితఖైదు విధించబడింది. ఒకరికి మనుమరాలు మరొకరికి కన్న కూతురు. ఇలా ఎలా చంపాలని బుద్ధి పుట్టిందో అర్ధంకాదు. మమకారాలు ఉండవా. మనుషల్లా ఎందుకు పుడతారో. మనకన్నా జంతువులే మేలు కదా, అవి ఇంతటి దారుణాలకు తెగబడవు.



# టిటిడి భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలి

## ఖమ్మంలో అన్యమతస్తుల నుండి కబ్జాను కాపాడాలి

### తెలంగాణ బిజెపి నూతన చీఫ్ రామచంద్రరావు

**తిరుమల,జూలై 9ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి దాతలు,భక్తులు ఇచ్చిన భూములు తెలంగాణాలో కూడా ఉన్నాయని, ఈ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని తెలంగాణ రాష్ట్ర బిజెపి నూతన చీఫ్: రామచంద్రరావు తెలిపారు.

ఖమ్మంలో కూడా టిటిడి స్థలాలు ఉన్నాయని, అక్కడ అన్యమతస్తులు కొందరు రాజకీయ అండతో వాటిని కబ్జాచేసుకుని గోడను కూలగొట్టి వ్యాపారాలు చేసుకుంటున్నారని అన్నారు. దేవుని స్థలాలను వాణిజ్యకార్యకలాపాలకు ఇవ్వడాన్ని ఖండిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం ఆక్రమణలు ఆపాలని, టిటిడి భూములు ఆక్రమణలకు గురికాకుండా కాపాడేందుకు బిజెపి తరపున ప్రయత్నిస్తానని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వం దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళతానన్నారు. బిజెపి తెలంగాణ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా బుధవారం ఉదయం అనురులతో కలసి తిరుమలకు చేరుకున్న రామచంద్రరావుకు టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి స్వాగతం పలికి దర్శనం చేయించారు. ఆలయ అధికారులు రంగనాయకులు మండపంలో వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. తెలంగాణ బిజెపి చీఫ్‌గా శ్రీవారి దర్శనం చేసుకున్నాని, అద్భుతంగా జరిగిందని ఆనందం వ్యక్తం చేశారు.

# కాగితాలకే పరిమితమైన ఫారెస్టు స్టేషన్లు

## ఇబ్బంది పడుతున్న అధికారులు

**హైదరాబాద్,జులై 9,ప్రభాతవార్త :** తెలంగాణ బ్యూరో పోలీస్ స్టేషన్ల మాదిరిగా అటవీ శాఖ పరిధిలో ఫారెస్ట్ స్టేషన్లు ఏర్పాటు చేయాలన్న అంశం అనేక సంవత్సరాలుగా ప్రతిపాదనలకే పరిమితమైంది. సర్కిళ్లు, ప్రధాన కార్యాలయాల ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ అయినా చర్యలు కరువయ్యాయి. గత, ప్రస్తుత ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో ఈ అంశం అటకెక్కింది. దశాబ్దాల క్రితం నక్సల్స్ ప్రభావం ఎక్కువగా ఉండడంతో అటవీశాఖ అధికారుల వద్ద సైతం ఆయుధాలు ఉండేవి. నక్సల్స్ ప్రభావం తగిపోవడంతో ఆయుధాలను రికవరీ చేసుకొని పోలీస్ శాఖకు అప్పగించారు. వివిధ సందర్భాల్లో అటవీశాఖ సిబ్బందిపై దాడులు జరగడంతో మళ్లీ ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ కు ఆయుధాలు ఇవ్వాలన్న అంశం తెరపైకి వచ్చింది. 2022 నవంబరు 22న కొత్తగూడెం జిల్లా ఎర్రబోడు అటవీ ప్రాంతంలో ఎఫ్ఆర్వో శ్రీనివాసరావు దారుణ హత్యకు గురయ్యారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 300 ఫారెన్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని, అటవీ అధికారులకు (ఆయుధాలు (గన్స్) ఇవ్వాలని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వానికి అటవీ శాఖ ప్రతిపాదనలు పంపింది. తొలి దశలో 30 స్టేషను, ఒక్కో చోట 18 మంది సిబ్బందిని నియమించాలని సూచించింది. దీనిపై అప్పటి ప్రభుత్వం ఏ నిర్ణయమూ తీసుకోలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడుస్తున్నా.. ఈ అంశంపై ఎలాంటి చర్యలు చేపట్టలేదు. అటవీశాఖ సిబ్బందిపై దాడులు జరిగినప్పుడు ఆయుధాలు ఇవ్వాలని కోరడం తరువాత మరుగున పడిపోవడం పరిపాటిగా మారింది. అటవీశాఖలో సర్కిళ్లు, వాటికి సంబంధించిన ప్రధాన కార్యాలయాలను ఏర్పాటు చేస్తూ 2022లో అటవీ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఉత్తర్వులు ఇచ్చారు. భూపాలపల్లిలో కాళేశ్వరం సర్కిల్, నిర్మల్ లో బాసర సర్కిల్, సిద్దిపేటలో రాజన్న సర్కిల్, వరంగల్ లో భద్రాద్రి సర్కిల్, నల్లగొండలో యాదాద్రి సర్కిల్, హైదరాబాద్ లో చార్మినార్ సర్కిల్, మహబూబ్ నగర్ లో జోగులాంబ సర్కిల్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రత్యేక సర్కిళ్లను ఏర్పాటు చేస్తామని ఉత్తర్వులు ఇచ్చినా.. ఒక్కటి కూడా ఏర్పాటు చేయలేదు.వివిధ సందర్భాల్లో అటవీశాఖ సిబ్బందిపై తరచూ దాడులు జరుగుతున్నాయి. పోడు భూముల వ్యవహారంలోనూ ఆటవీ అధికారులు, గిరిజనులకు వివాదాలు నెలకొంటున్నాయి. మంచిర్యాల జిల్లా కోయపోశగూడెంలో అటవీ భూమిలో సాగును అడ్డుకున్న అధికారులపై కొందరు తిరగబడడంతో ఉద్రిక్తత నెలకొన్నది. ఖమ్మం జిల్లా సత్తుపల్లి సమీపంలో, ఆళ్లపల్లి మండలం ఆళ్లపల్లి, చింతకూడ, రాయిపాడు, ముత్తాపురం, జర్లగూడెం గ్రామాల పరిధిలోని పోడు భూముల్లో మొక్కలు నాటేందుకు వెళ్లిన సిబ్బందితో గిరిజనులు ఘర్షణకు దిగారు. సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం రాసిగుట్ట తండాలో పోడు భూముల సర్వేకు వెళ్లిన అధికారులు, తండావాసుల మధ్య వివాదం నెలకొన్నది. వన్యప్రాణులను కాపాడే క్రమంలోనూ వేటగాళ్ల నుంచి ప్రతిఘటనలు ఎదురవుతున్నాయి. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా అనే సంఘటలను చోటు చేసుకుంటున్నాయి. ఏదైనా సంఘటన జరిగినప్పుడే హడావుడి చేస్తున్న ఉన్నతాధికారులు.. తర్వాత పట్టించుకోవడం లేదని అటవీశాఖ సిబ్బంది వాపోతున్నారు.



# జూరాలకు లక్షా22వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

## 14గేట్ల ద్వారా దిగువకు నీరు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 9, ప్రభాతవార్త:** జూరాల డ్యామ్‌కు వరద స్థిరంగా కొనసాగుతున్నది. దీంతో 14గేట్ల ద్వారా దిగువన శ్రీశైలం జలా శయానికి నీటి విడుదల కొనసాగుతున్నది. బుధవారం జూరాలకు 1,22,000 క్యూసెక్కుల ఇన్ ఫ్లో నమోదైంది. జూరాల కెపాసిటీ 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం జూరాలలో 4.226 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. పవర్ హౌస్ కు 28,658 క్యూసెక్కులు, స్పిల్‌వే ద్వారా 94,878 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతున్నది. అదేవిధంగా బీమా లిఫ్టు-1కు 1,300 క్యూసెక్కులు, కోయిల్ సాగర్‌లిఫ్ట్‌కు 315 క్యూసెక్కులు, ఆర్డీఎస్‌కెనాల్‌కు 150 క్యూసె క్కులు,ఎడవ కాలువకు 770, క్యూసెక్కులు, కుడి కాలువకు 400 క్యూసెక్కు లు విడుదల చేస్తున్నారు. జూరాల నుంచి 1,26,365 క్యూసెక్కుల అవుట్ ఫ్లో నమోదయింది.

వార్త


దోష రహితమైన దాన్ని నిందించడం, ప్రశంసకు అర్హత లేనిదాన్ని పొగడ్తం, మనిషి డబ్బుకోసం ఏం చేయడానికి అయినా వెనకాడడు.

-పంచతంత్ర

# ద్వంద్వ ప్రమాణాలకు చెక్!

అంతర్యుద్ధాలు, దేశాల మధ్య అనుచిత వైరుధ్యాలు, వాదోపవాదాలు ఉద్యమాలతో సతమతమవుతున్న పెక్కు దేశాల ఏర్పాటు వాద ఆకాంక్షలు తీరేందుకా అన్నట్లు బ్రెజిల్‌లో జరిగిన 'బ్రిక్స్' సమావేశాలు ఒకింత ఊరటనిచ్చాయనే చెప్పాలి. సమస్య, పరిష్కారం రెండూ ఒకదానివెంట ఒకటి ఉన్నా ముందు సమస్యలపై విశ్లేషణ జరగందే పరిష్కార మార్గాలు ఎంచుకోలేని పరిస్థితి ఉంటుంది. కానీ మొదటి ప్రస్తావనలోనే రియో డీ జనీరో ప్రకటన ద్వారా ఉగ్రవాదంపై పోరుబాటను బ్రిక్స్ నేతలు ఆవిష్కరించినట్లయ్యింది. పశ్చిమాసియా దేశాల మధ్య ఏర్పడిన వైరుధ్యాలు, విభిన్నతల మధ్య కొన్ని ఆందోళన పరిస్థితులు ఏర్పడ్డాయన్న విషయం తెలిసిందే. 'బ్రిక్స్' సభ్యదేశం అమెరికా ఇతర దేశాల వాణిజ్యంపై విపరీతంగా సుంకాల విధింపు కూడా ఈ సదస్సులో ప్రస్తావనార్హంగా మారింది. వివిధ దేశాల మధ్య ఆంక్షలు, పక్షపాతం, వంటి అంశాలన్నీ చర్చనీయాంశాలయ్యాయి. తొలుత బ్రెజిల్, రష్యా, చైనాలతో ఏర్పడిన 'బ్రిక్స్'లో ఆ తర్వాత భారత్ చేరింది. దక్షిణాఫ్రికా కూడా సభ్యత్వం తీసుకుంది. ప్రస్తుతం 11 దేశాలు సభ్యదేశాలుగా ఉన్నాయి. ఈసారి ఈ సదస్సుకు రష్యా, ఈజిప్టు, ఇరాన్, చైనా అధ్యక్షుడు హాజరుకాలేదు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ గతంలో అన్ని సమావేశాలకు హాజరైనా ఈసారి ఆ దేశ అంతర్గత రాజకీయ సమస్యలవలన రాలేదు. ఆయా దేశాల ఆకాంక్షల మధ్య బ్రిక్స్, సార్క్, వంటి అనేక దేశాల గ్రూపులు ఎప్పటికప్పుడు భవిష్యత్ నిర్ణయాలు తీసుకుంటూనే ఉంటాయి. స్నేహ సౌహార్ద్ర సంబంధాలను మెరుగుపరుచుకుంటూనే ఉంటాయి. చాలా కాలంగా అచేతనంగా ఉన్న దక్షిణాసియా ప్రాంతీయ సహకార సంఘం (సార్క్) స్థానంలో భారత్‌తో సహా అన్ని దక్షిణాసియా దేశాలతో మారో గ్రూపు ఏర్పాటు చేసేందుకు చైనా నాయకత్వంలో పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాలు కలిసి వస్తే కొత్త కూటమిని ఏర్పాటు చేసే ప్రయత్నాలు చాపకింద నీరులా జరుగుతున్నాయి. సార్క్‌కు కేవలం ఇది కొత్త రూపంగా ఉండబోతోంది. సార్క్‌లో భారత్, అఫ్ఘానిస్థాన్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, భూటాన్, మాల్దీవులు, నేపాల్, శ్రీలంక దేశాలు సభ్యదేశాలుగా ఉన్నా, వాటి బంధాన్ని భారత్‌లోని 'యురీ' సైనిక శిబిరంపై ఉగ్రదాడి ద్వారా పాకిస్థాన్ 'సార్క్'ను చెల్లాచెదురు చేసింది. అందుకే 'సార్క్'ను కొత్త రూపంలో తేవడం ద్వారా దక్షిణాసియాలో ఉద్రికత్తలను పరస్పర అవగాహన ద్వారా నియంత్రించుకోవచ్చుననే భావనలో కొన్ని ప్రధాన దేశాలు యోచిస్తున్నాయి. 'బ్రిక్స్' సదస్సులో భారత ప్రధాని నరేంద్రమోడీ వివరించిన అంశాలన్నీ ప్రధానంగా అన్ని సభ్యదేశాలూ ఆలోచించదగినవే. కృత్రిమ మేధాయుగంలో దేశాభ్యుదయం గురించి ఆలోచించేవారు వెనుకబడి ఉండరాదన్నది ఆయన సందేశం. పర్యావరణ పరిరక్షణకు ఆర్థిక సహాయం, సుస్థిరాభివృద్ధి, సాంకేతికత లభ్యత వంటి అంశాలలో గ్లోబల్‌సౌత్‌కు తగిన ప్రాతినిధ్యం కానీ, వెసులుబాటు కానీ దక్కలేదని మోడీ ఆవేదన. అభివృద్ధి, వనరుల పంపిణీ, భద్రత సహా అన్ని అంశాలలోనూ ద్వంద్వప్రమాణాలే పాటించబడుతున్నందున గ్లోబల్ సౌత్ దేశాలకు అన్యాయమే జరిగిందన్నారు. అంతర్జాతీయ సంస్థల్లో ప్రాతినిధ్యం దక్కకపోవడం పట్ల మోడీ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రస్తుత అవసరాలకువీలుగా భద్రతా మండలిని 'సంస్కరించుకోవాల్సిన పరిస్థితిని ప్రధాని నొక్కిచెప్పారు. ఆదివారం నాటి బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో మోడీ స్వరమే ప్రధానంగా వినపడింది. ఇటీవల పహల్గామ్ దాడిని ప్రస్తావిస్తూ ఉగ్రవాదంపై ఉమ్మడిపోరు సాగించాలని, ఉగ్రవాదులపై ఆంక్షలు విధించేందుకు సంకోచించడం సరికాదని హితవు చెప్పారు. ఉగ్రవాదాన్ని ప్రత్యక్షంగానో, పరోక్షంగానో సమర్థిస్తే అది మనల్నే కబళిస్తుందన్న ధోరణిని వ్యక్తం చేశారు. కృత్రిమ మేధ, ఆర్థిక వ్యవహారాలు, బహుళపక్షవాద అనే అంశాలపై 'బ్రిక్స్' సమావేశంగా ప్రధానంగా దృష్టి సారించింది. చాలా కాలంగా అన్యాయమవుతున్న దక్షిణాఫ్రికా దేశాలను ముందుగా సందర్శించి వారి సమస్యలను తెలుసుకున్న తర్వాతనే నరేంద్రమోడీ బ్రెజిల్ 'బ్రిక్స్' సమావేశంలో వారికి ప్రాతినిధ్య ప్రతినిధిగా సమస్యలకు ఆవేదనను ఏకరువు పెట్టారు. పూర్తిగా కాకపోయినా కొంతలో కొంతైనా 'బ్రిక్స్' సమావేశం అనేక దేశాలకు ఆశాకిరణంగా కనపడింది. ఏ మాత్రం మొహమాటం లేకుండా అమెరికా, చైనాలు భారత్ వాణిజ్యంపై పెడుతున్న ఆంక్షలు, సుంకాల విషయాన్ని నిర్ద్వంద్వంగా మోడీ బయటపెట్టారు. 'క్రిటికల్ మినరల్స్' అనబడే లిథియం, నికెల్, గ్రాఫైట్స్ వంటి ప్రధాన ఖనిజాల ఎగుమతులపై చైనా విధిస్తున్న ఆంక్షలు ఆహ్వానించదగినవి కావని ప్రధాని ఎలుగెత్తారు. ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీ, డ్రోన్ల వంటి అత్యాధునిక సాంకేతిక ఉత్పత్తుల తయారీలో క్రిటికల్ మినరల్స్' ఉపయోగిస్తుంటారు. కృత్రిమ మేధవల్ల కలిగే ప్రయోజనాలు, దుష్పరిణామాలను గురించి చర్చించేందుకే వచ్చే యేడాది భారత్‌లో 'ఎఐ ఇంపాక్ట్ సదస్సు'కు బ్రిక్స్ దేశాలను భారతప్రధాని ఆహ్వానించడం భవిష్యత్ సాంకేతికత విషయమై ఓముందడుగు వేసినట్లే. బ్రిక్స్ శాస్త్ర పరిశోధనల బాంఢాగారాన్ని ఏర్పాటును ప్రత్యేకించి ప్రధాని ప్రకటించారు. వాతావరణంలో ప్రతికూల మార్పుల నుండి తట్టుకోడానికి వీలుగా పారిస్ వాగ్దానాలను భారత్ తనవంతుగా ఇప్పటికే నెరవేర్చిందని, 2070కల్లా 'నెట్‌జీరో' స్థాయికి చేరి పుడమిని రక్షించే నిర్ణయాన్ని అమలు చేస్తున్నట్లు ప్రధాని వివరించారు. ఈ 'బ్రిక్స్' సదస్సు నిర్ణయాలు. విశ్వమానవాళికి శుభదాయకం కావాలి. సమన్వయం, సహకారం విధానాలలో వచ్చే యేడాది భారత్‌లో జరిగే బ్రిక్స్ సమావేశంలో సౌహార్ద్ర సంబంధాలు ఇనుమడిస్తాయని ఆశిద్దాం.

> ఎవరిని ప్రశంసిస్తున్నాం అన్నది గొప్ప విషయం కాదు. ఎవర్ని నిందిస్తున్నాం అనేదే బాధాకరమైన విషయం.
>
> విలియం ఓస్లర్



> ప్రపంచపు నైతిక స్పృహను సమీకరించుకోగలిగితే, గొప్ప సైన్యానికి మించిన శక్తి మనికి లభిస్తుంది.
>
> ఉడ్రోవిల్సన్



## ప్రజావాక్కు



### విషపూరిత రసాయనాలను వాడొద్దు

ఇటీవలవ్యవసాయంలో విస్తృతంగావినియోగిస్తున్న గ్లైఫోసేట్ అనే విషపూరిత రసాయనంపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అనేక పరిశోధనలు, నివేదికలు దీని ప్రమాదకరతను స్పష్టం చేస్తున్నప్పటికీ, మన దేశంలో ఇది ఇంకా వ్యవసాయ చట్టాల కింద నియంత్రణలో లేకుండా వినియోగించబడుతోంది. ఇది రైతులకు, వ్యవసాయ కార్మికులకు, పర్యావరణానికి, జల వనరులకు, వన్యప్రాణులకు తీవ్రమైన ప్రమాదాన్ని కలిగిస్తుంది. గ్లైఫోసేట్ అనేది హెర్బిసైడ్‌గా ఉపయోగించే రసాయనం. ఇది ముళ్లపొదల్లో స్పష్టమైన ప్రభావం చూపుతుందనేది నిజమే. కానీ దీని దీర్ఘకాలిక ప్రభావాలు మాత్రం అత్యంత భయంకరమైనవిగా బయటపడుతున్నాయి. ఇది కేన్సర్‌ను తేవచ్చు అనేవిషయం ప్రపంచ ఆరోగ్య సంస్థకి చెందిన అంతర్జాతీయ క్యాన్సర్ పరిశోధన సంస్థ నివేదిక ద్వారా స్పష్టం అయింది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ప్రమాదంలో ప్రాథమిక హక్కులు

హక్కుల గురించి మాట్లాడడం రాయడం ఒక మృగ్యం అయిపోతున్న పరిస్థితిలో ఉన్నాం. సంచార స్వేచ్ఛ లేదు జైళ్లలో కనీసం విచారణ లేకుండా కుక్కబడిన పరిస్థితి ఉంది. దళితులలోఆదివాసులలో ఈతీవ్రత మరింత ఎక్కువ అయితే రాజ్యాంగం ఆశించింది అందించింది ఇదేనా అనే భావన కలుగుతుంది. ఇవ్వాళ ఆదివాసులు తమకు ఏమి కావాలి అని దానిని వాళ్లే నిర్ణయించుకుంటారు అని రాజ్యాంగంలో స్పష్టంగా పేర్కొన్నప్పటికీ దాని అమలులో మాత్రం ఆ ఛాయలు కనిపించవు. నిరసన తెలిపేందుకు అవకాశం లేదు. చివరికి తనకు నచ్చిన ఆహారం తినే స్వేచ్ఛకూడా లేదు. రాజ్యాంగ సభచర్చలలోఎక్కువ కాలం నలిగిన ప్రాథమిక హక్కుల ఉనికే ప్రమాదంలో ఉంది.

- భారత అవినాష్, జనగామ

### తండాలకు తారు రోడ్డు వేయాలి

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలోని మారుమూల గిరిజన తాండాలకు తారు రోడ్డువేయాలి. గిరిజన తాండాలకు రోడ్డు సౌకర్యం లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం తండాల రోడ్ల పరిస్థితి అధ్వాన్నస్థితిలో ఉంటున్నాయి. కావున ప్రభుత్వాలు తక్షణం గిరిజన తండాలకు తారు రోడ్డు సౌకర్యం కల్పించాలి.

- డి చాంద్ బాషా, కర్నూలు

### పోటీకి అనర్హులు

అమెరికా అధ్యక్షుడి ఎన్నికలలో డోనాల్డ్ ట్రంప్‌కు కుడి భుజంగా అహర్నిశలు పనిచేసి లక్షల డాలర్లు ఖర్చు చేసి తన స్నేహితుడి విజయానికి బాటలు పరచిన అపర కుబేరుడు టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ట్రంప్ నిర్ణయాలతో విభేదించి స్నేహబంధాన్ని విడనాడి ప్రజాస్వామ్య పరిరక్షణకు 'అమెరికా పార్టీ' అనే పేరుతో ఓ కొత్త పార్టీకి పునాది రాయిని వేయడం జరిగింది. అమెరికాలో దాదాపు 55రాజకీయ పార్టీలున్నాయి. ఎన్ని ఉన్నా ఎన్నికల పోటీలో నిలబడేవి ముఖ్యంగా డెమొక్రటిక్, కన్సర్వేటివ్ పార్టీలు మాత్రమే. అదే ఇండియాలో రెండు వేల అయిదు వందల పార్టీలున్నాయని మన ప్రధాని ఘనా దేశ పర్యటనలో చెప్పారు. మస్క్ పెడుతున్న పార్టీకి అమెరికాలో అనూహ్య మద్దతు లభిస్తోందని వార్తలొస్తున్నాయి. ఇందులో రాజ్యాంగ పరమైన చిక్కేమిటంటే మస్క్ పుట్టింది సౌత్ ఆఫ్రికాలో. అందుచేత అమెరికా అధ్యక్షునిగా పోటీ చేయడానికి ఆయన అర్హత ప్రశ్నార్థకమే.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### తెలగ కులాన్ని బీసీగా గుర్తించాలి

దశాబ్దాలుగా అన్ని రంగాల్లో వెనకబడి కుంగిపోతున్నా తెలగ కులాన్ని బీసీగా గుర్తించాలి. గోదావరి, కృష్ణ, గుంటూరు జిల్లాలో కాపు కులంతో తెలగ కులాన్ని జతచేయడం వల్లనే ఉత్తరాంధ్రలో ఉన్న తెలగ కులాన్ని బీసీగా గుర్తించడం లేదు. ఎందుకంటే కాపులు ఆర్థికంగా బలమైన వారు కాని తెలగ కులస్థులు కేవలం వ్యవసాయాన్ని నమ్మి ఆర్థికంగా ఎదగలేకపోయారు. రిజర్వేషన్లు లేకపోవడం వల్ల ఉద్యోగులు సంపాదించలేకపోయాం. రాజకీయాల్లో రాణించలేకపోయం. అందుకే మా జీవితాల్లో ప్రగతి సూర్యోదయాన్ని చూడలేకపోయాం. అందుకే ఉత్తరాంధ్రలో తెలగకులాన్ని జాగృతం చేయాలి.

-జి.అశోక్ కుమార్, విశాఖపట్నం

### వికలాంగుల నైపుణ్యాలు మెరుగుపరచాలి

వైకల్యం అనేది శరీరాలకి కానీ మనసుకు, నైపుణ్యాలకు, చైతన్యానికి అడ్డు కాదని వికలాంగులు వివిధ రంగాలలో నిరూపిస్తున్నారు. వికలాంగులలో ఉన్నత విద్యావంతులు, రచయితలు, గాయకులు, ఆర్టిస్ట్, క్రీడలు, నటన, చిత్రకారులు, వివిధ సంస్కృతిక రంగాలలో అద్భుతమైన ప్రతిభ నైపుణ్యాలను ప్రదర్శిస్తున్నారు. ఆయా రంగాలలో పేరు ప్రతిష్టలు పొందిన వారి చేత వికలాంగులకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# విద్యాహక్కు చట్టంపై అవగాహన పెంచాలి

**నేటి ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన ప్రపంచంలో విద్యలో విలువైన విద్యా ప్రమాణాలు అత్యంత ప్రాధాన్యతను పోషిస్తాయి. విషయ అవగాహన, ప్రశ్నించడం పరికల్పన చేయడం, ప్రయోగాత్మకమైన సమాచార నైపుణ్యాలు నిజ జీవిత వినియోగం విద్యార్థి దశ నుంచే తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా అవసరం. కాబట్టి ఇలాంటి విద్యా ప్రమాణాలు లేని జీవన ప్రయాణం గాఢాంధకారమైన మార్గంగానే గోచరిస్తుంది. అందుకే జీవితంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుకోగలిగే మహాయుధంగా ప్రతి ఒక్కరికి విద్యాహక్కు చట్టంకు అనుగుణంగా మానవీయ విలువలతో కూడిన గుణాత్మక విద్య తప్పనిసరి.**

దాడిశెట్టి శ్యామ్ కుమార్

విద్యను సామాజిక అంశంగా నాటి నుండి నేటి తరం వరకు గుర్తిస్తున్నప్పటికీ ప్రస్తుతం ఆధునిక జీవన విధానంలో ప్రామాణికమైన, గుణాత్మకమైన విద్యను అభ్యసించిన పరిజ్ఞానమే దేశాభివృద్ధిలో అత్యంత కీలకంగా మారుతుంది. కచ్చితత్వం, విశ్వసనీయ ఆదర్శవంతమైన మంచి ఆలోచనాత్మక ధోరణితో ఉన్న విద్యావ్యవస్థ దేశానికి ఎంతో ఉపయోగకరమైనది. ఇందుకు అవసరమైనటువంటి విధి విధానాలపై ప్రభుత్వాలు ప్రత్యేకంగా విద్యాహక్కు చట్టాల రూపకల్పన చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో విద్యాహక్కు చట్టాల అమలు విధానంలో అనేక సందేహాత్మక అనుమానాలు రేకెత్తుతున్నాయి. విద్యా విభాగం రాజ్యాంగంలో కేంద్ర, రాష్ట్ర ఉమ్మడి జాబితాలో ఉన్నప్పటికీ విద్యా బడ్జెట్ కేటాయింపుల్లో ఇంకా ఎక్కువ నిధిని ముఖ్యంగా పాఠశాల విద్యకు కేటాయించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్న భిన్న వాదనలు ఉండటం గమనార్హం. భారత దేశంలో రెండు వేల పది సంవత్సరం ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి అమల్లోకి వచ్చిన విద్యా హక్కుచట్టం దేశంలోని బడిఈడు పిల్లలు అందరూ తప్పనిసరిగా వివిధ యాజమాన్యాల కింద పనిచేసే విద్యాసంస్థలలో గుణాత్మక విద్యను అభ్యసించే విధంగా విద్యాహక్కు చట్టం ఉచిత నిర్బంధ విద్యకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి, చట్టపరంగా దేశంలోని ఆరు నుండి పద్నాలుగు సంవత్సరాల బాలబాలికలకుఉచిత నిర్బంధ విద్యను కఠినంగా అమలు అయ్యేలా చర్యలు చేపట్టిన ప్రభుత్వం బాల కార్మిక వ్యవస్థ లేకుండా నిర్దిష్టమైన చర్యలు చేపట్టింది. విద్యాహక్కు చట్టాన్ని అమలులోకి తీసుకొచ్చిన ప్రభుత్వం వివిధ యాజమాన్యంలోని పాఠశాలలో విద్యార్థులకు అనువైనటువంటి కనీస మౌలిక వసతులు కల్పించే విధానాలను రూపొందించింది. అయితే కార్యచరణలో పూర్తిస్థాయిలో ఏ మేరకు సఫలీకృతమవుతున్నదో, లేదో అనే చర్చ సమాజంలో జరుగుతున్నది. సంస్కారవంతమైన విలువలతో కూడిన ఉత్తమమైన విద్య ఎంతో ఉన్నతమైనది. జీవితంలో ఎదురయ్యే సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనే రీతిలో మంచి ఆలోచన విధానాలకు పదును పెట్టే విధంగా పాఠశాల విద్యకు విద్యాహక్కు చట్టం అధిక ప్రాధాన్యతనీ మరింతగా ఇవ్వవలసిన అవసరం ఉందనే అభిప్రాయం లేకపోలేదు. మారుమూల ప్రాంతాల్లో సైతం విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చే విధంగా పాఠశాలలను నెలకొల్పి ఉచిత విద్యతోపాటు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, ఏకరూప దుస్తులు, నోటు పుస్తకాలు తదితరమైనవి ఉచితంగా అందుబాటులోకి తెచ్చే విధంగా ప్రభుత్వం ప్రయత్నాలు చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలోమాత్రం అనుకున్నంత స్థాయిలో విద్యార్థుల సంఖ్య ప్రభుత్వ పాఠశాలలో నమోదు కావడం లేదన్న విమర్శలు, విద్యావ్యవస్థ మొత్తం ప్రభుత్వ పరంగా నడిపించాలనే వాదనలు ఉన్నప్పటికీ, ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలదే పై చేయి అవు




తుండడం, ఆర్థిక వైవిధ్యాలతో ఉన్నా కూడా విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలపై మొగ్గు చూపుతుండడం గమనార్హం. కానీ ప్రైవేట్ పాఠశాలలో విద్యా హక్కు చట్టం అమలు విధానంపై అనేక సందేహాలు ఉండడం, విద్యా హక్కు చట్టం కేవలం ప్రభుత్వ పాఠశాలకే వర్తిస్తాయా లేక ప్రైవేట్ పాఠశాలకు కూడా వర్తిస్తుందా అనే సంశయం విద్యార్థుల తల్లిదండ్రులలో ఉండటం దీనిపై ప్రభుత్వాలు కూడా ఖచ్చితమైన దిశానిర్దేశం సూచించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. విద్యాహక్కు చట్టాల అమలు విషయంలో కూడా ప్రభుత్వం మరింత కఠినంగా వ్యవహరించాల్సి ఉండాలన్న వాదనలు కూడా బలంగా వినిపిస్తున్నాయి. గతంలో దేశంలో విద్యాభివృద్ధి కొరకు ఓబిబి, అపెప్, డిపెప్, సర్వశిక్ష అభియాన్ లాంటి కార్యక్రమాలు జాతీయ విద్యా ప్రణాళిక ప్రకారం నిర్వహించబడినప్పటికీ, రెండు వేల ఐదు సంవత్సరంలో విద్యా లక్ష్యాలకు అనుగుణంగా విద్యార్థులకు భావవ్యక్తీకరణ కీలకమైనదని భావించిన విద్యా కమిషన్, నిరంతర సమగ్ర మూల్యాంకనం విధానంతో ఒకటి నుండి పదో తరగతి వరకు పాఠ్య పుస్తకాలను కూడా సమగ్ర మూల్యాంకను ఆధారంగా రూపొందించి పాఠశాలల్లో బోధనభ్యాసనాలు కొనసాగిస్తూ వస్తున్నాయి. అయితే దేశంలో విద్యా హక్కు చట్టం అమలు అనుకున్న స్థాయిలో లేకపోవడానికి గల కారణాలు ఏవైనా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు మరింత అభివృద్ధి పరచవలసి ఉంది. ప్రభుత్వాలు విద్య విషయమై అనేక సందర్భాల్లో ప్రస్తావిస్తున్నప్పటికీ, విద్యకు బడ్జెట్ మాత్రం ఆశించిన స్థాయిలో లేకపోతుందనే భిన్న వాదనలు ఉన్నాయి. విద్యా హక్కు అమలు విధానంలో భాగమైన పాఠశాల మౌలిక వసతులు, పరిపూర్ణమైన స్థాయిలో విద్యార్థులు ఉపాధ్యాయుల నిష్పత్తికి అనుగుణంగా తరగతి గదుల నిర్మాణం చేస్తున్నప్పటికీ, ప్రాథమిక తరగతి స్థాయిలో ప్రతి విషయం బోధనకు ఒక ఉపాధ్యాయుడు తప్పనిసరి ఉండవలసిందే అనే అభిప్రాయాలు వినపడుతున్నాయి. ప్రైవేట్ పాఠశాలల్లో కొన్ని సందర్భాల్లో చదువుకు అయ్యే ప్రవేశ రుసుములపై నియంత్రణ లేకపోవడం, ఒకఎత్తు అవుతుంటే విద్యాహక్కు చట్ట ప్రకారం ఒకటి నుండి పదవ తరగతి వరకు దారిద్ర్య రేఖకు దిగువ ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వికలాంగులకు సంబంధించినటువంటి వారి విషయంలో ఇరవై ఐదు శాతం ఉచిత విద్యను అందించవలసినటువంటి కార్పొరేట్ విద్యా సంస్థలు ఏ మేరకు విద్యా హక్కు చట్టాన్ని అమలు పరుస్తున్నాయో పరిశీలించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్న విభిన్నమైన వాదనలు తెరపైకి వస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ నేటి ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన ప్రపంచంలో విద్యలో విలువైన విద్యా ప్రమాణాలు అత్యంత ప్రాధాన్యతను పోషిస్తాయి. విషయ అవగాహన, ప్రశ్నించడం పరికల్పన చేయడం, ప్రయోగాత్మకమైన సమాచార నైపుణ్యాలు నిజ జీవిత వినియోగం విద్యార్థి దశ నుంచే తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా అవసరం. కాబట్టి ఇలాంటి విద్యా ప్రమాణాలు లేని జీవన ప్రయాణం గాఢాంధకారమైన మార్గంగానే గోచరిస్తుంది. అందుకే జీవితంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుకోగలిగే మహాయుధంగా ప్రతి ఒక్కరికి విద్యాహక్కు చట్టంకు అనుగుణంగా మానవీయ విలువలతో కూడిన గుణాత్మక విద్య తప్పనిసరి.

# చేపల రైతు చేతుల్లోనే ఆహార భద్రత!

రామ కిష్టయ్య సంగనభట్ల

ప్రతి సంవత్సరం జూలై 10న భారత దేశం జాతీయ చేపల రైతుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తుంది. దేశ ఆహార భద్రతకు, పోషకాహార అవసరాలకు తోడ్పడుతున్న మత్స్య రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న లక్షలాది చేపల రైతులు, మత్స్యకారులు, ఆక్వా ప్రెన్యూర్ల అంకిత భావానికి, కృషికి గుర్తింపుగా ఈ దినోత్సవం నిర్వహించబడుతుంది. ఇది కేవలం ఒక రోజు వేడుక మాత్రమే కాకుండా, దేశ మత్స్య పారిశ్రామిక అభివృద్ధికి దిశానిర్దేశం చేసే ప్రేరణాత్మక దినంగా నిలుస్తోంది. ఈ దినోత్సవాన్ని జూలై 10న జరుపుకోవడానికి ఒక ప్రత్యేక నేపథ్యం ఉంది. 1957లో ఇదే తేదీన, ప్రముఖ భారతీయ మత్స్య శాస్త్రవేత్తలు డాక్టర్ హీరాలాల్ చౌదరి, డాక్టర్ కె.హెచ్. అలీకున్హి ఒడిశాలోని అంగుల్‌లో మేజర్ కార్ప్ చేపలపై హైపోఫిసేషన్ అనే శాస్త్రీయ సాంకేతికతను విజయవంతంగా ప్రయోగించారు. ఈ సాంకేతికత ద్వారా చేపల ఉత్పత్తిలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయి. దీని ఫలితంగా దేశంలో వాణిజ్య ఆక్వాకల్చర్‌కు బలమైన భూమిక ఏర్పడింది. మత్స్య పాలనలో శాస్త్రీయత, ఉత్పాదకత పెరిగి నీలి విప్లవానికి నాంది పలికింది. నీలి విప్లవం ఫలితంగా భారత దేశం ప్రపంచంలో రెండవ అతిపెద్ద చేపల ఉత్పత్తిదారుగా నిలిచింది. దేశం మొత్తంలో చేపల ఉత్పత్తిలో సుమారు 65 శాతం వాణిజ్య ఆక్వాకల్చర్ ద్వారానే లభిస్తోంది. 2023-24 సంవత్సరానికి గాను భారత్‌లో చేపల ఉత్పత్తి సుమారు 174 లక్షల మెట్రిక్ టన్నులు కాగా, వీటిలో 131 లక్షల మెట్రిక్ టన్నులు ఆక్వాకల్చర్ నుంచి లభించాయి. అంతే కాకుండా, దేశీయ మత్స్య ఉత్పత్తిలో భారత్ వాటా ప్రపంచ స్థాయిలో 8 శాతంగా ఉంది. ఈ రంగం దాదాపు 2.8 కోట్ల మంది మత్స్యకారులకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా జీవనాధారంగా మారింది. ఈ రంగంలో ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, తెలంగాణ, కేరళ, గుజరాత్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలు ముందంజలో ఉన్నాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ దేశంలోని చేపల ఉత్పత్తిలో దాదాపు 35 శాతం వాటాను కలిగి ఉంది. సరైన విధా



నాలు, సాగు కోసం అనుకూల వాతావరణం, రాష్ట్ర ప్రభుత్వాల మద్దతుతో ఈ రాష్ట్రాలు మత్స్యరంగంలో అత్యుత్తమ స్థానాలను ఆక్రమించాయి. కేంద్ర ప్రభుత్వం నీలి విప్లవాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన వంటి పథకాలను ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా చేపల ఉత్పత్తిని పెంచడమే కాకుండా, పోస్ట్‌హార్వెస్ట్ మేనేజ్‌మెంట్, శీతల భద్రపరిచే భవనాలు, రవాణా సదుపాయాలు, మార్కెటింగ్ మద్దతు వంటి రంగాల్లో అభివృద్ధికి పునాదులు వేశాయి. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, మహిళల పాత్రను పెంచడం, స్టార్టప్‌లను ప్రోత్సహిం చడం వంటి అంశాలకు ప్రాధాన్యతనిచ్చారు. 2023-24లో దాదాపు 2,500 కోట్ల మేర బడ్జెట్ కేటాయింపులు జరిగాయి. నూతన ఆవిష్కరణలతో బయోఫ్లాక్, ఆర్సీ ఆర్‌ఎస్, ఇంటెన్సివ్ కల్చర్ పద్ధతులు రైతులకు తక్కువ ఖర్చుతో అధిక ఉత్పత్తిని అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. నీటివనరుల సమర్థ వినియోగం, ఆరోగ్య సంరక్షణ, చేపల నిర్వహణ వంటి అంశాల్లో శాస్త్రీయ మార్గదర్శకాలు ఇవ్వడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా చర్యలు సాగుతున్నాయి. అయితే, ఈ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లు కూడా తక్కువ కావు. నీటి కాలుష్యం, సకాలంలో మార్కెట్ మద్దతు లేకపోవడం, సరైన ధరకే విక్రయానికి అవకాశాలు లేకపోవడం, రవాణా లోపాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో లేకపోవడం వంటి సమస్యలు ఇంకా కొనసాగుతున్నాయి. జలవనరుల నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలు కూడా తక్షణ పరిష్కారం కోరుకుంటున్నాయి. జాతీయ చేపల రైతుల దినోత్సవం సందర్భంగా కేంద్రం, రాష్ట్రాల స్థాయిలో అవార్డులు, సన్మానాలు, శిక్షణా శిబిరాలు, ప్రదర్శనలు, సెమినార్లు, ఇంటరాక్టివ్ సెషన్లు నిర్వహించడం ద్వారా మత్స్య రంగ అభివృద్ధికి కొత్త దిక్సూచి చూపే ప్రయత్నం జరుగుతోంది. ఈ వేదికల్లో రైతులు, పరిశోధకులు, శాస్త్రవేత్తలు పరస్పరంగా జ్ఞానాన్ని పంచుకుంటూ వ్యవస్థను మెరుగుపరిచే మార్గాలు అన్వేషిస్తున్నారు. ఈ నేపథ్యంలో జాతీయ చేపల రైతుల దినోత్సవం కేవలం స్మరణ దినంగా మాత్రమే కాక, మత్స్య రంగానికి విశిష్ట దిశానిర్దేశం చేసే ఒక ఉద్యమంగా మారాలి. ప్రతి నీటి రైతు భారత ఆహార భద్రతకు కాపలా దారుడిగా నిలుస్తున్నాడు. వారి శ్రమకు, అంకిత భావానికి గౌరవం తెలుపడమే ఈ దినోత్సవ ఉద్దేశం.

# సైబర్ నేరస్తుల పట్ల అప్రమత్తత అవసరం

కామిడి సతీష్‌రెడ్డి


నిత్యం మనం వాడే స్మార్ట్‌ఫోన్, ల్యాప్‌టాప్, డెస్క్‌టాప్, చార్జింగ్ కేబుల్ డివైజ్ ఏదైనా సరే వానిని ఏమార్చి కొల్లగొట్టేందుకు సైబర్ నేరగాళ్లు ప్రతిచోటా మాటు వేసి ఉంటున్నారు. వీరు చేసే మోసాల గురించి అవగాహన కలిగి ఉండటం, తగిన జాగ్రత్తలు తీసుకోవటం ద్వారానే వారికి అడ్డుకట్ట వేయగలమని సంబంధిత శాఖ అధికారులు, ఆయా బ్యాంక్ అధికారులు అంటున్నారు. నేటి ఆధునిక కాలంలో ఆన్‌లైన్ షాపింగ్, ఆన్లైన్ డబ్బు చెల్లింపులు అతి సర్వ సాధారణమైనాయి. జేబులో డబ్బులు అవసరం లేకుండానే మొబైల్ ఫోన్ చేతిలో ఉంటే ఏ విధమైన చెల్లింపులైనా చేసే అవకాశం ఉంది. అతి తెలివిగా కేటుగాళ్లు (హ్యాకర్లు) మనంమొబైల్ వాడకంలో ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా డబ్బులు కొల్లగొట్టేస్తారు. మనం చేసే ఏ చిన్న పొరపాటైనా సైబర్ నేరగాళ్లకు వరంగా మారుతుంది. కాబట్టి చాలా అప్రమత్తం, జాగ్రత్తగా ఉండాలి. పాస్‌వర్డ్‌లు సరిగ్గా పెట్టుకోకపోయినా, వారి మాయమాటలకు పడిపోయినా ఖాతాల్లో ఉన్నదంతా ఊడ్చిపెట్టుకుపోతుందని హెచ్చరిస్తున్నారు. ప్రతీ రోజు ఏదో ఒకచోట సైబర్ క్రైమ్ జరుగుతూవుంది. మన అలసత్వం, అమయాకత్వాన్నే ఆసరాగా చేసుకొని కూర్చున్నచోటి నుంచే కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నారు సైబర్ నేరగాళ్లు. వీరి బారి నుంచి కాపాడుకోవడానికి తగిన జాగ్రత్తలు సూచిస్తూ ఆర్బీఐ కొన్ని సూచనలు చేసింది. ఆన్‌లైన్‌లో షాపింగ్ చేస్తున్నప్పుడు సెక్యూర్ పేమెంట్ గేట్‌వేస్‌ను ఎంచుకోవాలి. లేదంటే మన సమాచారం మూడో వ్యక్తికి చేరే ప్రమాదం ఉన్నట్టే. మీ పాస్‌వర్డ్‌లు, పిన్ నంబర్లు, క్రెడిట్, డెబిట్‌కార్డుల నంబర్లు, సీవీవీ నంబర్లు భద్రంగా ఉంచుకోవాలి. మీ బ్యాంకు ఖాతాల వివరాలు క్రెడిట్, డెబిట్‌కార్డుల నంబర్లు సహా ఇతర వివరాలు ఎప్పుడూ మీ ల్యాప్‌టాప్స్, డెస్క్‌టాప్స్, వెబ్‌సైట్స్‌లో సేవ్ చేసి పెట్టుకోవద్దు. మీకు తెలియని వ్యక్తులు, సంస్థల నుంచి వచ్చే ఈ మెయిల్స్‌లోని అటాచ్‌మెంట్లు, ఫైళ్లపై ఎట్టిపరిస్థితుల్లో క్లిక్ చేయవద్దు. వాటితో మీ కంప్యూటర్‌లోకి ఫిషింగ్ లింక్‌లు వచ్చే ప్రమాదం ఉంది. కొత్తవారితో మీ చెక్‌బుక్ కాపీలు, కేవైసీ డాక్యుమెంట్లు షేర్ చేయవద్దు. డివైజ్ లేదా కంప్యూటర్ సెక్యురిటీ ఇలా తరచూ మీ పాస్‌వర్డ్‌లు మారుస్తూ ఉండాలి. మీ డివైజ్‌ల్లో మంచి యాంటీ వైరస్ సాఫ్ట్‌వేర్‌లు ఇన్‌స్టాల్ చేసుకోవడంతోపాటు తరచూ డివైజ్‌లను అప్‌డేట్ చేసుకోవాలి. మీ కంప్యూటర్, ల్యాప్‌టాప్, స్మార్ట్‌ఫోన్లకు తప్పక పాస్‌వర్డ్ పెట్టుకోవాలి. మనకు తెలియని సోర్స్‌ల నుంచి యాప్స్‌ను డౌన్‌లోడ్ చేయవద్దు. మోసపోతే వెంటనే ఫిర్యాదు చేయాలి. మనం సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయినట్లు గుర్తించిన వెంటనే సైబర్‌క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయాలి. అదేవిధంగా 24 గంటలపాటు పనిచేసే సైబర్‌క్రైం హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చు. మన తెలుగు రాష్ట్రాలతో సహా ఇతర రాష్ట్రాల్లోనూ ఈ హెల్ప్‌లైన్ సేవలు ఉంటాయి. మనం కాల్ చేసిన వెంటనే పోలీసులు మన బ్యాంక్ ఖాతాను స్తంభింపజేస్తారు. దీనివల్ల మరింత సొమ్ము



మనఖాతా నుంచి పోకుండా కాపాడుకోవచ్చు. తర్వాత కేసు దర్యాప్తు ఉంటుంది. ఇంటర్నెట్ బ్యాంకింగ్‌లో క్రింది జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలి. ఇంటర్నెట్ బ్యాంకింగ్ చేస్తున్నప్పుడు ఎల్లప్పుడు వర్చువల్ కీబోర్డు (కంప్యూటర్ స్క్రీన్‌పైన కీబోర్డు కనిపిస్తుంది)ను వాడాలి. సాధారణ కీబోర్డుపై మనం ఏయే నంబర్లు నొక్కామన్నది ఇతరులు తెలుసుకునే అవకాశం ఉంటుంది. మీరు ఇంటర్నెట్ బ్యాంకింగ్ చేసిన వెంటనే లాగ్‌అవుట్ కావాలి. తరచూ మీ పాస్‌వర్డ్‌ను మారుస్తూ ఉండాలి. ఇంటర్నెట్ బ్యాంకింగ్‌కు మీ ఈ మెయిల్‌కు ఒకే పాస్‌వర్డ్‌ను ఎట్టిపరిస్థితుల్లో పెట్టకోవద్దు. సైబర్‌కేఫ్‌లు, ఇతర పబ్లిక్ కంప్యూటర్లలో ఇంటర్నెట్ బ్యాంకింగ్ చేయకపోవడం ఉత్తమం. పాస్‌వర్డ్ పక్కాగా ఉండేలా చూసుకోవాలి. మీ పాస్‌వర్డ్ మీ ఆన్‌లైన్ బ్యాంకు ఖాతాలకు, సోషల్ మీడియా ఖాతాలకు తాళం వంటిది. ఇది పక్కాగా ఉండేలా చూసుకోవాలి. అవకాశం ఉన్న ప్రతి చోటా టూ ఫ్యాక్టర్ (రెండంచెల సెక్యూరిటీ) ఆథంటికేషన్ పెట్టుకోవాలి. సైబర్ క్రైమినల్స్, హ్యాకర్లు స్పైవేర్‌ను టార్గెట్ చేసిన ఫోన్లలో ప్రవేశపెట్టేందుకు చాలా ఈజీ మార్గం ఫేక్ యాప్స్. మామూలుగా స్మార్ట్‌ఫోన్ల యూజర్లకు అవసరమైన యాప్స్‌ను పోలినట్టుగానే ఉండే నకిలీ యాప్స్ ప్లేస్టోర్‌లో పెడతారు. వాటిలో వాస్తవానికి అసలైన యాప్ ఉండదు. మనం తెలియక ఆ యాప్స్‌ను డౌన్‌లోడ్ చేశామంటే ఆటోమేటిక్‌గా ఫోన్ హ్యాక్ అయిపోతుంది. సోషల్ మీడియాలో, కొన్ని రకాల వెబ్‌సైట్లలో, పోర్న్ సైట్లలో కూడా ఈ ఫేక్‌యాప్స్‌కు సంబంధించిన లింక్ ఎక్కువగా కనిపిస్తూ ఉంటాయి. పొరబాటున కూడా వాటిని క్లిక్ చేయకూడదు. అలాగే కొత్త యాప్స్ డౌన్‌లోడ్ చేసేటప్పుడు ఒకటికి రెండు సార్లు చెక్ చేసుకోవడం మంచిది. వాట్సాప్, ఈమెయిల్స్, ఎస్‌ఎంఎస్ ద్వారా కూడా హ్యాకర్లు స్పైవేర్ లింకులు పంపుతారు. లోన్లు ఇస్తామని, జాబ్ ఆఫర్ అని, సర్‌ప్రైజ్ గిఫ్ట్ అని, లక్కీ డిప్ అని, ఫోన్‌కు కొత్త ఫీచర్స్ అని ఇలా రకరకాల ఫేక్ లింక్స్ క్రియేట్ చేసి వాట్సాప్, ఈమెయిల్, లేదా ఎస్‌ఎంఎస్ ద్వారా పంపి, మీ ఫోన్‌ను హ్యాక్ చేసే ముప్పు ఉంటుంది. పొరబాటున ఆ లింక్‌ను క్లిక్ చేస్తే ఫోన్‌లో హ్యాకర్ పంపిన వైరస్ ఇన్‌స్టాల్ అవుతుంది. దీంతో అది మన డేటాను మొత్తం హ్యాకర్‌కు పంపేస్తుంది. ఫోన్ ఆ హ్యాకర్ కంట్రోల్‌లోకి వెళ్లిపోతుంది. అందుకే అనవసరంగా పనికిరాని లింక్‌లు ఓపెన్ చేయకుండా ఉంటే బెటర్. మన పర్సనల్ డేటా పొరబాటున హ్యాకర్లకు దొరికితే హ్యాకర్లు సిమ్ కార్డు స్వాప్ టెక్నిక్ వాడుతారు. ఆ డేటా సాయంతో హ్యాకర్లు టెలికాం ఆపరేటర్‌కు కాల్ చేసి సిమ్ రిప్లేస్‌మెంట్ కోసం డిమాండ్ చేస్తారు. ఒకవేళ సిమ్ ఇష్యూ అయితే మన ఫోన్‌లో ఉన్న పాత సిమ్ డీయాక్టివేట్ అవుతుంది. దీంతో ఇక హ్యాకర్‌కు మన ఫోన్ నంబర్ ఫుల్ యాక్సిస్ వచ్చేస్తుంది. దీంతో మన బ్యాంక్ లావాదేవీలు, ఓటీపీలు అన్నీ ఆ ఫోన్‌కే వెళ్తాయి. అయితే ప్రస్తుతం సిమ్ తీసుకోవాలంటే ఆధార్ లింక్, బయో మెట్రిక్ తప్పనిసరి కావడంతో ఈ ప్రమాదం కొంత వరకు తగ్గుతుంది. కానీ సిమ్ క్లోనింగ్ అనే మరో ప్రక్రియ ద్వారా మన సిమ్ యాక్టివ్‌లో ఉండగానే, మన నంబర్‌తోనే ఇంకో సిమ్ క్రియేట్ చేసే టెక్నాలజీ కూడా వచ్చింది. ఇది ఇంకా ప్రమాదకరం. అందుకే ఆధార్ నంబర్ లాంటి మన పర్సనల్ డేటాను లీక్‌కాకుండా చూసుకోవాలి. బ్లూటూత్ సహాయంతో కూడా హ్యాకర్లు ఒక నిర్ణీత దూరంలో ఉన్న ఫోన్లు, ల్యాప్‌టాప్‌లను హ్యాక్ చేసే చాన్స్ ఉంది. ఇందుకోసం హ్యాకర్లు ప్రత్యేకమైన సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగిస్తారు. ఈ హ్యాకింగ్ ఎక్కువగా బహిరంగ ప్రదేశాల్లో జరుగుతుంది. పబ్లిక్ వైఫైని వాడే వాళ్లు హ్యాకర్లకు ఈజీ టార్గెట్ అవుతారు. అందుకే పబ్లిక్ వైఫైని వాడకపోవడం మంచిది. అలాగే మీ వైఫైని ఓపెన్‌గా వదిలేయకుండా ఉండాలి. కచ్చితంగా స్ట్రాంగ్ పాస్‌వర్డ్ పెట్టుకోవాలి. సైబర్ నేరాల గురించి సరైన అవగాహన పెంచుకుని ఎవరికి వారు రక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఉంది.

# భారత్‌పై చైనా 'వాటర్ బాంబ్'!

## బ్రహ్మపుత్ర నదీజలాలపై భారీ డ్యామ్ నిర్మాణం



**ఇటానగర్,జూలై 9:** భారత్‌తో సరిహద్దులో ప్రపంచంలోనే అతిపెద్ద జల విద్యుత్ డ్యాంను చైనా నిర్మిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. దీన్ని చైనా వాటర్ బాంబ్‌గా ఉపయోగించే అవకాశం ఉందని అరుణాచల్‌ప్రదేశ్ సిఎం పెమా ఖండూ వ్యాఖ్యానించారు. చైనా మిలటరీ కంటే ఈ డ్యాంతోనే అతిపెద్ద ప్రమాదం పొంచి ఉందన్నారు. చైనా వ్యూహాలకు దీటుగా భారత్ కూడా పలుచర్యలు తీసుకుంటోంది. భారత్‌లోని అరుణాచల్‌ప్రదేశ్‌కు సమీపంలో ప్రపంచంలోనే అతిపెద్ద జలవిద్యుత్ డ్యాంను చైనా నిర్మిస్తోంది. దీనికి యార్లుంగ్ త్సాంగ్పో ఆనకట్టగా పేరపెట్టింది. టిబెట్‌లో యార్లంగ్ సాంగ్పో నదిగా ప్రసిద్ధమైన బ్రహ్మపుత్ర నదిపై ఈ జల విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణానికి 2024లో చైనా సర్కారు ఆమోదం తెలిపింది. 137 బిలియన్ డాలర్ల వ్యయంతో ఐదేళ్లలో దీన్ని నిర్మించాలని డ్రాగన్ లక్ష్యంగా పెట్టుకుంది. ఇది 60 వేల మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయగలదు. బ్రహ్మపుత్రనది భారత్‌లోని అరుణాచల్‌ప్రదేశ్‌లోకి ప్రవేశించేందుకు మలుపు తిరిగే ప్రదేశంలో ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టు సాయంతో చైనా బ్రహ్మపుత్ర నదిలో జలప్రవాహాన్ని నియంత్రించగలదు. భారీ మోతాదులో వరద నీటిని భారత భూభాగంపైకి వదిలి విధ్వంసం సృష్టించగలదు. అందుకే దీన్ని వాటర్ బాంబ్‌గా అరుణాచల్‌ప్రదేశ్ సిఎం పెమా ఖండూ అభివర్ణించారు.

చైనా మిలటరీ కంటే ఈ ఆనకట్టే భారత్‌కు అత్యంత ప్రమాదకరమని పెమాఖండూ వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ జల ఒప్పందంపై చైనా సంతకం చేసి ఉంటే ఈ డ్యాం వల్ల భారత్‌కు పెద్దగా సమస్య వచ్చేదికాదని పెమా ఖండూ తెలిపారు. ఎందుకంటే ఆ ఒప్పందం ప్రకారం బ్రహ్మపుత్ర జలాలను కొంతమేర తప్పనిసరిగా కిందకు వదలాల్సి వస్తుందన్నారు. అంతర్జాతీయ జల ఒప్పందంపై చైనా సంతకం చేయనందున వేసవికాలంలో బ్రహ్మపుత్ర జలాలను భారత్‌లోకి రాకుండా చైనా మళ్లించే అవకాశం ఉందన్నారు. తద్వారా అసోం, అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల ప్రజలు తీవ్ర నీటిఎద్దడిని ఎదుర్కోవాల్సి ఉంటుంది. వర్షాకాలంలో బ్రహ్మపుత్ర నదికి భారీగా వరద ఉంటుంది. ఒకేసారి పెద్ద మొత్తంలో నీటిని విడుదల చేస్తే దిగువనున్న ప్రాంతాలు ముంపునకు గురవుతాయి. చైనా ఎప్పుడు ఏం చేస్తుందో ఎవరికీ తెలియదు. ఆనకట్ట నిర్మించి వారు అకస్మాత్తుగా నీటిని విడుదల చేస్తే, మన మొత్తం సియాంగ్ బెల్ట్ నాశనం అవుతుంది. ముఖ్యంగా ఆది తెగ సహా ఆ తరహా సమూహాలు అక్కడ ఎక్కువగా నివాసం ఉంటారు. ఆది తెగ ఆస్తి, భూమి, ముఖ్యంగా మానవ జీవితం వినాశకరమైన ప్రభావాలను ఎదుర్కొంటాయి. అసోంలో కూడా బ్రహ్మపుత్ర నది వరద వల్ల భారీ నష్టం సంభవిస్తుందన్నారు.

చైనా నిర్మిస్తున్న డ్యాం పూర్తైతే సియాంగ్, బ్రహ్మపుత్ర నదులు ఎండిపోయే ప్రమాదం ఉందని పెమా ఖండూ ఆందోళన వ్యక్తం చేశారు. ఇందుకోసమే అరుణాచల్‌లో కూడా ఓ ప్రాజెక్టునునిర్మించనున్నాం. దానివల్ల మా నీటి అవసరాలను దానిద్వారా తీర్చుకునే అవకాశం ఉంటుంది. చైనా నిర్మిస్తున్న ప్రాజెక్టు భారత్‌చైనా సరిహద్దుకు కేవలం 30 కిలోమీటర్ల దూరంలోనే ఉంది. రక్షణ పరంగానూ భారత్‌కు దీనివల్ల సమస్యలు పొంచిఉన్నాయి. యుద్ధ పరిస్థితులు తలెత్తితే ఈ ప్రాజెక్టులో నిల్వచేసిన నీటిని చైనా వాటర్ బాంబ్‌గా ప్రయోగించే ప్రమాదం ఉంది.



## ఆసియాలోనే అత్యంత వృద్ధ ఏనుగు కన్నుమూత!

**భోపాల్, జూలై 9:** ఆసియాలోనే అత్యంత వృద్ధ ఏనుగుగా పేరుపొందిన 'వత్సల' మహిళా ఏనుగు మంగళవారం తుదిశ్వాస విడిచింది. మధ్యప్రదేశ్‌లోని టైగర్ రిజర్వులో ఇది మృతిచెందింది. ఏనుగు ముందుకాళ్ల గోళ్లకు గాయాలు కావడంతో అభయారణ్యంలోని ఖైరైయాన్ కాలువసమీపంలో కూర్చుని ఉండిపోయింది. వైద్యులు, సిబ్బంది ఎంత ప్రయత్నించినప్పటికీ పైకి లేవలేకపోయింది. తర్వాత మృతిచెందినట్లుపన్నా టైగర్ రిజర్వు ప్రకటన విడుదలచేసింది. 100 ఏళ్లకుపైగా బతికిన ఈ ఆడ ఏనుగును దాదీమా, నానిమా అనే పేర్లతోపిలిచేవారు. వత్సల మృతితో వన్యప్రాణుల చరిత్రలో ఒక అధ్యాయం ముగిసిందని సీనియర్ అటవీ అధికారి ఒకరు తెలిపారు. అటవీ అధికారులు సిబ్బంది సమక్షంలో ఆ ఏనుగుకు అంత్యక్రియలు నిర్వహించామని తెలిపారు వృద్ధాప్యం వల్ల వత్సలకు దృష్టిలోపం వచ్చింది. ఎక్కువదూరం నడవలేకపోయింది. హినౌటా ఎలిఫెంట్ క్యాంప్ నుంచి ప్రతిరోజు స్నానం చేయించడానికి తినడానికి దీన్ని ఖౌరైయాన్ కాలువ వద్దకు తీసుకెళ్లేవారు. ప్రతిరోజూ వత్సలకు వైద్య నిపుణుల సమక్షంలో రీక్షలు నిర్వహించేవారు. పూర్తి సంరక్షణ వల్లనే వత్సల చాలా ఏళ్లు బతికిందని అధికారులు తెలిపారు. కేరళలోని నర్మదాపురంలో పుట్టిన ఈ ఏనుగును పన్నాకు తీసుకొచ్చారు. గత కొన్నేళ్లుగా పన్నా పులల సంరక్షణ కేంద్రంలో పర్యాటకులకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తూ వచ్చింది. వత్సల మృతిపై రాష్ట్ర సిఎం మోహన్ యాదవ్ విచారం వ్యక్తంచేసారు.

# బీహార్‌లోనూ ఓట్లను తొలగించే కుట్ర చేస్తున్నారు..

## కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆరోపణలు!



**పాట్నా, జులై 9:** బీహార్‌లో ప్రతిపక్షాల ఓట్లను తొలగించే కుట్ర చేస్తున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. మహారాష్ట్ర తరహాలో నితీశ్‌కుమార్ పార్టీ తమకు అనుకూలమైన వారి ఓట్లు మాత్రమే జాబితాలో ఉండేలా మార్పులు చేస్తోందని విమర్శించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను నిర్వహించాలన్న ఎన్నికల సంఘం నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు చేపట్టిన బీహార్ బంద్‌లో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభకు, మహారాష్ట్రలో జరిగిన ఎన్నికల్లో ముందుగా ఇండియా కూటమికి మెజారిటీ ఉన్నట్లు పలు సర్వేలు వెల్లడించాయని రాహుల్ పేర్కొన్నారు. కానీ అనుకోని విధంగా తాము ఆయా ఎన్నికల్లో ఓడిపోయామన్నారు.

అనంతరం ఓటర్ల జాబితాను పరిశీలిస్తే ఎన్నికలకు వారం రోజుల ముందు దాదాపు కోటి మంది కొత్త ఓటర్లను చేర్చినట్లు గుర్తించామన్నారు. అలా కొత్త ఓటర్లను చేర్చిన అన్ని నియోజకవర్గాల్లో బిజెపి గెలుపొందిందని ఆరోపించారు. బీహార్‌లోను అదే కుట్ర పన్నుతున్నారని అన్నారు. మహారాష్ట్ర ఎన్నికల తర్వాత తాము ఓటర్ల జాబితా అడిగినప్పటికీ ఎన్నికల కమిషన్ అధికారులు ఇప్పటివరకు దానిని తమకు అందించలేదని రాహుల్ ఆరోపించారు. రాజ్యాంగ విలువలను రక్షించాల్సిన ఎన్నికల కమిషన్ తన బాధ్యతలు మరిచి బిజెపి సూచనల మేరకు పనిచేస్తోందని విమర్శలు గుప్పించారు. ప్రతిపక్షాలు నిర్వహిస్తున్న బీహార్ బంద్‌పై బిజెపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీహార్ ప్రభుత్వంలో ఎలాంటి తప్పులు చూపించడానికి అవకాశం లేకపోవడంతో కాంగ్రెస్ నేతలు ఎన్నికల కమిషన్‌ను లక్ష్యంగా చేసుకున్నారని బిజెపి నేత షానవాజ్ హుస్సేన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీహార్ బంద్ ముసుగులో వారు చేస్తున్న గూండాయిజాన్ని రాష్ట్ర ప్రజలుస్వయంగా చూస్తున్నారన్నారు. భారత పౌరులు మాత్రమే రాష్ట్రంలో జరగనున్న ఎన్నికల్లో ఓటు వేయాలనే ఆలోచనతో మాత్రమే ఇసి ఓటర్ల జాబితాలను సవరిస్తుందన్నారు.

# చైనా, పాక్, బంగ్లాల మైత్రితో భారత్‌కు పొంచి ఉన్న పెనుముప్పు

## సిడిఎస్ జనరల్ అనిల్ చౌహాన్



**న్యూఢిల్లీ, జూలై 9:** చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్‌ల కలయిక భారత్ సుస్థిరత, భద్రతకు తీవ్ర సవాళ్లను సృష్టించగలదని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ వ్యాఖ్యానించారు. హిందూ మహాసముద్ర ప్రాంతంలోని పలు దేశాల్లో ఏర్పడిన ఆర్థిక సంక్షోభాన్ని అదునుగా చేసుకొని, వాటిపై విదేశీ శక్తులు పట్టును పెంచుకునే ముప్పు ఉందన్నారు. దీనివల్ల కూడా భారత్‌కు సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉందని చెప్పారు. అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో న్యూ దిల్లీలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ప్రసంగిస్తూ సీడీఎస్ ఈ వ్యాఖ్యలు చేశారు. గత ఐదేళ్లలో పాక్ కొనుగోలు చేసిన ఆయుధాల్లో దాదాపు 70 నుంచి 80 శాతం చైనావేనని ఆయన గుర్తు చేశారు. చైనా ఆయుధ తయారీ కంపెనీలతో పాకిస్థాన్ పెద్దఎత్తున ఒప్పందాలను కుదుర్చుకుందని అనిల్ చౌహాన్ తెలిపారు. ఆయా కంపెనీల ఆయుధ తయారీ యూనిట్లు, నిపుణులు పాక్ గడ్డపై కూడా కార్యకలాపాలు సాగిస్తుండొచ్చని అంచనా వేశారు. అణ్వస్త్ర దేశాలైన భారత్ పాక్‌లు మే 7 10 మధ్య తొలిసారిగా నేరుగా సైనిక శక్తులతో తలపడ్డాయన్నారు. నాలుగు రోజుల ఆపరేషన్ సిందూర్ వేళ చైనా సరిహద్దుల్లో ఎలాంటి అసాధారణ సైనిక చర్యలూ చోటుచేసుకోలేదని ఆయన స్పష్టం చేశారు. చైనా పాక్ మధ్య వ్యూహాత్మక స్నేహం ఉందని, ఆపరేషన్ సిందూర్ చాలా తక్కువ రోజులే కొనసాగడంతో చైనా వైపు నుంచి స్పందన రాలేదని సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ తెలిపారు. అయినప్పటికీ ఆ రెండు దేశాల స్నేహాన్ని తప్పకుండా భారత్ పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. పాక్ అణ్వాయుధ బ్లాక్ మెయిలింగ్‌కు భయపడకుండా ఆపరేషన్ సిందూర్‌ను భారత్ నిర్వహించిందన్నారు. రెండు అణ్వస్త్ర దేశాల మధ్య సైనిక ఘర్షణకు ఆపరేషన్ సిందూరే ఏకైక ఉదాహరణగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. భారత్ చేపట్టిన ఈ సైనిక చర్య చాలా ప్రత్యేకమైందని, దాని నుంచి ఆసియా దేశాలతో పాటు యావత్ ప్రపంచం పాఠాలను నేర్చుకోవచ్చన్నారు.

**ఇకపైనా సంప్రదాయక సైనిక ఘర్షణలే**

రాబోయే కాలంలోనూ సంప్రదాయక సైనిక ఘర్షణలే జరిగే అవకాశం ఉంది. అణ్వాయుధాల వినియోగం దాకా పరిస్థితులు తీవ్రతరం కావు. ఇందుకు మూడు ప్రాథమిక కారణాలు ఉన్నాయి. మొదటి కారణం ఏమిటంటే అణ్వాయుధాలను తొలుత ప్రయోగించకూడదనే భారత్ పాలసీ. అందుకే ఏ పరిస్థితుల్లోనైనా పాక్ కూడా భారత్‌తో సాధారణ తరహా (సంప్రదాయక) సైనిక ఘర్షణకే దిగుతుంది. రెండోకారణం ఏమిటంటే ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా పాక్ ఉగ్రవాద శిబిరాలను భారత్ ధ్వంసం చేసింది. దీనికి ప్రతిగా పాక్ సంప్రదాయక సైనిక ఘర్షణనే మొదలుపెట్టింది. మూడో కారణం ఏమిటంటే భారత్‌తో జరిగే సైనిక ఘర్షణలను ఏ స్థాయికి తీసుకెళ్లాలనేది పాక్ ఇష్టం. పాక్ స్పందించే రేంజ్ కంటే పెద్ద రేంజ్ లోనే భారత్ బలమైన సమాధానం ఇవ్వగలదు. ఈవిషయం పాక్‌కు బాగా తెలుసు. అందుకే అది సంప్రదాయక ఘర్షణకే పరిమితం అవుతుందిఖి అని సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ పేర్కొన్నారు.

**బాలిస్టిక్, హైపర్ సోనిక్, క్రూయిజ్ క్షిపణులతో పెద్దసవాల్**

సంప్రదాయక సైనిక ఘర్షణను పతాక స్థాయికి తీసుకెళ్లే సత్తా భారత్‌కు ఉందని సిడిఎస్ జనరల్ అనిల్ చౌహాన్ తెలిపారు. సైబర్, ఎలక్ట్రో మ్యాగ్నెటిక్ మార్గాల్లోనూ దాడులు జరిపే సత్తా మన దేశానికి ఉందన్నారు. శత్రువులు ఈ తరహా దాడులు చేసినా ధీటుగా ఎదుర్కోగలమని ఆయన పేర్కొన్నారు. అయితే బాలిస్టిక్, హైపర్ సోనిక్, క్రూయిజ్ రకాల క్షి పణులు, పెద్దసంఖ్యలో డ్రోన్లు, దిశను మార్చుకుంటూ ప్రయాణించే మిస్సైళ్లు, డ్రోన్ల నుంచి పూర్తిస్థాయి రక్షణను కల్పించే ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు ఇంకా ప్రపంచంలో ఎక్కడా అందుబాటులోకి రాలేదన్నారు. రాబోయే కాలంలో ఈ తరహా సవాళ్లను ఎదుర్కొనేలా భారత్ సమాయత్తం కావాల్సిన అవసరం ఉందని అనిల్ చౌహాన్ పేర్కొన్నారు. ఏ క్షణమైనా శత్రుదేశాల దాడులను తిప్పికొట్టగల సైనిక సంసిద్ధత, 365 రోజుల్లో 24/7 అలర్ట్‌గా ఉండే వైఖరి అవసరమన్నారు.

# కర్ణాటకలో సిఎం మార్పు అనివార్యమా?

## అభివృద్ధి కోసమే ఢిల్లీకి వచ్చామంటున్న సిఎం, డిప్యూటీలు

**న్యూఢిల్లీ, జూలై 9:** కర్ణాటకలో ముఖ్యమంత్రి పదవి మార్పుపై జరుగుతున్న ప్రచారం ఇప్పుడు ఢిల్లీకి చేరింది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ ఇద్దరూ ఒకేసారి హస్తినలో పర్యటిస్తుండటంతో రాజకీయ వర్గాల్లో ఊహాగానాలు ఊపందుకున్నాయి. కొందరు ఎమ్మెల్యేలు నాయకత్వ మార్పును కోరుతున్నారనే వార్తల నేపథ్యంలో, ఇద్దరు కీలక నేతలు కాంగ్రెస్ అధిష్టానంతో సమావేశం కానున్నారనే ప్రచారం ఈ ఊహాగానాలకు ఊతమిస్తోంది. అయితే, ఈ పర్యటన పూర్తిగా రాష్ట్ర అభివృద్ధి పనులకు సంబంధించిదేనని అటు సిద్ధరామయ్య, ఇటు డికె శివకుమార్ స్పష్టం చేశారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన డికె శివకుమార్, తాను రాష్ట్ర నీటిపారుదల ప్రాజెక్టులకు నిధుల గురించి చర్చించేందుకు వచ్చానని తెలిపారు. మంత్రివర్గంలో ఎలాంటి మార్పులు ఉండబోవని ఆయన తేల్చిచెప్పారు. "సీఎం సిద్ధరామయ్య రక్షణ మంత్రితో సమావేశం కోసం వచ్చారు. మా పర్యటనలన్నీ అభివృద్ధి కోసమే" అని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ కోరానని, ఆయన పాట్నా పర్యటన నుంచి తిరిగి రాగానే కలుస్తానని డికె వివరించారు. మరోవైపు, పార్టీ కర్ణాటక ఇన్‌చార్జ్ రణ్‌దీప్ సుర్జేవాలా బెంగళూరులో ఎమ్మెల్యేలతో సమావేశమవుతున్నారు. దీనిపై డికె స్పందిస్తూ, జిల్లా స్థాయిలో పార్టీని పునర్వ్యవస్థీకరించాలని అధిష్టానం కోరుతోందని, దానిపైనే సుర్జేవాలా కసరత్తు చేస్తున్నారని చెప్పారు. 2023లో కాంగ్రెస్ ఘన విజయం సాధించినప్పటి నుంచి సీఎం పదవిపై చర్చ కొనసాగుతూనే ఉంది. అప్పట్లో కుదిరిందని చెబుతున్న ఒప్పందం ప్రకారమే మార్పు జరగనుందనే వాదనలు వినిపిస్తున్నా, కాంగ్రెస్ దీనిపై అధికారికంగా స్పందించలేదు.

# ఆస్ట్రేలియాపై భారతీయులకు పెరుగుతున్న క్రేజ్!



**మెల్‌బోర్న్, జూలై 9:** పర్యాటకం కోసం ఆస్ట్రేలియా వెళ్లే భారతీయుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. సులభతరం చేసిన వీసా నిబంధనలు, పెరిగిన విమాన సర్వీసులు ఇందుకు ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి. అందమైన ప్రకృతి, ప్రత్యేకమైన వన్యప్రాణులు, సిడ్నీ ఒపెరా హౌస్ వంటి అద్భుత కట్టడాలు ఉన్న ఆస్ట్రేలియా అంటే భారతీయులకు ఎప్పటనుంచో ఆసక్తి ఉన్నప్పటికీ, ఈ ఏడాది పర్యాటకుల సంఖ్య రికార్డు స్థాయిలో పెరిగింది. టూరిజం ఆస్ట్రేలియా గణాంకాల ప్రకారం, ఈ ఏడాది మార్చితో ముగిసిన సంవత్సరంలో సుమారు 4.50లక్షల మంది భారతీయులు ఆస్ట్రేలియాను సందర్శించారు. ఇది గతేడాదితో పోలిస్తే 9.4 శాతం అధికమని టూరిజం ఆస్ట్రేలియా కంట్రీ మేనేజర్ (ఇండియా అండ్ గల్ఫ్) నిశాంత్ కాశికర్ తెలిపారు. పర్యాటకుల పెరుగుదలకు ప్రధాన కారణం సులభతరం చేసిన వీసా ప్రక్రియ అని ఆయన వివరించారు. అమెరికా, యూకే వంటి దేశాలతో పోలిస్తే ఆస్ట్రేలియా వీసా విధానం పూర్తిగా ఆన్‌లైన్‌లో ఉండటం, పాస్‌పోర్ట్‌ను భౌతికంగా సమర్పించాల్సిన అవసరం లేకపోవడం, బయోమెట్రిక్స్ లేదా ఇంటర్వ్యూలు వంటివి లేకపోవడంతో భారతీయులకు చాలా సౌకర్యంగా మారిందని పేర్కొన్నారు.

వీసాతో పాటు భారత్‌ఆస్ట్రేలియా మధ్య విమాన కనెక్టివిటీ కూడా భారీగా పెరిగింది. కరోనాకు ముందు వారానికి కేవలం 8 విమానాలు మాత్రమే ఉండగా, ఇప్పుడు వాటి సంఖ్య 27కు చేరింది. అంతేకాకుండా అమెరికా డాలర్‌తో పోలిస్తే ఆస్ట్రేలియన్ డాలర్ మారకం రేటు స్థిరంగా (సుమారు రూ. 55.56) ఉండటం కూడా సానుకూల అంశమని కాశికర్ అన్నారు. సిడ్నీ, మెల్‌బోర్న్ వంటి నగరాలతో పాటు ఇప్పుడు టాస్మానియా, కంగారూ ఐలాండ్ వంటి కొత్త ప్రదేశాలను చూసేందుకు కూడా భారత పర్యాటకులు ఆసక్తి చూపుతున్నారని ఆయన తెలిపారు.



# ఆర్థిక నేరస్తురాలు మోనికా కపూర్ అమెరికాలో అరెస్టు

**న్యూఢిల్లీ, జూలై 9:** రెండుదశాబ్దాలుగా ఆర్థికనేరాల్లో నిందితురాలిగా ఉంటూ తప్పించుకుని అమెరికాలో తలదాచుకున్న ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారు మోనికా కపూర్‌ను ఎట్టకేలకు సిబిఐ భారత్‌కు రప్పించింది. దిగుమతి లైసెన్స్‌లను దుర్వినియోగంచేసి కోట్లాదిరూపాయలు మోసానికి పాల్పడిందన్న అభియోగాలు ఎదుర్కొంటున్న ఆమె రెండుదశాబ్దాల క్రితమే అమెరికాలో ఆశ్రయం పొందుతున్నారు. ఆమెపై ప్రత్యేకించి మోనికా ఓవర్సీస్ సంస్థపేరిట 2.36 కోట్ల బంగారం దిగుమతుల్లో కూడా మోసం ఉందని సిబిఐ గుర్తించింది. 1998లో ఆమె తన సోదరులు రాజన్‌ఖన్నా, రాజీవ్‌ఖన్నాలతోకలిసి శిక్షార్హమైన నేరాలకు పాల్పడినట్లు అభియోగాలు నమోదయ్యాయి. షిప్పింగ్ బిల్లులు ఫోర్జరీ చేయడం, ఇన్వాయిస్‌లు, బ్యాంక్ సర్టిఫికేట్లు, ఎగుమతుల్లో అవకతవకలు వంటివాటికి పాల్పడినట్లు ఆరోపణలున్నాయి. బంగారం ఉచిత దిగుమతులకోసం ఆరు లైసెన్సులు తీసుకుని వాటిని దుర్వినియోగంచేసారని, వాస్తవానికి ఆ లైసెన్సులు జ్యూయెలరీ ఎగుమతులకు నిర్దేశించినవని సిబిఐ వాదించింది. ఎగుమతులకు బదులుగా అహ్మదాబాద్ కేంద్రంగా ఉన్న డీప్ ఎక్స్‌పోర్ట్స్‌కు విక్రయించినట్లు నేరం మోపారు. అంతేకాకుండా మోనికా సంస్థ దిగుమతులను ఎలాంటి సుంకాలు లేకుండా బంగారం దిగుమతులుచేసుకున్నదని, దీనివల్ల భారత ఖజానాకు 1.44 కోట్లనష్టం వాటిల్లినట్లు అభియోగాలు నమోదుచేసారు. ఆమె సోదరులను ఢిల్లీకోర్టు 2017లో ఒకకేసులో శిక్ష విధించింది. ఇక మోనికా కపూర్ అయితే విచారణ, దర్యాప్తు, కోర్టు విచారణను తప్పించుకుంటూ వస్తోంది. 1999లో ఆమె అమెరికాకు వెళ్లిపోయారు. 2002లో కేసునమోదుకాగా ఛార్జిషీటు 2004లో దాఖలుచేసారు. కాగా మోనికా కపూర్‌ను ఉద్దేశ్యపూర్వక ఎగవేత దారుగా 2006లో ప్రకటించారు. ఇందుకు సంబంధించి నాన్‌బెయిలబుల్ వారంట్ జారీ కాగా ఇంటర్‌పోల్ రెండ్‌కార్నర్‌నోటీసు కూడా జారీచేసింది. 2010లో భారత ప్రభుత్వం ఆమెను తమకు అప్పగించాలని అమెరికాను అభ్యర్థించింది. అయితే ఈ అప్పగింత ప్రక్రియ న్యాయపరమైన సవాళ్లతో జాప్యం జరిగింది. కపూర్ తన అప్పగింతను సవాల్‌చేసింది.

తనను అక్కడ చిత్రహింసలకు గురిచేస్తారని, ఆమె వాదించింది. ఐక్య రాజ్య సమితిఒప్పందం ప్రకారం అమెరికా విదేశీ వ్యవహారాలు, సంస్కరణలు పునర్వ్యవస్థీకరణ చట్టానికి వ్యతిరేకంగా 1998లో ఆమె చేసిన క్లెయిమ్‌లన్నింటినీ తిప్పికొట్టారు. కాగా తాజాగా మోనికాకపూర్‌ను అమెరికాలో అదుపులోకి తీసు కుంది. అమెరికన్ ఎయిర్‌లైన్స్ విమానం ఎఎ 292లో కపూర్‌ను సిబిఐ అదికారులు భారత్‌కు తీసుకువచ్చారు. ఈ అప్పగింత ఒక మేజర్ రికార్డు అని ఉద్దేశ్యపూర్వక ఎగవేతత దారులు ఎక్కడ ఉన్నా ఎప్పటికైనా భారత్‌కు రావాల్సిందేనన్న వాదనను నిజంచేసిందని సిబిఐ అధికారులు చెపుతున్నారు.

# గురుత్వాకర్షణ లేని స్థితిలో మెంతి, పెసరసాగుపై అధ్యయనం

## భారత్ వ్యోమగామి శుభాంశు శుక్లా



**న్యూఢిల్లీ, జులై 9:** భారత వ్యోమగామి శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో వివిధ పరిశోధనలు చేస్తున్నారు. అందులో భాగంగా తాజాగా ఆయన ఐఎస్ఎస్‌లో రైతు అవతారం ఎత్తారు. రోదసిలో గురుత్వాకర్షణ లేని పరిస్థితుల్లో మెంతి, పెసర సాగుపై ఉండే ప్రభావాలపై అధ్యయనం చేస్తున్నారు. ఇందులో భాగంగా చిన్నపాటి గాజు పాత్రలో మెంతి, పెసర విత్తనాలను వేసి ఐఎస్ఎస్‌లోని నిల్వ ఫ్రీజర్ ఉంచి జీరో గ్రావిటీలో అవి ఏ విధంగా మొలకెత్తుతాయనే విషయాన్ని అధ్యయనం చేశారు. వాటికి సంబంధించిన ఫొటోలను తీశారు. ధార్వాడ్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన రవికుమార్ హోసమణి, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన సుధీర్ సిద్ధపురెడ్డి అనే ఇద్దరు శాస్త్రవేత్తల సహాయంతో శుక్లా ఈ ప్రయోగాన్ని చేశారు. భూమిపైకి వచ్చాక ఆ మొలకలలో వచ్చిన జన్యుమార్పులు, పోషక విలువలను పరిశీలించినట్లు ఆక్సియం స్పేస్ వెల్లడించింది. మరో ప్రయోగంలో శుక్లా మైక్రో ఆల్గేలను అధ్యయనం చేశారు. వీటికి జీరో గ్రావిటీలో ఆహారం, ఆక్సిజన్, జీవ ఇంధనాలను ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని పరిశీలించారు. స్టెమ్ సెల్ పరిశోధన, విత్తనాలపై సూక్ష్మ గురుత్వాకర్షణ ప్రభావాన్ని అధ్యయనం చేయడం, వ్యోమగాములు స్టేషన్‌లోని స్క్రీన్‌తో సంభాషించేటప్పుడు సమాచారాన్ని విశ్లేషించే వారి మానసిక సామర్థ్యం వంటి విషయాలను గమనిస్తున్నామని ఈ విషయాలు తనకు ఆనందాన్ని కలిగిస్తున్నాయని శుక్లా పేర్కొన్నారు. పరిశోధకులకు, స్పేస్‌స్టేషన్‌కు మధ్య వారధిగా ఉండి, వివిధ పరిశోధనలు నిర్వహించడం గర్వంగా ఉందన్నారు.

యాగ్జియం -4 ప్రైవేట్ స్పేస్ మిషన్‌లో భాగంగా శుభాంశు శుక్లా మరో ముగ్గురు వ్యోమగాములతో కలిసి గతవారం ఐఎస్ఎస్ చేరుకున్న సంగతి తెలిసిందే. అంతరిక్షంలోకి వెళ్లినప్పటి నుంచి శుక్లా అనేక ప్రయోగాలు చేశారు. ఖగోళంలో జీరో గ్రావిటీ పరిస్థితుల్లో మానవ కండరాలకు కలిగే నష్టంపై అధ్యయనం చేశారు. ఖగోళంలో మానవ జీర్ణవ్యవస్థ ఎలా పనిచేస్తుందన్న అంశంపై ఒక వీడియోను భారత విద్యార్థుల కోసం చిత్రించారు. ప్రయోగాల్లో భాగంగా వ్యోమగాముల బృందం తమ మానసిక ఆరోగ్యంపై సైతం అధ్యయనం నిర్వహించింది.

# ఉత్తరకొరియా పౌరులను అప్పగించిన దక్షిణకొరియా

**సియోల్, జూలై 9:** తన ప్రత్యర్థి ఉత్తర కొరియాతో సంబంధాలను మెరుగుపరుచుకునేలా దక్షిణ కొరియా కీలకమైన చర్య చేపట్టింది. ఈ ఏడాది సముద్రంలో రక్షించిన ఆరుగురు ఉత్తర కొరియా పౌరులను సురక్షితంగా వారి స్వదేశానికి తిరిగి పంపినట్లు దక్షిణ కొరియా యూనిఫికేషన్ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు లీ జే మ్యుంగ్ పరిపాలనలో ఇరు దేశాల మధ్య సయోధ్యను పెంపొందించేందుకు జరుగుతున్న ప్రయత్నాలలో ఇది ఒక ముఖ్యమైన పరిణామంగా భావిస్తున్నారు.

ఈ ఏడాది మార్చి, మే నెలల్లో వేర్వేరు సమయాల్లో కొందరు ఉత్తర కొరియా పౌరుల పడవలు దారి తప్పి దక్షిణ కొరియా సముద్ర జలాల్లోకి ప్రవేశించాయి. వారిని దక్షిణ కొరియా అధికారులు రక్షించి అదుపులోకి తీసుకున్నారు. అప్పటి నుంచి వారు తమను స్వదేశానికి పంపాలని పదేపదే కోరుకుంటున్నారని, వారి పూర్తి అంగీకారంతోనే ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఈ ఉదయం ఇరు దేశాల మధ్య ఉన్న సముద్ర సరిహద్దు రేఖ దాటించి వారిని ఉత్తర కొరియా అధికారులకు అప్పగించినట్లు తెలిపింది. ఈ అప్పగింత ప్రక్రియ కోసం ఉత్తర కొరియాను సంప్రదించేందుకు సియోల్ చేసిన ప్రయత్నాలు విఫలమైనప్పటికీ, చివరికి ఉత్తర కొరియా అధికారుల సహకారంతో ఇది విజయవంతంగా పూర్తయింది.

గత నెలలో కొరియాల మధ్య సంబంధాలను మెరుగుపరిచే చర్యలలో భాగంగా, సరిహద్దుల్లో ఉత్తర కొరియాకు వ్యతిరేకంగా ప్రచారం చేసే లౌడ్‌స్పీకర్లను దక్షిణ కొరియా సైన్యం ఆపివేసింది. ఈ చర్య ఇరు దేశాల మధ్య నమ్మకాన్ని పునరుద్ధరించడానికి, కొరియా ద్వీపకల్పంలో శాంతిని పెంపొందించడానికి సహాయపడుతుందని అప్పట్లో రక్షణ మంత్రిత్వ శాఖ పేర్కొంది. చర్చలను పూర్తిగా నిలిపివేయడం అవివేకమని, అమెరికాతో సమన్వయం చేసుకుంటూనే ఉత్తర కొరియాతో సంబంధాలు మెరుగుపరచుకోవాలని అధ్యక్షుడు లీజేమ్యుంగ్ గత వారం వ్యాఖ్యానించిన విషయం గమనార్హం. 195053 యుద్ధం కేవలం యుద్ధ విరమణతో ముగిసింది కానీ శాంతి ఒప్పందం జరగనందున, సాంకేతికంగా ఇరు దేశాలు ఇప్పటికీ యుద్ధ వాతావరణంలోనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇటువంటి చర్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# కీలక పోస్టుల భర్తీకి చర్యలు

## ఎంవిఐ పాసింగ్ పెరేడ్‌లో రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్




బుధవారం ఎంవిఐల గౌరవ వందనం స్వీకరిస్తున్న రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికిరవాణా శాఖలో పలు కీలక పోస్టుల భర్తీకి ప్రభుత్వం చర్యలు తీసుకుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం రాజా బహదూర్ వెంకటరామరెడ్డి తెలంగాణ పోలీస్ అకాడమీలో శిక్షణ పూర్తి చేసిన 96 మంది అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ల పాసింగ్ ఔట్ పరేడ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంవిఐల గౌరవ వందనం స్వీకరించి శిక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఏవీఎంబలకు ఆవార్డులు ప్రదానం చేశారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. నాలుగు నెలల శిక్షణ పూర్తి చేసుకున్న ఏఎంవీఐలకు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజా పాలన ప్రభుత్వంలో అనేక ప్రజా యుత కార్యక్రమాలు తెచ్చిందని దాంతో తెలంగాణ రవాణా శాఖ ప్రత్యేక గుర్తింపు సాధించిందన్నారు. పోలీస్ అకాడమీలో ప్రత్యేక శిక్షణ తీసుకున్న పిఎంవీఐలు రోడ్డు ప్రమాదాలు నివారించడానికి మీ శక్తి ఉపయోగించాలని యాక్సిడెంట్‌లో డెత్ రేట్ తగ్గించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాడంతో పాటు ట్రాఫిక్ ఉల్లంఘన చేస్తున్న వారిపై ఎన్‌ఫోర్స్‌మెంట్ చేస్తూ కఠినంగా వ్యవహరించాలని సూచించారు. రవాణా శాఖలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి ప్రజలకు సౌకర్యాలు కల్పిస్తున్నామని ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్( ఏఐ) తీసుకొచ్చి వెహికిల్ ఫిట్‌నెస్ చేస్తున్నామన్నారు. మీరంతా రవాణా శాఖలోకి రావడంతో ఈ డిపార్ట్ మెంట్ మరింత పటిష్టమైందన్నారు. దేశ వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలలో గాయపడితే క్యాష్ లెస్ ట్రీట్మెంట్ విధానం కేంద్రం తీసుకొచ్చిందని, రోడ్డు ప్రమాదాలు నివారించేలా చర్యలు తీసుకో వాలని ఇప్పటికే విధుల్లో ఉన్న 300కి పైగా సిబ్బందికి 2నెలలచొప్పున శిక్షణ ఇవ్వాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లో ఈవీ, సిఎన్జీ ఎల్సీజ్ వాహనాలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. దేశంలో రవాణాశాఖలో నియామకం అవుతున్నవారందరికీ మీరు రోల్ మోడల్‌గా ఉండాలని, జిల్లా అధికారులతో సమన్వ యం చేసుకుంటూ మంచి పేరు తెచ్చుకుని మీ తల్లితండ్రులతో పాటు మీ గ్రామాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

# మూతపడిన కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల పునరుద్ధరణకు సహకరించండి

## కేంద్ర పరిశ్రమలశాఖ మంత్రి హెచ్‌డి కుమార స్వామికి విజ్ఞప్తి చేసిన మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్,జులై 9, ప్రభాతవార్త** :తెలంగాణాలో మూతపడిన రెండు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల పునరుద్ధరణకు చొరవ చూపాలని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలశాఖ మంత్రి హెచ్‌డి కుమార స్వామికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని సిమెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా(సిసిఐ), స్పాంజ్ ఐరన్ ఇండియా లిమిటెడ్ (ఎస్ఐఐఎల్) పునరుద్ధరణకు కేంద్ర మంత్రి హెచ్ డి కుమార స్వామి ఆధ్వర్యంలో జరిగిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు సిసిఐ, ఎస్ఐఐఎల్ పై కేంద్రమంత్రి సమీక్షా సమావేశాన్ని నిర్వహించడం పట్ల మంత్రి శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణలో పారిశ్రామిక ప్రగతి, ఉపాధి కల్పన రంగాలను బలోపేతం చేసేందుకు పటిష్ట చర్యలు చేపడుతున్నామని, రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ పునరుద్ధరణకు నోచుకున్నట్లుగానే సిసిఐ, ఎస్ఐఐఎల్‌ల పునరుద్ధరణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నామని మంత్రి ఈ సందర్భంగా ఆయనకు వివరించారు. సిమెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా(సిసిఐ), స్పాంజ్ ఐరన్ ఇండియా లిమిటెడ్ (ఎస్ఐఐఎల్) పునరుద్ధరణ అవసరాన్ని, ప్రాధాన్యతను మంత్రి శ్రీధర్ బాబు కేంద్రమంత్రికి తెలిపారు. గతంలో పెద్దపల్లి జిల్లాలోని రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ పునరుద్ధరణను రూ. 5000 కోట్లతో చేపట్టిన విషయాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆదిలాబాద్ లోని సిమెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ), స్పాంజ్ ఐరన్ ఇండియా లిమిటెడ్ (ఎస్ఐఐఎల్) మూతపడడానికి దారితీసిన పరిస్థితులను, ఈ పరిశ్రమల పునరుద్ధరణతో యువతకు ఉపాధి అవకాశాల మెరుగుదల, ఆర్థికాభివృద్ధి తదితర అంశాలను మంత్రి శ్రీధర్ బాబు కేంద్రమంత్రికి వివరించారు. వెనుకబడిన, నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలైన ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఈ పరిశ్రమల పునరుద్ధరణతో ప్రాంతీయాభివృద్ధిలో సమతుల్యత సాధ్యమై రాష్ట్రం, దేశం ప్రగతిబాటలో పయనిస్తాయని కేంద్రమంత్రికి వివరించారు. ఆర్థిక, సామాజిక పురోగతికి దన్నుగా నిలిచే ఈ పరిశ్రమలను పునరుద్ధరించాల్సిందిగా కోరారు. సమగ్ర వివరాలతో కూడిన లేఖను మంత్రి శ్రీధర్ బాబు కేంద్రమంత్రికి అందించారు. ఈ నెలాఖరులో తెలంగాణ రాష్ట్రానికి వచ్చి, తెలంగాణలో నెలకొని వున్న కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల పనితీరుతో పాటు, సంబంధిత పరిశ్రమల పునరుద్ధరణకు చర్యలు చేపట్టే దిశగా సమీక్షను నిర్వహిస్తానని కేంద్రమంత్రి మంత్రి శ్రీధర్ బాబుకు స్పష్టం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాల మేరకు తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబుతో పాటు రాష్ట్ర పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి పాల్గొన్నారు.

# రిజర్వేషన్లు అమలు చేయపోతే యుద్ధమే: ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్,జులై 9,ప్రభాతవార్త:** స్థానిక సంస్థలు, విద్యా, ఉద్యోగ రంగాల్లో బీసీలకు 42 రిజర్వేషన్లు అమలు చేస్తూ జీవో జారీ చేసిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని లేకుంటే రాష్ట్రంలోని బిసిలంతా కలిసి కాంగ్రెస్ ప్రభుత్వంపై యుద్ధం చేస్తామని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో రాజారామ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కృష్ణయ్య మాట్లాడుతూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 (4), ఆర్టికల్ 16 (4) ప్రకారం ఏ వర్గాలకైతే సరైన ప్రాతినిధ్యం లేదని భావిస్తే.. కుల గణన లెక్కల ఆధారంగా వారికి తగిన ప్రాతినిధ్యం కల్పించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని అన్నారు. ఇటీవల బీహార్ రాష్ట్ర ప్రభుత్వం కులగణన ద్వారా 63 రిజర్వేషన్లు ఇచ్చి, బీసీలకు లక్షకుపైగా ఉద్యోగాలు కల్పించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బీసీలకు 40 శాతం రిజర్వేషన్లు ఇచ్చే అధికారం తమ చేతుల్లో ఉన్న.. కేంద్ర ప్రభుత్వంపైకి నెట్టి తప్పించుకోవాలని చూస్తున్నారని ఆయన విమర్శించారు. బీసీలను మోసం చేసి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లితే మండల్-2 ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బీసీ హిందూ ఆజాది జాతీయ అధ్యక్షుడు బత్తుల సిద్దేశ్వరులు, బీసీ అడ్వకేట్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు లోడంగి గోవర్ధన్ యాదవ్, తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణ, బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు వాసుకే యాదవ్, గొర్ల కాపరుల సంక్షేమ సంఘంరాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండెబోయిన అయోధ్య యాదవ్, బీసీ సంక్షేమ సంఘం యూత్ అధ్యక్షుడు అంజి యాదవ్, శ్రీరామ్ యాదవ్, శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అభయ హస్తం దరఖాస్తు గడువు పెంపు

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త:** కార్పోరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ప్రారంభించిన సివిల్స్ అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ గడువును ఈనెల 12వ తేదీ వరకు పొడిగించినట్లు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. ఈమేరకు హైదరాబాద్‌లో బుధవారం ఒక ప్రకటనలో ఈ పథకం ద్వారా రాష్ట్రం నుండి సివిల్స్ ప్రిలిమ్స్‌లో పాసై మెయిన్స్‌కు హాజరవుతున్న అభ్యర్థులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలఆర్థిక ప్రోత్సాహకాన్ని అందిస్తున్నట్లు వెల్లడించారు. దీనికి సంబంధించిన దరఖాస్తుల స్వీకరణకు గడువు ఈనెల 7వ తేదీతో ముగిసిపోయిందని, అయితే అభ్యర్థుల నుంచి వస్తున్న విజ్ఞప్తుల మేరకుదాన్ని ఈ నెల 12వ తేదీ వరకు పెంచుతూనిర్ణయంతీసుకున్నట్లు వెల్లడించారు.




బుధవారం చలో ఢిల్లీ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్.కృష్ణయ్య. చిత్రంలో గుజ్జ కృష్ణ, దుర్గానరేశ్ తదితరులు

# 23, 24 తేదీలలో 'చలో ఢిల్లీ' : ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్), జులై 9 ప్రభాతవార్త:** దేశ జనాభాలో సగానికిపైగా ఉన్న బిసిలకు పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23, 24 'చలో ఢిల్లీ' పేరిట ఓబిసి జాతీయస్థాయి సదస్సులు నిర్వహిస్తున్నామని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య తెలిపారు. ఈ సదస్సులకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, ఒరిస్సా తదితర రాష్ట్రాల నుంచి బిసిలు పాల్గొంటారని చెప్పారు. ఈ మేరకు బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు బోను దుర్గానరేశ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన చలో ఢిల్లీకి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కే ంద్రంలో బిసిలకు ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, రెండు లక్షల కోట్లతో ప్రత్యేక అభివృద్ధి పథకం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిసి నాయకులు కవిత హైందవి, జోషి, రవియాదవ్, పగిళ్ల సతీష్, జిల్లపల్లి అంజీ, రాందేవ్, నిఖిల్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఐ రామకృష్ణపై దాడిని ఖండించిన తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్

**హైదరాబాద్,జులై 9, ప్రభాతవార్త** :కోర్ట్ ఆదేశాల మేరకు విధి నిర్వాహణలో భాగంగా ఫీల్డ్ ఎంక్వయిరీకి వెళ్ళిన గద్వాల మండలం, జోగులాంబ గద్వాల జిల్లా రెవిన్యూఇన్స్పెక్టర్ రామకృష్ణపై జరిగిన దాడిని తెలంగాణ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్రకమిటి తీవ్రంగా ఖండిస్తున్నట్లు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బాణాల రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి బిక్షం ఒక ప్రకటనలో తెలిపారు. క్షేత్ర స్థాయిలో సిబ్బంది లేకున్న అనేక కష్ట నష్టాలకు ఓర్చి విధులు నిర్వహిస్తున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్‌లపై దాడులు దురదృష్టకరమని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. నిబద్ధత, అంకిత భావంతో పనిచేస్తున్న రెవిన్యూ కుటుంబసభ్యులకు రాష్ట్రకమిటి అన్ని వేళలలో, అన్నిరకాలుగా అండగా ఉంటుందన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు వేగవంతానికి కీలక నిర్ణయం

## ప్రాజెక్ట్ డైరెక్టర్లుగా గ్రూప్-1 అధికారులు

**హైదరాబాద్,జులై 9, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలును వేగవంతం చేయడానికి కీలక చర్యలు తీసుకుంటోంది. జిల్లాల హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్లుగా గ్రూప్1 అధికారులను (డిప్యూటీ కలెక్టర్లు) నియమిస్తోంది. ఇప్పటివరకు 3.71 లక్షల ఇళ్లు మంజూరు కాగా 40 శాతం లోపే గ్రౌండింగ్ అయ్యాయి. సిబ్బంది కొరత, నిధుల జాప్యం, నిర్మాణ సామగ్రి ధరలు, లబ్ధిదారుల ఎంపికలో అస్పష్టత వంటివి జాప్యానికి కారణాలుగా అధికారులు భావిస్తున్నారు. ఈ సవాళ్లను అధిగమించి పథకాన్ని వేగవంతం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అందులో భాగంగా గ్రూప్ 1 అధికారులను పీడీలుగా నియమిస్తోంది. ఇప్పటికే భద్రాద్రి కొత్తగూడెం, ఆసిఫాబాద్, నిజామాబాద్, గద్వాల, మహబూబాబాద్, కరీంనగర్ జిల్లాలకు కొత్తపీడీలను నియమించారు. వీరంతా రెవెన్యూశాఖలో డిప్యూటీ కలెక్టర్ల స్థాయి అధికారులు. వీరిని డిప్యుటేషన్‌పై గృహనిర్మాణ శాఖకు బదిలీ చేశారు. సాధారణంగా హౌసింగ్ పీడీలుగా ఎస్ఈ (సూపర్ఇంటెండెంట్ ఇంజనీర్) స్థాయి అధికారులు ఉంటారు. ప్రస్తుతం పలు జిల్లాల్లో డీఈఈ (డివిజనల్ ఇంజనీర్), ఈఈ (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్)లు పీడీలుగా కొనసాగుతున్నారు. అయితే, వీరి పర్యవేక్షణలో పథకం అమలు అనుకున్నంత వేగాన్ని అందుకోలేకపోవడంతో పలు జిల్లాల్లో పథకం నత్తనడకన సాగుతోంది. ఈ నేపథ్యంలో పథకం అమలులో వేగం పెంచేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. తాజాగా, సూర్యాపేట, సిరిసిల్ల, వనపర్తి జిల్లాలకు హౌసింగ్‌శాఖలోని సీనియర్ అధికారులను పీడీలుగా నియమించారు. ఈ నియామకాలు పథకం అమలులో జాప్యాన్నితగ్గించి, వేగాన్ని పెంచుతాయని ప్రభుత్వం ఆశిస్తోంది. హౌసింగ్ శాఖలో సిబ్బందికొరత పథకం అమలులో ఒక ముఖ్యమైన అడ్డంకిగామారింది. ఈ సమస్యను అధిగమించడానికి, ప్రభుత్వం మండలానికి ఒక్కో అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) చొప్పున పొరుగుసేవల పద్ధతిలో 712మందిని నియమించాలని భావించింది. వీరితో పాటు, డీఈఈలు (డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు), వర్క్ ఇన్స్పెక్టర్ల నియామకాలను కూడా చేపట్టనున్నట్లు ప్రకటించింది. అయితే, ఇప్పటివరకు కేవలం 315మందిని మాత్రమే నియమించారు. మిగతా వారి నియామకానికి ప్రభుత్వం నుండి అనుమతి రావాల్సి ఉంది. ఈ నియామకాలు పూర్తయితే, క్షేత్రస్థాయిలో పథకం అమలు పర్యవేక్షణ మరింత మెరుగుపడుతుందని అంచనా. ప్రస్తుతం జీహెచ్ఎంసీ మినహా రాష్ట్రంలోని మిగిలిన 32 జిల్లాల పరిధిలో 3.71 లక్షల ఇళ్లను మంజూరు చేశారు.

# విద్యార్థులకు మోడీ కిట్స్ ఇస్తా

## సైకిళ్లు పంపిణి చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పదవతరగతి చదివే విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసే కార్యక్రమానికి హాజరయ్యారు. మొత్తం 20 వేల సైకిళ్లను స్వయంగా కొనుగోలు చేసిన బండి సంజయ్ వాటిని దశల వారీగా పంపణీ చేసే కార్యక్రమానికి బుధవారం శ్రీకారం చుట్టారు. మొదట కరీంనగర్‌టౌన్ లోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి బండి సంజయ్ తోపాటు టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ అశ్వినీ, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, బీజేపీ కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి, ఆర్డీవో, డీఈవోతోపాటు పలువురు అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అండగా ఉంటూ సమాజానికి సేవ చేయాలనే మా లో ఎప్పటికప్పుడు స్ఫూర్తినింపిన నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ అని అన్నారు. వారి బాటలో నడుస్తూ మాకు చేతనైనంత సాయం చేస్తున్నాం. ఈ సైకిళ్ల పంపిణీ ఆలోచన ఇచ్చిందే జిల్లా కలెక్టర్. బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో బాలికలకు సైకిళ్లు ఇస్తే బాగుంటుందని జిల్లా కలెక్టర్ ప్రతిపాదించారు. ఆ ఆలోచనతోనే టెన్త్ విద్యార్థినీ, విద్యార్థులందరికీ సైకిళ్లు పంపిణీ చేస్తున్నం. ఇవి ప్రభుత్వ నిధులు కావు. అట్లని నేను కోట్లు ఖర్చు పెట్టేంత సంపన్నుడిని కాదు. మా దగ్గరకు వచ్చిన కొందరు కార్పొరేట్ కంపెనీల యాజమానులను మీరు సంపాదించిన సొమ్ములో కొంత సీఎస్సార్ ఫండ్ కింద ఇవ్వాలని కోరితే వారు సానుకూలంగా స్పందించి ఆ నిధులు అందిస్తే వాటితో సైకిళ్లను కొని మీకు పంపిణీ చేస్తున్నా. నేను కూడా చిన్నప్పటి నుండి మీలాగే పేదరికంలో పెరిగిన. ఇక్కడే కాపువాడలో పుట్టి పెరిగిన. తినడానికి ఇబ్బంది పడ్డ. మా తల్లి దండ్రులు మమ్ముల్ని ఎంతో కష్టపడి చదివించారు. కష్టాలు తెలిసిన వ్యక్తిని కాబట్టే మీరు పడుతున్న ఇబ్బందులు తెలుసుకుని సైకిళ్లను పంపిణీ చేస్తున్నా. జిల్లా కలెక్టర్ ఈ విషయంలో రోల్ మోడల్. ఒడిశా నుండి వచ్చి కష్టపడి పని చేస్తూ మీఅందరికీ స్ఫూర్తిగా ఉన్నారు. పోలీస్ కమిషనర్ బీహార్ నుండి ఇక్కడికి వచ్చారు. ఆయన తండ్రి మిలటరీలో పనిచేశారు. క్రమ శిక్షణతో ఎదిగి వచ్చారు. వీళ్లే కాదు... మహాత్మా గాంధీ, అంబేద్కర్, మోదీ కూడా పేదరికం నుండి ఎదిగిన వాళ్లే. ముఖ్యంగా అంబేద్కర్ ఎన్ని కష్టాలు అనుభవించారో, అంటరానితనాన్ని ఎదుర్కొన్నారో మాటల్లో చెప్పలేం. ఇప్పుడు మీ కష్టాలను తీర్చడానికి మోదీ ఉన్నాడు. మా హయాంలో ఆదుకునే వాళ్లే లేరు. మోదీ ప్రభుత్వం విద్యా రంగానికి ఎనలేని ప్రాధాన్యమిస్తోంది. యూపీఏ హయాంలో (2014 15 బడ్జెట్‌లో) విద్యా రంగానికి కేంద్రం 68 వేల 728!!కోట్లు మాత్రమే కేటాయిస్తే. ఈ ఒక్క ఏడాదే(2025 26) 1 లక్షా 28వేల 650 కోట్ల రూపాయలు కేటాయించింది. అంటే యూపీఏతో పోలిస్తే విద్యా రంగానికి నిధుల కేటాయింపు రెట్టింపు పెరిగింది. ఈ 11 సంవత్సరాల్లో ఒక్క విద్యా రంగానికే దాదాపు 8!!లక్షల కోట్ల రూపాయలకుపైగా ఖర్చు చేశామంటే విద్యా రంగంపై మోదీ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థం చేసుకోవచ్చు. అయితే...ఇన్ని నిధులు ఖర్చు చేస్తున్నా విద్య అనేది 1976 వరకు రాష్ట్ర ప్రభుత్వాల నిధుల విషయానికొస్తే రాష్ట్ర ప్రభుత్వంతోపాటు కేంద్రం కూడా నిధులు కేటాయిస్తుంది. అయితే పాఠశాలలను నడిపే బాధ్యతను, స్థానిక భాషలో పాఠ్యాంశాలు బోధించే అంశాలను అమలు చేయాల్సింది మాత్రం రాష్ట్ర ప్రభుత్వమే. ఎందుకంటే కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతో విద్యా రంగం ముందుకు సాగుతుందనే నమ్మకంతోనే ఈ జాతీయ విద్యా విధానాన్ని మోదీ ప్రభుత్వం తీసుకొచ్చింది. మీకందిస్తున్న సైకిళ్లు మోదీ గిఫ్ట్. అతి త్వరలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు అతి త్వరలో "మోదీ కిట్స్"ను అందజేయబోతున్నాం. ఎన్ని వేల మంది ఉన్నా, ఎన్ని లక్షల మంది ఉన్నా వాళ్లందరికీ మోదీ కిట్స్‌ను అందిస్తామని అన్నారు.



బుధవారం కరీంనగర్‌లో పదవ తరగతి విద్యార్థులకు సైకిళ్లు పంపిణి చేస్తున్న కేంద్రమంత్రి బండి సంజయ్

# నియోజక వర్గాల్లో పంచాయితీలు సహజం

## మంత్రి వివేక్ వెంకట స్వామి

**హైదరాబాద్,జులై 9, ప్రభాతవార్త** :బిఆర్ఎస్‌లో కెటిఆర్, కవితకు మధ్యనే పంచాయితీ ఉన్నప్పుడు నియోజవర్గాల్లో పంచాయితీ సహజం అని అన్నారు మంత్రి వివేక్. అందర్నీ కలుపుకుపోయి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. హైదరాబాద్ గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మంత్రితో ముఖాముఖి కార్యక్రమంలో ప్రజల వినతులు స్వీకరించిన మంత్రి..సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి కొన్ని లైవ్ లోనే పరిష్కరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన మంత్రి గత బీఆర్ఎస్ పాలనపై విమర్శలు గుప్పించారు. గత10 ఏండ్లు మంత్రులతో ప్రజలు మాట్లాడే అవకాశం లేదని అన్నారు మంత్రి వివేక్. కానీ తమ ప్రభుత్వంలో ర్జాగా మంత్రులను కలిసే అవకాశం ఉందని చెప్పారు. బీఆరెస్ హయాంలో పోలీసుల పహారా ఉండేదని.. కానీ తమ ప్రభుత్వంలో ఇప్పటి వరకు ఎవ్వరిపైనా కేసులు కూడా పెట్టలేదని గుర్తు చేశారు. గత బిఆర్ఎస్ ధర్నా చౌక్ ఎత్తివేసిందని కానీ తమ ప్రభుత్వం ధర్నాలకు అవకాశం ఇచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య పాలన అందిస్తుందని అన్నారు. పాశమైలారం ఘటన జరిగిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి వెళ్లారని.. కానీ గతంలో కొండ గట్టు ఘటన జరిగితే కేసీఆర్ పోయిన పాపాన పోలేదని విమర్శించారు. పాశమైలారం ఘటన వద్దకు సీఎం వెళ్లినా కూడాసీఎం వెళ్ళలేదని కేటీఆర్ ట్వీట్ చేయడంపై మంత్రి మండిపడ్డారు. పిసిసి చీఫ్ మహేష్ కుమార్ ఇన్షియేటివ్ తో మంత్రులతో ముఖాముఖీ ఏర్పాటు చేసినట్లు చెప్పారు ప్రజాసమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకే మంత్రితో ముఖాముఖి కార్యక్రమం అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు జనంలో ఉండాలని సీఎంఆదేశించారని చెప్పారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యేలే సుప్రీం అని అన్నారు మంత్రి వివేక్. ఇన్నాళ్లుగా పార్టీని నమ్ముకుని ఉన్నవాళ్లకు ప్రాధాన్యత ఇవ్వాలని ఇంఛార్జి మీనాక్షి నటరాజన్ స్పష్టత ఇచ్చారని తెలిపారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో జాయిన్ అయ్యి పార్టీ కోసం పనిచేసిన వారికి కూడా కొంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారని అన్నారు. పీసీసీ పదవులు.. పార్టీ పదవుల గురించి పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పరిశీలిస్తున్నారని తెలిపారు. పాత, కొత్త విబేధాలు లేవనీఅందరినీ కలుపుకుని ముందుకు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. గురువారం కేబినెట్ లో యాక్షన్ టేకెన్ రిపోర్ట్ గురించే చర్చ ఉంటుందని తెలిపారు మంత్రి వివేక్. గత కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలు అమలు అవుతున్నాయో లేదో డిస్కషన్ ఉంటుందని అన్నారు. గిగ్ వర్కర్ల చట్టం గురించి ప్రిపరేషన్స్ నడుస్తున్నాయని.. గిగ్ వర్కర్స్ హక్కుల కోసం చర్యలు తీసుకుంటామని సీఎం సలహా మేరకు అసెంబ్లీలో పెట్టే అవకాశం ఉందని తెలిపారు.

సిగాచి 43 మంది చనిపోయిన ఘటనలో ఎంక్వెరీ చేయాల్సి ఉందని తెలిపారు. డిసెంబర్ లో ఇన్ స్పెక్టర్ రిపోర్టు ఇచ్చారు అందులో అన్నీ మెన్షన్ చేశారని చెప్పారు. కంపెనీ సూచనలు పాటించి ఉంటే ఇంత పెద్ద ప్రమాదం జరిగి ఉండేది కాదని తెలిపారు. మేనేజ్‌మెంట్స్, ఫెడరేషన్స్ తో25 న మీటింగ్ ఉందని భవిష్యత్తులో ప్రమాదం జరగకుండా ఉండేందుకు ఏంచేయాలో అక్కడ నిర్ణయం తీసుకుంటామన్నారు.



బుధవారం గాంధీభవన్‌లో వినతులు స్వీకరిస్తున్న మంత్రి వివేక్ వెంకటస్వామి

# సమ్మెతో బొగ్గు ఉత్పత్తికి బ్రేక్

## సింగరేణికి రూ.76 కోట్ల నష్టం!

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం విధానాలను వ్యతిరేకిస్తూ దేశ వ్యాప్తంగా కార్మిక సంఘాలు ఇచ్చిన భారత్ బంద్ పిలుపు మేరకు సింగరేణిలో ఒక రోజు టోకెన్ సమ్మెలో కార్మికుల పాల్గొన్నారు. దీంతో బుధవారం సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి బ్రేక్ పడింది. ఫలితంగా సంస్థకు పెను భారంగా పరిణమించింది. ఒక్కరోజు సమ్మెతో 1.92 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడింది. దాదాపు 76 కోట్ల రూపాయల విలువైన బొగ్గు ఉత్పత్తికి నష్టంతో పాటు, సమ్మెలో పాల్గొనే కార్మికులకు కూడా వేతన రూపంలో కొంత నష్టం జరిగినట్లు అధికారులు చెబుతున్నారు. ఈ విధంగా కార్మికులు దాదాపు 13 కోట్లు నష్టపోవాల్సి వస్తుందని అంచనా. ఎట్టి పరిస్థితుల్లో కార్మిక వర్గం సమ్మెలో పాల్గొనకుండా సహకరించి ఉత్పత్తికి అవాంతాలు కలుగకుండా చూడాలని సింగరేణి యాజమాన్యం విజ్ఞప్తి చేసినా వాటిని కార్మికులు ఖాతరు చేయలేదు. ఈ సమ్మెకు ముందునే కార్మిక సంఘాలన్నీ సింగరేణిలో సమావేశం నిర్వహించారు. ఒక్కరోజు సమ్మె విజయవంతం కోసం కార్మిక సంఘాలన్నీ గేట్ మీటింగ్ నిర్వహించాయి. విస్తృతంగా ప్రచారం చేశాయి. తొలుత మార్చి 20న సమ్మె చేయాలని అనుకున్నా భారత్, పాకిస్థాన్ సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ సమ్మె వాయిదా పడింది. కాగా సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఐదు జాతీయ సంఘాల్లో నాలుగు సమ్మెకు మద్దతు తెలిపాయి. బీజేపీ అనుబంధ సంఘం మాత్రం సమ్మెకు దూరంగా ఉంది. విప్లవ కార్మిక సంఘాలు సైతం సింగరేణి సమ్మెకు మద్దతు ప్రకటించాయి. కార్మికుల హక్కులు రక్షించుకోవాలంటే సమ్మెలో కచ్చితంగా పాల్గొనాలని కార్మిక సంఘాలు ముందుగానే నిర్ణయించి, ఈ సమ్మెను విజయవంతం చేశాయి.

# కల్తీకల్లు బాధితులకు మెరుగైన వైద్యం

## మంత్రి దామోదర రాజనర్సింహా

**హైదరాబాద్,జులై 9, ప్రభాతవార్త:** కూకట్‌పల్లి కల్తీకల్లు ఘటనలో మృతుల సంఖ్య పెరుగుతోంది. బాధితులలో నిన్న ఒకరు మృతి చెందగా గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో ఇద్దరు మరణించారు. ఈ ఘటనపై ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ విచారం వ్యక్తం చేశారు. నిమ్స్ డాక్టర్లతో ఫోన్‌లో మాట్లాడి బాధితుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. బాధితులందరికీ మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆదేశించారు. కాగా మంగళవారం కల్లు కాంపౌండ్ లో కల్లు తాగిన వారిలో 19 మంది అస్వస్థతకు గురైన సంగతి తెలిసిందే.

# విత్తనోత్పత్తితో నష్టపోయిన రైతులకు రూ.4 కోట్లు చెల్లింపు

## రైతు కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త:** తెలంగాణలో విత్తనోత్పత్తి చేసి నష్టపోయిన 671మంది రైతులకు నష్టపరిహారం కింద 4కోట్ల రూపాయలు ఇప్పించడం జరిగిందని రైతు కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి తెలిపారు. బుధవారం ఒక ప్రకటనలో రాష్ట్రంలో పర్యటించి రైతు సమస్యలను తెలుసుకున్నామన్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలోని ములుగులో మొక్క జొన్న విత్తనోత్పత్తిలో జరిగిన మోసాలు తమ దృష్టికి వచ్చాయని చెప్పారు. మల్టీనేనల్ కంపెనీలు రైతులతో ఒప్పందం చేసుకొని విత్తనోత్పత్తి చేస్తున్నాయని తద్వారా పలువురు రైతులు నష్టపోయారన్నారు. దీంతో విత్తన కంపెనీల నుండి రైతులకు పరిహారం ఇప్పించామని చెప్పారు. ఇలా ఇప్పటి వరకు దేశంలో ఎక్కడా లేదని తామే మొదటి సారిగా నష్టపరిహారం ఇప్పించామని వెల్లడించారు. కాగా ఏడాదిన్నర కాలంలోనే ప్రభుత్వం రూ.లక్ష 4వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు. రైతు కమిషన్ రైతులకు భరోసాగా పనిచేస్తోందని వివరించారు. తాము మళ్లీ ఆదర్శ రైతును ఎంపిక చేయనున్నామని పేర్కొన్నారు. మోడీ సర్కార్ విత్తన చట్టం తీసుకు రావాలని డిమాండ్ చేశారు. అలాగే పంటల బీమా పథకం గుజరాత్ లో కూడా అమలు కావడం లేదని విమర్శించారు. యూరియాలో కేంద్రం తెలంగాణపై నిర్లక్ష్యం చూపిస్తోందని ఆరోపించారు.



లింగం హత్య కేసులో నిందితులను చూపుతున్న పోలీసులు

# సెక్యూరిటీగార్డు హత్య కేసులో ముగ్గురు నిందితులకు రిమాండ్

**ఘట్‌కేసర్, జూలై 9, ప్రభాతవార్త:** మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్ లక్ష్మీనారాయణచెరువులో శవమై తేలిన సెక్యూరిటీగార్డు లింగం హత్య కేసును ఘట్‌కేసర్ పోలీసులు చేదించారు. కేసు దర్యాప్తును ఒకటే రోజులో పూర్తిచేసిన పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి బుధవారం కోర్టుకు రిమాండ్ చేశారు. ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇన్‌స్పెక్టర్ పందిరి పరుశురాం హత్య కేసుఉ వివరాలను వెల్లడించి నిందితులను చూపించారు. ఎదులాబాద్ లక్ష్మీనారాయణచెరువులో ఓవ్యక్తి శవం ఉందని ఈనెల 7న ఉదయం సమాచారం రావడంతో ఘట్‌కేసర్ పోలీసులు చేరుకొని శవాన్ని బయటకు తీయించి విచారణ జరిపారు. మృతుడు కవాడిగూడ ముగ్గబస్తీకి చెందిన సెక్యూరిటీగార్డ్ వడ్లూరి లింగం (45)గా గుర్తించారు. విషయం తెలుసుకున్న మృతుని భార్య వడ్లూరి శారద సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కల్లు తాగడానికి అలవాటుపడి అనుమానాలతో తనతో వాదించి పూజలు చేయించుకునేవాడని ఈనెల 6న డ్యూటీకి వెళ్లి తిరిగి రాలేదని ఆమె అనుమానం వ్యక్తం చేస్తూ తన భర్తను ఎవరో కొట్టి చంపారని తెలిపింది. మృతుడు లింగంకు భార్య శారద కాగా పెద్ద కూతురు మనీష తన భర్త కంచర్ల రమేశ్‌తో గొడవల కారణంగా విడిపోయి మల్కాజ్‌గిరి బిజేఆర్‌నగర్‌కు చెందిన మహ్మద్ అలిముద్దిన్‌తో అక్రమ సంబంధం పెట్టుకొని మౌలాలి హనుమాన్‌నగర్ కాలనీలో అదెంద గదిలో ఉంటున్నారు. కాగా లింగం మద్యం తాగి భార్యను అనుమానంతో వేదించేవాడని, కూతురు అక్రమ సంబంధం వ్యవహారాన్ని వ్యతిరేకించి ఇంట్లోకి రాకుండా అడ్డుకునేవాడని తెలిపారు. దీంతో లింగంఎపై ద్వేషం పెంచుకున్న తల్లికూతుళ్లు ఏలాగైన లింగంనఉ అడ్డుతొతగించుకోవాలని హత్య పథకం వేసుకున్నారు. ఈనెల 5న డ్యూటీకి వెళ్తున్న లింగం వెంట తీసుకున్న తాటికల్లులో భార్య శారద నిద్రమాత్రలు వేసి కలిపింది. మరుసటటి రోజు కూడా ఇంట్లో ఉన్న సమయంలో లింగంకు కల్లులో శారద నిద్రమాత్రలు వేసి తాగించింది. లింగం భార్య శారద, కూతురు మనీషలు మహ్మద్ అల్లిముద్దిన్‌కు పోన్ చేసి పిలిపించి హత్యకు యత్నించారు. లింగం మొహంపై దిండును అద్దిపట్టుకొని ఊపిరి ఆడకుండా చేయగా కూతురు మనీష లింగం చేతులు, భార్య శారద కాళ్లు పట్టుకోగా లింగం పై ఇనుప సీకుతో దాడి చేసి హత్య చేశారు. శవాన్ని చెరువులో వేయాలని నిర్ణయించుకొని క్యాబ్ మాట్లాడుకొని కారులో ఎదులాబాద్ లక్ష్మీనారాయణకు చేరుకున్నారు. అల్లిముద్దిన్, శారదలు కలిసి లింగం శవాన్ని నీటిలో పడేయగా ముగ్గురు కలిసి వెళ్లిపోయారు. హత్య వినియోగించిన వస్తువులు, ఆధారాలను స్వాధీనం చేసుకొని ఈకేసును విచారణ జరిపిన పోలీసులు నిందితులు అల్లిముద్దిన్, మనీషా, శారదలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. లింగం మృతదేహం చెరువులో లభ్యమైన 24 గంటల సమయంలోనే నిందితులను పట్టుకున్న ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ పందిరి పరుశురాం, డిఐ జె.శ్రీనివాస్, ఎస్ఐ శేఖర్, సిబ్బందిని రాచకొండ అధికారులు అభినందించారు.

# 'సిగాచ్చి ఘటనలో కానరాని ఎనిమిదిమంది మృతదేహాలు..

## ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్న జిల్లా అధికారులు

**హైదరాబాద్(పటాన్ చెరు), జూలై9, ప్రభాతవార్త:** పటాన్ చెరు మండలం పాశమైలారం సిగాచి పరిశ్రమలో జరిగిన ఘోర ప్రమాదంలో మృతి చెందిన 8 మంది కార్మికుల మృతదేహాల గుర్తింపు ఇంకా పూర్తి కాలేదని బుధవారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. ఘటనలో 44 మంది మృతిచెందినట్టు ఇప్పటికే తెలిసిందే. మృతదేహాలను, అవశేషాలను కుటుంబ సభ్యులకు అప్పగించి, వారివారి స్వగ్రామాలకు రవాణా సౌకర్యాలు ఏర్పాటుచేశారు. అయితే మరో 14మంది వివిధ ఆసుపత్రులలో మెరుగైన చికిత్స అందిస్తున్నారు. రిస్క్యూ ఆపరేషన్ లో భాగంగా ఇప్పటివరకు మృతులకు సంబంధించి 70 మానవ శరీర అవశేషాలు, డిఎన్ఏ పరీక్షకు పంపించడం జరిగిందని అన్నారు. వాటి శాంపిల్స్ లో 67 సాంపుల్స్ నిర్ధారణయ్యాయి. మిగిలిన 8మంది మృతులకు సరిపోయే ఆధారాలు ఇంకా దొరకలేదన్నారు. సంఘటన స్థలంలో లభ్యమైన అవశేషాలతో వీరి డీఎన్ఏ నమూనాలు ఏవీ సరితూగలేదని కుటుంబ సభ్యులకు తెలిపినట్లు ఆమె పేర్కొన్నారు. ఆచూకీ లభించని మృతులుగా పరిగణనలోకి తీసుకొని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నట్లు తెలిపారు. తదుపరి ప్రభుత్వ ఆదేశాలు మేరకు నిర్ణయం తీసుకోనున్నట్లు ప్రావీణ్య వెల్లడించారు. గాలింపు చర్యలు ఆపబోమని, కొనసాగతాయని కుటుంబసభ్యులకు వివరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ వారికీ తాత్కాలిక పరిహారంగా సంబంధిత కుటుంబాలకు, వారి స్వస్థలానికి వెళ్ళడానికి సదరు పరిశ్రమను ఒప్పించి రూ.15లక్షల చొప్పున మృతుల కుటుంబాలకు అందజేశారు. రవాణా ఖర్చులను అదనంగా సమాకూర్చినట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు.

# ఉగ్రవాదిని పౌరుడిగా సమర్థించబోయి బుక్కయిన పాక్ మంత్రి



**కరాచి,జూలై 9:** పాకిస్థాన్ మాజీ విదేశాంగ మంత్రి హీనా రబ్బానీ ఖర్ ఒక అంతర్జాతీయ టీవీ ఛానెల్ ఇంటర్వ్యూలో అడ్డంగా బుక్కయ్యారు. ఒక అంతర్జాతీయ ఉగ్రవాదిని సాధారణ పౌరుడిగా చిత్రీకరించే ప్రయత్నం చేయగా, సదరు జర్నలిస్ట్ ఆధారాలతో సహా ఆమె వాదనను తోసిపుచ్చడంతో ఆమెకు తీవ్ర ఇబ్బందికర పరిస్థితి ఎదురైంది. అల్ జజీరా ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ ఘటన చోటుచేసుకుంది. భారత్ చేపట్టిన ఆపరేషన్‌లో మరణించిన ఉగ్రవాదుల అంత్యక్రియలకు అంతర్జాతీయ ఉగ్రవాదిగా అమెరికా ప్రకటించిన హాఫీజ్ అబ్దుల్ రవూఫ్ హాజరయ్యాడు. ఈ విషయంపై హీనా మాట్లాడుతూ, "మీరు ఉగ్రవాది అని చెబుతున్న వ్యక్తి అతను కాదు. పాకిస్థాన్‌లో లక్షల మంది అబ్దుల్ రవూఫ్‌లు ఉంటారు" అని సమర్థించుకున్నారు. హీనావాదనపై వెంటనే స్పందించిన జర్నలిస్ట్ ఆమెను అక్కడికక్కడే ఇరుకునపెట్టారు. అంత్యక్రియల్లో కనిపించిన వ్యక్తికి ఒక రాజకీయ పార్టీతో సంబంధం ఉందని, అతని జాతీయ గుర్తింపు కార్డు (నేషనల్ ఐడీ) నంబర్‌ను కూడా పాక్ వర్గాలు విడుదల చేశాయని గుర్తుచేశారు. ఆ ఐడీ నంబర్, అమెరికా ఉగ్రవాదుల జాబితాలో పేర్కొన్న అబ్దుల్ రవూఫ్ ఐడీ నంబర్ ఒకటేనని జర్నలిస్ట్ స్పష్టం చేయడంతో హీనా ఖంగుతిన్నారు. ఈ అనూహ్య పరిణామంతో అవాక్కయిన హీనా రబ్బానీ, సర్దిచెప్పుకునే ప్రయత్నం చేశారు. పాక్ సైన్యానికి చెందిన ఐఎస్‌పీఆర్ కూడా ఆ ఫొటోలోని వ్యక్తి ఉగ్రవాది కాదని, అతను ఒక రాజకీయ నేత అని చెప్పిందని ఆమె వాదించారు. అయినప్పటికీ, రెండు ఐడీ నంబర్లు ఒకటేనన్న తిరుగులేని ఆధారాలతో ఆమె వాదన నిలవలేదు.

# ఏపికి మేలు చేసేలా వ్యవహరించిన కెసిఆర్ సర్కార్

## రాయలసీమ లిఫ్ట్ టెండర్లకు పరోక్షంగా సహకరించారు

## పదేళ్లలో కీలక ప్రాజెక్టులు పూర్తి చేయడంలో ఘోరంగా విఫలం

## ప్రజా భవన్‌లో నీటిపారుదల ప్రాజెక్టులపై ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూలై9:** గత పదేళ్ల పాలనలో కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని, ఇది ఆంధ్రప్రదేశ్‌కు మేలు చేసేందుకు జరిగిన కుట్ర అని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. గత ప్రభుత్వం కీలక ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేయడం వల్లే రాష్ట్రం తన హక్కులను కోల్పోయిందని ఆయన విమర్శించారు. బుధవారం ప్రజాభవన్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర ప్రజాప్రతినిధుల సమక్షంలో నీటిపారుదల ప్రాజెక్టులపై ఆయన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. "ఉమ్మడి రాష్ట్రంలో ప్రారంభించిన ఎస్ఎల్‌బీసీ, కల్వకుర్తి, నెట్టెంపాడు వంటి ప్రాజెక్టులను గత పదేళ్లలో పూర్తి చేసి ఉంటే, కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయబద్ధమైన వాటా దక్కేది. కానీ, గత ప్రభుత్వం వాటిని పూర్తి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించింది" అని అన్నారు. అంతేకాకుండా, 2016లో కృష్ణా జలాల్లో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు చాలని అపెక్స్ కౌన్సిల్‌కు గత ప్రభుత్వం లిఖితపూర్వకంగా తెలిపిందని ఆయన గుర్తు చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని భారీగా పెంచుకుంటున్నా, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ చేపట్టినా గత ప్రభుత్వం అడ్డుకోలేక పోయిందని ఉత్తమ్ ఆరోపించారు. "రాయలసీమ లిఫ్ట్ టెండర్ల ప్రక్రియ పూర్తయ్యే వరకు అపెక్స్ కౌన్సిల్ సమావేశాన్ని కుట్రపూరితంగా వాయిదా వేశారు. దీనివల్ల ఏపీకి మేలు జరిగింది. ఈ ప్రాజెక్టు పూర్తయితే నాగార్జునసాగర్ ఆయకట్టు ఎడారిగా మారే ప్రమాదం ఉంది" అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 2019కి ముందే పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసి ఉంటే రాష్ట్రానికి ఎంతో మేలు జరిగేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

# క్యాంటీన్ ఆపరేటర్‌పైచేయిచేసుకున్న శివసేన ఎమ్మెల్యే

**ముంబై, జూలై 9:** మహారాష్ట్రలో షిండే వర్గానికి చెందిన శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ క్యాంటీన్ ఆపరేటర్‌పై చేయి చేసుకున్నాడు. అతనికి ఇచ్చిన పప్పు క్వాలిటీ లేకపోవడంతో ఆవేశానికి లోనయ్యాడు. ఎమ్మెల్యే గైక్వాడ్ విసిరిన పంచ్‌లకు క్యాంటీన్ ఆపరేటర్ కింద పడిపోయాడు. చర్చ్‌గేట్ వద్ద ఉన్న ఆకాశవాణి ఎమ్మెల్యే క్యాంటీన్‌లో ఈ ఘటన జరిగింది. ఆ ఘటనకు చెందిన వీడియో వైరల్ అవుతున్నది. తన చర్య పట్ల క్షమాపణ చెప్పేది లేదని, ఇది శివ సేన స్టయిల్ అంటూ ఆ ఎమ్మెల్యే అన్నట్లు తెలుస్తోంది. బుల్దానా నియోజకవర్గానికి చెందిన సంజయ్ గైక్వాడ్ దాల్ ఆర్డర్ చేశారు. ఆర్డర్ వచ్చిన తర్వాత తినే టైంలో ఆ పప్పు పులిసినట్లు గుర్తించారు. దీంతో ఆగ్రహానికి గురైన ఆ ఎమ్మెల్యే ఆ ఆవేశంలోనే క్యాంటీన్ కౌంటర్ వద్దకు వెళ్లాడు. ఈ పప్పును ఎవరు తయారు చేశారని నిలదీశాడు. ఆ పప్పు వాసన చూడాలని అందర్నీ పిలిచాడు. కొంత పప్పు




తిన్నానని, అది కడుపులోకి వెళ్లగానే కడుపు వికారంగా మారిందన్నారు. దాల్‌ను ఎవరు సర్వ్‌చేశారు. దీన్ని ప్యాక్ చేసి ఫుడ్ డిపార్ట్‌మెంట్‌కు పంపండి అంటూ ఎమ్మెల్యే ఆగ్రహించాడు. ఎమ్మెల్యేకే ఇలాంటి పప్పు పెడుతున్నారంటే సాధారణ కస్టమర్ల పరిస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు. గొడవ జరుగుతున్న సమయంలో క్యాంటీన్ ఆపరేటర్ అక్కడ లేరు. మళ్లీ రిసెప్షన్ వద్దకు వెళ్లాడు ఎమ్మెల్యే. నడుం చుట్టు టవల్ కట్టుకుని, బినియన్ మీదే వచ్చిన అతను సిబ్బందిపై ఊగిపోయాడు. కాసేపటికి క్యాంటీన్ ఆపరేటర్ అక్కడకు వచ్చాడు. అతని పప్పు ఇచ్చి స్మెల్ చూడమన్నాడు. ఇంతలోనే అతని ముఖంపై ఎమ్మెల్యే పంచ్ విసిరాడు. అదే ఊపులో మళ్లీ రెండు పంచ్‌లు ఇచ్చాడు. దీంతో ఆ క్యాంటీన్ ఆపరేటర్ కింద పడిపోయాడు. ఎమ్మెల్యేను మాత్రమే కాదు, తానో యోధుడినని చెప్పాడు. ఎన్ని సార్లు చెప్పినా విననివారికి.. బాబాసాహెబ్ థాకరే బాషలో చెప్పాల్సి వచ్చిందన్నారు. జూడో, జిమ్నాస్టిక్స్, కరాటే, రెజ్లింగ్‌లో చాంపియన్‌ను అని, తానేమీ గాంధేయవాదిని కాదన్నారు. తన చర్య పట్ల తానేమీ చింతించడంలేదన్నారు. ఏమీ తప్పు చేయలేదని, అసెంబ్లీలోనూ ఈ అంశాన్ని లేవనెత్తనున్నట్లు ఎమ్మెల్యే గైక్వాడ్ తెలిపారు.

# చైనా బెదరింపులకు లొంగని తైవాన్: పదిరోజులపాటు లైవ్‌ఫైర్ విన్యాసాలు

**బ్యాంకాక్, జూలై 9:** చైనా నుంచి తీవ్ర హెచ్చరికలు, కవ్వింపు చర్యలు పెరుగుతున్న వేళ, తైవాన్ తన చరిత్రలోనే అతిపెద్ద సైనిక విన్యాసాలను ప్రారంభించింది. చైనా తమపై దాడి చేస్తే ఎలా ఎదుర్కోవాలనే దానిపై 'హాన్ కువాంగ్' పేరుతో 10 రోజుల పాటు ఈ లైవ్‌ఫైర్ విన్యాసాలను నిర్వహిస్తోంది. ఈరోజు ఈ డ్రిల్స్ ప్రారంభం కాగా, తైవాన్‌ను తమ దేశంలో విలీనం చేసుకోవడం అనివార్యమని చైనా అంతకు ఒకరోజు ముందే గట్టిగా హెచ్చరించడం ఉద్రిక్తతలను మరింత పెంచింది. ఈ విన్యాసాలలో భాగంగా, చైనా మొదట తమ కమ్యూనికేషన్ వ్యవస్థలపై దాడి చేయవచ్చని అంచనా వేస్తున్న తైవాన్, అలాంటి పరిస్థితుల్లో సైన్యం ఎలా స్పందించాలనే దానిపై ప్రధానంగా దృష్టి సారించింది. సైన్యం, నౌకాదళం, వాయుసేనతో పాటు రికార్డు స్థాయిలో 22 వేలమంది రిజర్విస్టులు ఈ విన్యాసాలలో పాల్గొంటున్నారు. ఉక్రెయిన్ యుద్ధం నుంచి నేర్చుకున్న పాఠాలతో వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఈ డ్రిల్స్ నిర్వహిస్తున్నామని తైవాన్ రక్షణ శాఖ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఈ విన్యాసాల్లో భాగంగా, అమెరికా నుంచి కొనుగోలు చేసిన శక్తిమంతమైన 'హిమార్స్' రాకెట్ సిస్టమ్స్‌తో పాటు, దేశీయంగా అభివృద్ధి చేసిన 'స్కై సోర్డ్' క్షిపణులను తైవాన్ తొలిసారిగా ప్రయోగించనుంది. చైనా తీరానికి కేవలం 160 కిలోమీటర్ల దూరంలో ఉన్న తమ ద్వీపంలోని ఓడరేవులను, కీలక ప్రాంతాలను ఎలా కాపాడుకోవాలనే దానిపై కూడా సైన్యం రిహార్సల్స్ చేస్తోంది. మరోవైపు, తైవాన్ చర్యలపై చైనా తీవ్రంగా స్పందించింది. హాన్ కువాంగ్ విన్యాసాలు కేవలం బూటకపు ప్రదర్శనలు. తైవాన్ ప్రజలను రెచ్చగొట్టి, తమ స్వార్థ రాజకీయాల కోసం అధికార డీపీపీ పార్టీ ఆడుతున్న నాటకం ఇది అని చైనా రక్షణ మంత్రిత్వ శాఖ



అధికార ప్రతినిధి కల్నల్ జియాంగ్ బింగ్ ఆరోపించారు. తైవాన్ ఎలాంటి ఆయుధాలు ప్రయోగించినా, తమతో విలీనాన్ని అడ్డుకోలేదని ఆయన స్పష్టం చేశారు. ఈ విన్యాసాలకు ముందు కూడా చైనా తమ గగనతల, సముద్ర జలాల వద్ద కవ్వింపు చర్యలకు పాల్పడిందని తైవాన్ రక్షణ మంత్రిత్వ శాఖ ఆరోపించింది.

# మసిపూసి మారేడు కాయ చేస్తే నిజాలు దాగవు

## స్పీకర్,చైర్మన్‌కు ప్రివిలేజ్ మోషన్ ఇస్తాం: హారీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూలై9:** మసి పూసి మారేడు కాయ చేస్తే నిజాలు దాగవని.. మేడిగడ్డను పడావు పెట్టి నీళ్లను కిందకు వదిలి రేవంత్‌రెడ్డి చోద్యం చూస్తున్నాడని బిఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు మండి పడ్డారు. అధికారంలోకి వచ్చి 20 నెలలు అయ్యిందని.. మేడిగడ్డను రిపేర్ చేయాలని ఎన్డీఎస్ఏ చెప్పినా, ఎల్‌అండ్‌టీ రిపేర్ చేయడానికి సిద్ధపడినా ఎందుకు మరమ్మతులు చేయడం లేదన్నారు. బుధవారం సాయంత్రం ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అధికార భవన్‌లో అధికారికంగా నిర్వహించిన సమావేశానికి కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులను, పార్టీ ఫిరాయించిన ప్రజా ప్రతినిధులను మాత్రమే ఆహ్వానించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనన్నారు. ఇరిగేషన్‌పై చర్చకు రా అంటూ రంకెలు వేసే రేవంత్ రెడ్డి.. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఎందుకు పిలవలేదు ప్రశ్నించారు. నీ సవాల్‌లో నిజాయితీ ఉంటే ఎందుకు ప్రజా భవన్‌కు ఆహ్వానించలేదని.. ఇది ఎమ్మెల్యేల ప్రివిలేజ్‌కు భంగం కల్పించడమేనని.. దీనిపై బీఆర్ఎస్ పార్టీ శాసనసభ స్పీకర్, శాసన మండలి చైర్మన్ ప్రివిలేజ్ మోషన్ ఇస్తుందన్నారు. అప్పుడు ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును పడావు పెట్టారని.. ఇప్పుడు మేడిగడ్డను పండబెడుతున్నరని మండిపడ్డారు. రైతు ప్రయోజనాల కంటే మీకు రాజకీయ ప్రయోజనాలే ఎక్కువా? అంటూ ప్రశ్నించారు. తెలంగాణ ప్రయోజనాల కంటే ఆంధ్రాకు నీళ్లు తరలించడంపైనే దృష్టి పెట్టారని.. మేడిగడ్డ బ్యారేజీ మీది నుంచి వాహనాలు అనుమతించాలని ఎన్డీఎస్ఏ నీకు చెప్పిందా? అని ప్రశ్నించారు. కూలిందని చెప్పుకుంటూనే ఎందుకు రాకపోకలు అనుమతిస్తున్నారని.. ఏ నిపుణుల కమిటీ చెప్పంది రేవంత్ రెడ్డి? అసెంబ్లీకి నిపుణులను పిలవడం కాదు, నీ జూబ్లీ హిల్స్ ప్యాలెస్‌కు నిపుణులను పిలుచుకొని ముందు ముందు.. తర్వాత సుద్దులు చెబుదువు గాని అంటూ మండిపడ్డారు. జూరాల జలాశయం నికర నిల్వ సామర్థ్యం 7 టీఎంసీలు మాత్రమేనన్నారు. ఇప్పటికే బీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, ఉమ్మడి మహబూబ్‌నగర్‌లోని తదితర పట్టణాల తాగు నీటి అవసరాలు ఉన్నాయన్నారు. అదనంగా రోజుకు 2టీఎంసీలు ఎత్తిపోసే పాలమూరు ప్రాజెక్టు భారం మోపడం సాధ్యమవుతుందా? పాలమూరు బిడ్డను అని చెప్పుకునే నీకు ఆ మాత్రం తెల్వదా రేవంత్ రెడ్డి అంటూ మండిపడ్డారు. కృష్ణా జలాల్లో 299:512 వాటాకు రాష్ట్రం ఏర్పడక ముందే ఒప్పుకొని మరణ శాసనం రాసిందే కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఆనాటి కాంగ్రెస్ చేసిన తప్పుకు తెలంగాణ ఇప్పటికీ శిక్ష అనుభవిస్తున్నదని.. సెక్షన్ 3 సాధించింది కేసీఆర్ అని గుర్తు చేశారు. ట్రిబ్యునల్ ముందు 573 టీఎంసీలకు అఫిడవిట్ ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వమని.. అబద్దాలను అందంగా చెప్పే రేవంత్ రెడ్డి.. ఎవర్ని కొరడా దెబ్బలు కొట్టాలె? ద్రోహం చేసింది ఎవరు.. కొరడా దెబ్బలు తినాల్సింది ఎవరు? అని ప్రశ్నించారు. 50 ఏండ్లు తెలంగాణ నీటి హక్కులను కాలరాసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కొరడా దెబ్బలు కొట్టాలె.. గోదావరి, కృష్ణా నదుల్లో తెలంగాణ వాటాను ఆంధ్రాకు అప్పజెప్పిన కాంగ్రెస్ నాయకులను కొరడా దెబ్బలు కొట్టాలె అన్నారు.

# నేడు కెసిఆర్ మళ్లీ ఆసుపత్రికి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూలై9:** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మరోసారి యశోద ఆసుపత్రికి వెళ్లనున్నారు. గురువారం ఉదయం ఆయన సోమాజిగూడ లోని యశోద ఆసుపత్రికి వెళ్లనున్నారు. వైద్యుల సూచన మేరకే ఆయన ఆసుపత్రికి వెళ్లనున్నట్లు కేసీఆర్ కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ వైద్య పరీక్షల అనంతరం మాజీ సీఎం కేసీఆర్ ఎర్రవల్లిలోని తన ఫామ్‌హౌస్‌కు వెళ్లే అవకాశముందని వారు వెల్లడించారు. అయితే గత ఐదు రోజులుగా కేసీఆర్ నందినగర్‌లోని తన నివాసంలోనే విశ్రాంతి తీసుకుంటున్న సంగతి తెలిసిందే.

# ఉపఎన్నికలో కాంగ్రెస్ డిపాజిట్లు కోల్పోయేలా బుద్ధి చెప్పాలి: హారీశ్‌రావు పిలుపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూలై9:** జూబ్లీహిల్స్ బై ఎలక్షన్‌లో కాంగ్రెస్ డిపాజిట్లు కోల్పోయేలా బుద్ధి చెప్పాలని బిఆర్ఎస్ సీనియర్ నేత,మాజీ మంత్రి హరీశ్‌రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ మైనారిటీ విభాగం సమావేశానికి మాజీ మంత్రులు హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీ, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, మాజీ ఎమ్మెల్యే పి.విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు ఫారూఖ్ హుసేన్, సలీం, బీఆర్ఎస్ మైనారిటీ నేత సొహాయిల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. కేసీఆర్ ముఖ్య మంత్రిగా ప్రమాణస్వీకారం చేసినప్పుడు ఆయనతో పాటు ప్రమాణస్వీకారం చేసిన మరొక మంత్రి మహమూద్ అలీ.. కేసీఆర్ మైనారిటీలకు ఇచ్చిన గౌరవం అది అని అన్నారు. మైనార్టీలు మంత్రిగా ఉంటే మైనార్టీ పోర్ట్‌ఫోలియో ఏదో ఇచ్చి చేతులు దులుపుకుంటారు.. కానీ కేసీఆర్ మైనార్టీ మంత్రికి ప్రాధాన్యత ఉన్న శాఖలను ఇచ్చి గౌరవించుకున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి వచ్చేది. కానీ కాంగ్రెస్ మోసపూరిత హామీలు ఇచ్చి మోసం చేసినందుకు బుద్ధి చెప్పాలని హరీశ్‌రావు పిలుపునిచ్చారు. హైడ్రా, మూసీ పేర్లతో ముస్లిం సోదరుల ఇళ్లను రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూల్చిందని తెలిపారు. కూల్చిన ఇండ్లకు కనీసం నష్టపరిహారం కూడా చెల్లించలేదని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి కొత్తగా ఇళ్లను ఇవ్వలేదు కానీ ఉన్న ఇళ్లను కూలగొ ట్టాడని విమర్శించారు. నేను బీజేపీ స్కూల్లో చదువుకు న్నాను, కాంగ్రెస్‌లో ఉద్యోగం చేస్తున్నానని రేవంత్ రెడ్డి స్వయంగా చెబుతాడని హరీశ్‌రావు గుర్తుచేశారు. పొద్దుతిరు గుడు పువ్వులాగా రేవంత్ రెడ్డి బీజేపీ చుట్టూ తిరుగుతుం టాడని అన్నారు. బీజేపీలో చదువుకున్నానని స్వయంగా చెప్పే ముఖ్యమంత్రిని మైనార్టీలు ఎలా నమ్మాలని ప్రశ్నిం చారు. అందరం కలిసి పనిచేసి జూబ్లీహిల్స్ లో బీఆర్ఎస్ ఘనవిజయం సాధించడానికి కృషి చేయాలని కోరారు.

# నటి ఆలియాభట్ మాజీ కార్యదర్శి అరెస్టు

## ముంబయి పోలీసుల ఇంటరాగేషన్ షురూ

**ముంబయి, జూలై 9:** బాలివుడ్‌నటి ఆలియాభట్ మాజీ కార్యదర్శి వేదికా ప్రకాశ్‌శెట్టిని ముంబయి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 76 లక్షలమేర ఆమె ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారన్న అభియోగాలు ఎదుర్కొంటున్న ఆమెను బెంగళూరులో అదుపులోనికి తీసుకున్న ముంబయి పోలీసులు ఇంటరాగేషన్‌కు తీసుకువచ్చారు. ఆలియాభట్ నిర్మాణసంస్థ ఎటర్నల్ సన్‌షైన్‌ప్రొడక్షన్ ప్రైవేట్‌లిమిటెడ్‌కు సంబంధించి తన అధికారాన్ని దుర్వినియోగంచేసారని ఆమెపై కేసు నమోదయింది.

# అటల్‌సేతునుంచి దూకి ఆత్మహత్యచేసుకున్న డాక్టర్

**ముంబై,జూలై 9:** ప్రముఖ హాస్పిటల్‌లో డాక్టర్‌గా పని చేస్తున్న వ్యక్తి భోజనం కోసం ఇంటికి వస్తున్నట్లు తల్లికి ఫోన్ చేశాడు. కారులో బయలుదేరిన అతడు ఆ తర్వాత వంతెనపై నుంచి నీటిలోకి దూకాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఈ సంఘటన జరిగింది. 32 ఏళ్ల డాక్టర్ ఓంకార్ జేజే హాస్పిటల్‌లో పనిచేస్తున్నాడు. జూలై 7న రాత్రి వేళ హాస్పిటల్ నుంచి కారులో బయలుదేరాడు. తల్లికి ఫోన్ చేశాడు. ఇంటికి వస్తున్నానని భోజనం చేస్తానని చెప్పాడు. అయితే ఆ రాత్రి 9.40 గంటల సమయంలో ముంబై, నవీ ముంబైను కలిపే ముంబై ట్రాన్స్ హార్బర్ లింక్ అయిన అటల్ సేతు బ్రిడ్జిపై కారు ఆపాడు. ఆ తర్వాత వంతెన పైనుంచి నీటిలోకి దూకాడు. కాగా, గమనించిన అక్కడున్న వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు అక్కడకు చేరుకున్నారు. వంతెనపై ఆగి ఉన్న కారు, అందులో ఐఫోన్ ఉండటాన్ని గమనించారు. కారు నంబర్ ద్వారా ఆ వ్యక్తిని జేజే హాస్పిటల్‌లో పని చేస్తున్న డాక్టర్ ఓంకార్‌గా గుర్తించారు.

# ఎరువుల కృతిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు: తుమ్మల హెచ్చరిక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూలై9:** కేంద్రం ప్రకటించిన విధంగా యూరియా సరఫరా జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం తదనుగుణంగా జిల్లాల వారీ ప్రణాళిక చేసుకుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మన రాష్ట్రానికి కేటాయించిన దిగుమతి యూరియా సరఫరా జరగకపోవడం మూలంగా దేశీయంగా ఉత్పత్తిని కోరామన్నారు. తదనుగుణంగా రాష్ట్రంలో ఉన్న రామగుండం ఎరువుల కంపెనీ నుంచి కేటాయింపులను 30 వేల నుండి 60వేల టన్నులకు పెంచాల్సిందిగా విజ్ఞప్తి చేశామన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం రైతుల అవసరాల మేరకు నిల్వలున్నాయని, చాలా పంటలు ఆరంభదశలో ఉండటంతో ప్రస్తుతం యూరియా అవసరమున్న లేకపోయిన రైతులు కొనుగోలు చేస్తున్నారని, రానున్న రోజుల్లో కేంద్రం నుండి ఆగస్టు మాసానికి కూడా సరిపడా ఎరువులు త్వరలోనే రాష్ట్రానికి అందుతాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా జిల్లాలవారీ యూరియా లభ్యత రోజువారీ కొనుగోళ్ల వివరాలను అధికారులు మంత్రికి వివరించగా జిల్లాల వారీ సాగు విస్తీర్ణాలు, కేంద్రం నుండి సరఫరా అవుతున్న పరిమాణాలను బట్టి జిల్లాల వారీ ప్రణాళిక చేసుకోవల్సిందిగా సూచించారు.

# డంకీ రూట్‌లపై దృష్టి పెట్టిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్

**న్యూఢిల్లీ, జూలై 9:** అక్రమంగా అమెరికాకు వెళుతున్న భారతీయులను ఆ దేశం వెనక్కి పంపిస్తున్న విషయం తెలిసిందే. భారతీయులు అక్రమంగా ఇతర దేశాలకు వెళ్లడం మానుకోవాలని కేంద్ర ప్రభుత్వం సూచిస్తున్నప్పటికీ విదేశాలలో స్థిరపడాలనే ఆలోచనతో కొందరు ప్రమాదకరమైన డంకీ మార్గాల్లో వెళ్లడానికి ప్రయత్నిస్తున్నారు. ఇటీవల అమెరికా ప్రభుత్వం బహిష్కరించిన పలువురు భారతీయుల నుంచి వివరాలు సేకరించిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ డంకీ రూట్‌లకు సంబంధించిన కేసులపై దృష్టి పెట్టింది. ఇందులోభాగంగా యూఎస్‌కు డంకీ రూట్‌లలో వెళ్లి డిపోర్టేషన్‌లో తిరిగి వచ్చిన వారి నుంచి సేకరించిన వివరాల ఆధారంగా ఇడి అధికారులు పంజాబ్, హర్యానాలోని 17 విదేశీ ఏజెంట్ సంస్థలపై దాడులు చేశారు. ఈ కేసులు అధికంగా ఉన్న పంజాబ్, హర్యానాలోని 11 ప్రదేశాల్లో ఇడి సోదాలు నిర్వహిస్తున్నట్లు స్థానిక పోలీసులు పేర్కొన్నారు. విదేశాలకు వెళ్లాలనుకునే వ్యక్తులను చట్టపరమైన మార్గంలో పంపుతామని నమ్మించి ఒక్కొక్కరి నుంచి ఏజెంట్లు దాదాపు రూ.50 లక్షలు వసూలు చేస్తున్నట్లు దర్యాప్తులో గుర్తించామని అధికారులు తెలిపారు. వారు సగం దూరం వెళ్లిన తర్వాత మరింత డబ్బు ఇవ్వాలని, లేదంటే చంపేస్తామని వారి కుటుంబాలను బెదిరిస్తున్నారన్నారు. దీంతో పలువురు ఏజెంట్లపై మనీ లాండరింగ్ కేసులు నమోదు చేశామన్నారు.

# కాంగ్రెస్ పెద్దలను కలవకుండానే ఢిల్లీ నుంచి తిరిగి వచ్చిన సిఎం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జూలై9:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన రెండు రోజుల ఢిల్లీ పర్యటనను ముగించుకుని హైదరాబాద్‌కు బుధవారం తిరిగి వచ్చారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై కేంద్ర మంత్రులతో చర్చించేందుకు సోమవారం ఆయన దేశ రాజధానికి వెళ్లారు. ఈ పర్యటనలో ఆయన పూర్తిగా పాలనాపరమైన అంశాలపైనే దృష్టి సారించడం గమనార్హం. పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి పలువురు కేంద్ర మంత్రులతో సమావేశమయ్యారు. కేంద్ర క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో భేటీ అయి, తెలంగాణలో క్రీడా విశ్వవిద్యాలయం ఏర్పాటుకు సహకరించాలని కోరారు. రాబోయే ఖేలో ఇండియా క్రీడలను, 2036 ఒలింపిక్స్‌లోని కొన్ని ఈవెంట్లను రాష్ట్రంలో నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, పీయూష్ గోయల్‌తో సమావేశమై రాష్ట్రానికి యూరియా సరఫరా, జహీరాబాద్ స్మార్ట్ సిటీకి నిధులు, వరంగల్ విమానాశ్రయం అభివృద్ధి, పారిశ్రామిక కారిడార్లకు ఆర్థిక చేయూత వంటి అంశాలపై చర్చించారు.

ఈ పర్యటనలో రాజకీయాలతో పాటు క్రీడా, సినీ రంగ ప్రముఖులతోనూ సీఎం సమావేశమయ్యారు. టీమిండియా మాజీ కెప్టెన్ కపిల్ దేవ్‌తో భేటీ కాగా, తెలంగాణలో క్రీడాభివృద్ధికి తన పూర్తి సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రముఖ బాలీవుడ్ నటుడు అజయ్ దేవగన్ కూడా సీఎంను కలిసి రాష్ట్రంలో ఫిల్మ్ స్టూడియో నిర్మాణానికి ఆసక్తి చూపారు. అయితే, ఈ పర్యటనలో రేవంత్ రెడ్డి ఏఐసీసీ పెద్దలతో ఎవరితోనూ భేటీ కాకుండానే తిరిగి రావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# తెలంగాణ బార్ కౌన్సిల్ కీలక నిర్ణయాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జూలై9:** తెలంగాణ బార్ కౌన్సిల్ కీలక నిర్ణయాలు తీసుకుంది. న్యాయవాదుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని బార్ కౌన్సిల్ పలు నిర్ణయాలు తీసుకున్నట్లు బార్ కౌన్సిల్ చైర్మన్ ఎ.నరసింహా రెడ్డి బుధవారం వెల్లడించారు. ఒకవేళ న్యాయవాదులు మృతి చెందితే.. వారి కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం అందిస్తామని చెప్పారు. అలాగే న్యాయవాదులకు వచ్చే ఆరోగ్య భీమాను రూ.5 లక్షలకు పెంచినట్లు తెలిపారు. ప్రభుత్వం గతంలో న్యాయవాదులకు హామీ ఇచ్చిన రూ.100 కోట్లు వెంటనే చెల్లించాలని బార్ కౌన్సిల్ చైర్మన్ నరసింహా రెడ్డి డిమాండ్ చేశారు. న్యాయవాదుల సంక్షేమం కోసం ప్రభుత్వం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా 35 సంవత్సరాల పైబడిన ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాదులందరికీ అడ్వకేట్ వెల్ఫేర్ అసోసియేషన్‌లో చోటు కల్పిస్తామని ఈ సందర్భంగా నరసింహారెడ్డి తెలిపారు. అక్టోబర్ 6వ తేదీ నుంచి బార్ కౌన్సిల్ కొత్త నిర్ణయాలు అమల్లోకి వస్తాయని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ సునీల్ గౌడ్, బార్ కౌన్సిల్ జాతీయ సభ్యులు విష్ణు వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL -II**
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad
**OA No. 313 OF 2025**
**BETWEEN:**
M/s. YES Bank Ltd. ....Applicant
Vs
Mr.Kallem Bhoomanna & Anr. ....Defendants
**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**
To,
1. **Mr.Kallem Bhoomanna S/o. Mr.Gangaram,** H.No.1-83, Chittapur, Balkonda Mandal, Damandal, Near Hanuman Temple, Chittapur, Nizamabad, Telangana-503217.
2. **Mrs.Kallem Padma, D/o.Mr.Dyavashetty Laxman,** H.No.1-83, Chittapur, Balkonda Mandal, Damandal, Near Hanuman Temple, Chittapur, Nizamabad, Telangana 503217.
....DEFENDANTS
Please take the summons in the above **O.A.No. 313 of 2025** filed by the Applicant for Recovery of **Rs. 58,50,429.66 (Rupees Fifty Eight Lakhs Fifty Thousand Four Hundred Twenty Nine and Sixty Six Paisa Only)** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA"** Telugu Newspaper and posted the matter on 13/08/2025.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under; (i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted; (ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application; (iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties; (iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal; (v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **13/08/2025 at 10.30 a.m.** at **Debts Recovery Tribunal - II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad - 500001,** in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take Notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this **7th day of July, 2025.**
**(By order of the Tribunal)**
**Sd/- Registrar**
**Debts Recovery Tribunal-II, Hyderabad**

# తెర

# మళ్లీ చుక్కెదురు



పూజాహెగ్డేతో బ్యాడ్ టైమ్‌కు మళ్లీ చుక్కెదురైంది. బంతాడేసుకుంటోంది. మొన్నటి వరకు బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో సిల్వర్ స్క్రీన్ పై రచ్చ చేసిన బ్యూటీ... ఇప్పుడు కొత్తగా అవకాశాలు రావడం లేదు. రజనీకాంత్ కూలీలో స్పెషల్ సాంగ్ చేస్తున్న పూజా హెగ్డే, విజయ్ మూవీ ఖిజన నాయగన్ఖి లోనూ, లారెన్స్ ఖికాంచన 4ఖిలో పూజా హెగ్డే నటిస్తోంది. బాలీవుడ్‌లో మెరుపులు మెరిపిస్తున్నా... కోలీవుడ్‌లో మాత్రం ఆమె అవకాశాలను వేరొకరు చేజిక్కించుకుంటున్నారు. తెలుగులో పూజా హెగ్డే ఛాన్స్ లను శ్రీలీల కొట్టేస్తే... మరో చోట ప్రేమలు బ్యూటీ మమిత చేజిక్కించుకోవడం సెన్సేషన్‌గా మారింది. తాజాగా స్టార్ హీరో మూవీ నుంచి పూజాను తప్పించి మరో బ్యూటీని తీసుకోవడం వైరల్‌గా మారింది. కుబేర విడుదల తర్వాత హీరో ధనుష్ వరుస ప్రాజెక్టులను లైన్లో పెడుతున్నాడు. అక్టోబర్‌లో ఇడ్లీ కఢ్డై రిలీజ్‌కు సిద్ధం అవుతుండగా, మరో భారీ పీరియడ్ డ్రామాకు కూడా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చాడు. ఈ సినిమాలో హీరోయిన్ ఎవరన్న గుసగుసలు మొన్నటి వరకు ఫ్యాన్స్‌లో క్యూరియాసిటీని పెంచాయి.

మొదట పూజా హెగ్డే పేరు బలంగా వినిపించి, అందరూ ఫైనల్ అనుకున్నారు. కానీ, ఇప్పుడు ఊహించని ట్విస్ట్‌తో మరో బ్యూటీ ఎంట్రీ ఇచ్చింది. ఆ ముద్దుగుమ్మనే మమితా బైజు. ఈ ప్రాజెక్ట్‌తో పాటు మరో నాలుగైదు సినిమాలతో బిజీగా మారిందీ బ్యూటీ.

ప్రేమలు సినిమాతో సౌత్ ఇండియాను అట్రాక్ట్ చేసిన మమితా, ఇప్పుడు ఈ భారీ అవకాశంతో మరో మెట్టు ఎక్కబోతోంది. ధనుష్‌తో జోడీ కడుతూ తన పాపులారిటీని మరింత పెంచుకోబోతోంది. ఈ వారంలో సినిమా పూజా కార్యక్రమంతో ఘనంగా షురూ కాబోతోంది. ఈ ఏడాది చివర్లో షూటింగ్ పూర్తి చేసి, 2026 ప్రారంభంలో రిలీజ్ చేయాలని మేకర్స్ భావిస్తున్నారట. ఈ చిత్రాన్నిరాయన్స్ డైరెక్టర్ విఘ్నేష్ రాజా తెరకెక్కిస్తున్నాడు. అభిమానులు మమితా ధనుష్ జోడీని తెరపై చూసేందుకు ఎగ్జైటెడ్‌గా ఉన్నారు. ఈ ప్రాజెక్ట్ గురించి మరిన్ని అప్డేట్స్ కోసం అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మమితా ఈ సినిమాతో తన క్రేజ్‌ను మరో స్థాయికి తీసుకెళ్తుందని అంచనా. ఇక ధనుష్ నటన, విఘ్నేష్ రాజా విజన్‌తో రాబోతున్న ఈ పీరియడ్ డ్రామా ఎలా ఉంటుందనేది చూడాలి.



# కష్టపడితేనే విజయం

సినిమా సినిమాకు డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ దూసుకెళ్తుతున్న కథానాయకుడు సుహాస్ తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ ఖిఓ భామ అయ్యో రామఖి. మలయాళంలో జో అనే చిత్రంతో అందరి హృదయాలను దోచుకున్న నటి మాళవిక మనోజ్ (జో ఫేమ్) ఈ చిత్రంతో తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధల దర్శకుడు. వీ ఆర్ట్స్ బ్యానర్‌పై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జూలై 11న చిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేట్రిలక్ రిలీజ్ కానుంది. కాగా ఈ చిత్రం ప్రీరిలీజ్ వేడుక హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు రాకింగ్ స్టార్ మంచు మనోజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ వేడుకలో మంచు మనోజ్ బిగ్ టికెట్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంచు మనోజ్ మాట్లాడుతూ సుహాస్ ఎటువంటి నేపథ్యం లేకుండా హీరోగా ఎదిగాడు. నేపోకిడ్స్ అయినా సినిమా పరిశ్రమలో కష్టపడాల్సిందే. కష్టపడితేనే విజయం. నేను ఈ విషయాన్ని ఓ నెపోకిడ్‌గా చెబుతున్నా. యూట్యూబ్ నుంచి హీరోగా ఎదిగిన సుహాస్ జర్నీ ఎంతో ఇన్‌స్పిరేషన్. తమిళంలో విజయ్‌సేతుపతిలా తెలుగులో సుహాస్ కూడా అలాంటి స్టారే.. అన్ని తరహా సినిమాలను చేస్తాడు. ఇండస్ట్రీలో సక్సెస్ కావడం కష్టమే. కాని కష్టపడితే సక్సెస్ సాధిస్తాం. ఈ సినిమా విజయం సాధించి నిర్మాతలకు, దర్శకుడికి బ్రేక్ నివ్వాలి. మంచి టీమ్‌తో రూపొందిన ఈ సినిమా బ్లాక్‌బస్టర్ హిట్ కావాలిఖి అన్నారు. హీరో సుహాస్ మాట్లాడుతూ ఈ సినిమా కోసం టీమ్ అంతా ఎంతో కష్టపడ్డారు. అందరూ ఈ సినిమా చూసిన తరువాత మాళవిక ప్రేమలో పడిపోతారు. అలీ, అనిత, పృథ్వీ లాంటి సీనియర్ ఆర్టిస్టులతో నటించడం ఎంతో హ్యాపీగా ఉంది. ప్రతి అబ్బాయి సక్సెస్‌ఫుల్ లైఫ్‌లో తల్లి, భార్యలు ఇద్దరూ ఎంతో కీలకంగా ఉంటారు. ఈ పాత్రలకు సంబంధించిన ఎమోషన్స్ ఈ చిత్రంలో అందరి హృదయాలను హత్తుకుంటాయి. అందరి సపోర్ట్‌తో మంచి సినిమాలు చేస్తున్నారు. త్వరలో నా కెరీర్‌కు సంబంధించిన మరిన్ని బిగ్‌న్యూస్ తెలియజేస్తాను అన్నారు. నిర్మాత హరీష్ నల్లా మాట్లాడుతూ స్నేహితుడు ప్రదీప్ సహకారంతో సుహాస్‌తో మా జర్నీ ప్రారంభమైంది. సుహాస్ కథ ఓకే చెప్పగానే సినిమా హిట్ అనుకున్నాను. మణికందన్ ఫోటోగ్రఫీ విజువల్స్ ఈ సినిమాలో ఎంతో రిచ్‌గా ఉంటాయి. బ్రహ్మ కడలి వేసిన సెట్స్ చూస్తుంటే నాకే ఆశ్చర్యమేసింది. ఇంత తక్కువ ఖర్చుతో ఇలాంటి సెట్స్ వేశాడా అనిపించింది. రథన్ సంగీతం ఈ సినిమాకు ఎంతో ప్లస్ అయ్యింది. ఈ సినిమాకు మాటీమ్ మల్టీటాస్క్‌లు చేశారు. దర్శకుడు మంచి టీమ్‌ను సెట్ చేసుకున్నాడు. అందువల్లే ఈ రోజు మంచి అవుట్‌పుట్ వచ్చింది. రామ్‌కు దర్శకుడిగా మంచి భవిష్యత్ ఉంటుంది. సినిమా చూశాను. కొత్త దర్శకుడిలా కాకుండా ఎంతో అనుభవం ఉన్న దర్శకుడిలా చేశాడు. ఈ చిత్రంలో సుహాస్ పర్‌ఫార్మెన్స్ మరో రేంజ్‌లో ఉంటుంది అన్నారు. దర్శకుడు రామ్ గోధల మాట్లాడుతూ ఈ సినిమాలో గెస్ట్ రోల్ చేసిన హరీశ్ శంకర్, మారుతిల సహకారం మరువలేనిది. ఈ సినిమా లైఫ్ టైమ్ మెమెరీ. ఈ సినిమా చేయడానికి కారణం సుహాస్. ఆయన కోసం ఎన్నో కథలు రాస్తాను. ఎన్నో సినిమాలు తీయలని ఉంది అని చెప్పారు.

# హైదరాబాద్ కల్చర్‌ను చూపిస్తున్నాం



'రాజు గాని సవాల్' టీజర్ రిలీజ్ అనంతరం మాట్లాడుతున్న మూవీ టీం

లెలిజాల రవీందర్, రితికా చక్రవర్తి హీరో హీరోయిన్‌లుగా నటిస్తున్న సినిమా 'రాజు గాని సవాల్'. ఈ చిత్రాన్ని లెలిజాల కమల ప్రజాపతి సమర్పణలో, ఎల్ ఆర్ ప్రొడక్షన్ బ్యానర్‌పై లెలిజాల రవీందర్ నిర్మిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా రక్షా బంధన్ పండుగ సందర్భంగా ఆగస్టు 8న శ్రీ లక్ష్మి పిక్చర్స్ ద్వారా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. సినిమా టీజర్‌ను వర్సటైల్ యాక్టర్ జగపతి బాబు రిలీజ్ చేశారు. అనంతరం ఫిల్మ్ ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ప్రముఖ నిర్మాత దామోదర ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఇది నాకు ఫ్యామిలీ ఈవెంట్ లాంటిది. బ్రదర్ సిస్టర్ సెంటిమెంట్ సినిమాలను మన ప్రేక్షకులు అద్భుతంగా ఆదరిస్తారు. ఈ సినిమా కూడా అలాంటి మంచి సక్సెస్ అందుకోవాలని కోరుకుంటున్నా.. అని అన్నారు. అతిథిగా వచ్చిన నిర్మాత సాంబశివరావు మాట్లాడుతూ 'రాజు గాని సవాల్' సినిమా ప్రేక్షకులకు సవాల్ విసరాలి అన్నారు. నటుడు రవీందర్ బొమ్మకంటి మాట్లాడుతూ ఈ చిత్రంలో నేను ఎదురుచూస్తున్న క్యారెక్టర్ దక్కింది. నెగిటివ్ షేడ్స్‌లో బాగా పర్ ఫార్మ్ చేస్తానని నమ్మకం ఉంది. నటి పద్మ మాట్లాడుతూ సినిమాలో నేను హీరోకు అక్క క్యారెక్టర్‌లో నటించాను. తెలంగాణ ఆడపడుచులు జరుపుకునే ఒక పండుగను పాట రూపంలో తెరకెక్కించారు. ప్రొడ్యూసర్ తరుణిక మాట్లాడుతూ 'రాజు గాని సవాల్' సినిమా కోసం మూవీ టీమ్ చాలా కష్టపడ్డారు. ఈ సినిమా మాస్ ఎలిమెంట్స్ తో పాటు మనసుకు హత్తుకునే సెంటిమెంట్ తో ఉంటుంది. సినిమా సక్సెస్ పై నమ్మకం ఉంది. ఈ సినిమాను మీరంతా ఆదరించాలని కోరుకుంటున్నా. హీరోయిన్ రితికా చక్రవర్తి మాట్లాడుతూ సినిమా నేటివ్ ఎలిమెంట్స్‌తో పక్కా లోకల్‌గా ఉండి ఆకట్టుకుంటుంది.

హీరో లెలిజాల రవీందర్ మాట్లాడుతూ మా మూవీ హైదరాబాద్ కల్చర్‌ను చూపిస్తూ, తెలంగాణలో ఫ్యామిలీ బాండింగ్‌ను రిఫ్లెక్ట్ చేసేలా ఉంటుంది.

ఇక్కడ బ్రదర్ సిస్టర్ మధ్యలో బాండింగ్ ఎలా ఉంటుంది, అలాగే కుటుంబంలోని బంధాలు ఎలా ఉంటాయి, స్నేహితుల మధ్య ఉన్న రిలేషన్ ఎలా ఉంటుందని చూపించాం. హైదరాబాద్‌లో జరిగే కల్చరల్ ఈవెంట్స్‌లో ఎలాంటి ఇన్సిడెంట్స్ జరుగుతాయి అనేది

### హీరో రవీందర్

సహజంగా తెరకెక్కించేందుకు లోయర్ ట్యాంక్ బండ్ లోని కవాడిగూడలో రియల్ లొకేషన్స్‌లో షూటింగ్ చేశాం. తెలంగాణ సంస్కృతి నేపథ్యంగా సాగే క్లాసిక్ మూవీ ఇది. ఎంటర్ టైన్‌మెంట్ తో పాటు మంచి ఎమోషనల్ డ్రామా ఉంటుంది. రియల్ ఫీల్ కలిగేలా కొత్త వాళ్లతో పాటు పేరున్న మా మూవీకి ఆర్టిస్టులను తీసుకున్నాం. సినిమా ఇండస్ట్రీలో ఎంతో అనుభవం ఉన్న బాపిరాజు గారు మా సినిమాను చూసి రిలీజ్ చేసేందుకు ముందుకొచ్చినందుకు ఆయనకు రుణపడి ఉంటాం. మా మూవీ కంటెంట్ మీద పూర్తి నమ్మకం ఉంది. ఈ సినిమా విజయం సాధిస్తుందని ఆశిస్తున్నాం అన్నారు. నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ బాపిరాజు మాట్లాడుతూ బ్రదర్ సిస్టర్ సెంటిమెంట్‌తో తెలంగాణ నేపథ్యంతో వస్తున్న చిత్రమిది. ప్రొడక్షన్ డైరెక్షన్ చేస్తూ హీరోగా నటించడం మామూలు విషయం కాదు. ఈ చిత్రం కోసం లెలిజాల రవీందర్ గారు ఎంతో కష్టపడ్డారు. హీరోగా ఆయన పర్‌ఫార్మెన్స్ మీ అందరినీ ఆకట్టుకుంటుంది. సినిమాను రాఖీ పండుగ సందర్భంగా ఆగస్టు 8న గ్రాండ్‌గా థియేటర్స్‌లోకి తీసుకొస్తున్నాం అని వివరించారు.



## ఒక్కటిగా 'బాహుబల్లి

ఒక్క తెలుగు సినిమా స్థాయినే కాకుండా మొత్తం భారతీయ సినిమా రూపు రేఖలనే మార్చేసిన సినిమా ఏదన్నా ఉంది అంటే అది పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన 'బాహుబలి' సినిమానే అని చెప్పాలి. దర్శకుడు ఎస్ ఎస్ రాజమౌళి తెరకెక్కించిన ఈ ఎపిక్ చిత్రం ఒక గేమ్ ఛేంజర్ గా నిలిచింది. అయితే ఈ సినిమా రీరిలీజ్ కోసం ఎప్పుడు నుంచో అభిమానులు ఎదురు చూస్తుండగా ఆ మధ్య నిర్మాత శోభు యార్లగడ్డ బాహుబలి రీరిలీజ్ ఈ ఏడాది అక్టోబర్ లో ఉంటుంది అని కన్ఫర్మ్ చేశారు. ఇక రేపు జూలై 10తో బాహుబలి సినిమా వచ్చి పదేళ్లు పూర్తవుతుంది. దీనితో చిత్ర యూనిట్ ఇప్పుడే మంచి హింట్స్ రీరిలీజ్ పై ఇస్తున్నారు. రెగ్యులర్ సినిమా లెవల్లో బాహుబలి రెండు భాగాలను కలిపి ఓ సినిమాగా భారీ ప్రచారంతో రిలీజ్ చేయటానికి నిర్మాతలు రెడీ అవుతున్నారు. రెండు భాగాలతోనూ విశేషంగా అలరించిన బాహుబలి కథ, ఒకే చిత్రంగా ఎలా రక్తి కట్టిస్తుందో చూడాలి.

## బ్యాడాస్



టాలీవుడ్ స్టార్ బాయ్ సిద్ధూ జొన్నలగడ్డ హీరోగా చేసిన అన్ని సినిమాల్లో బాగా గుర్తుండిపోయిన సినిమా పేరు డీజే టిల్లు. ఒక బాహుబలి, పుష్ప లాంటి ఐకానిక్ పాత్రల్లా టిల్లు గాడు కూడా ఒక బ్రాండ్‌ని సెట్ చేసుకున్నాడు. ఇప్పుడు వరకు మంచి కామికల్ యాంగిల్ ఇంకా రొమాంటిక్ పాత్రలు చేసిన యంగ్ హీరో ఇప్పుడు మాస్ అవతార్ లోకి మారాడు.

తన టిల్లు ప్రొడ్యూసర్స్‌తో కలిసి బ్యాడాస్ అనే సాలిడ్ ప్రాజెక్ట్‌ని ఇపుడు అనౌన్స్ చేశారు. తనపై ఒక మాస్ లుక్‌ని మేకర్స్ రివీల్ చేయగా ఈ పోస్టర్‌లో సిద్ధూ మంచి డైనమిక్‌గా కనిపిస్తున్నాడు. మీడియా ముందు స్టైలిష్‌గా సిగరెట్ కలుస్తూ తన మార్క్ యాటిట్యూడ్‌ని చూపిస్తున్నాడు. ఇక ఈ చిత్రానికి రవికాంత్ పేరెపు దర్శకత్వం వహిస్తుండగా ఈ సినిమాని వచ్చే ఏడాది మేకర్స్ రిలీజ్‌కి లాక్ చేసేసారు.

**త్రివిక్రమ్ అభిమానులు ఆవేదన**

మరోవైపు బ్యాడాస్ అనే టైటిల్ పైకి టఫ్ గై అనే అర్థాన్ని తెలియచేసినా... స్లాంగ్‌లో వచ్చే విపరీతార్థంపై కొందరు ఆక్షేపణ వ్యక్తం చేస్తున్నారు. ఇక దీని ట్యాగ్ లైన్ ఇఫ్ మిడిల్ ఫింగర్ వజ్ యె మ్యాన్ అట.. హీరో క్యారెక్టరైజేషన్‌ను ప్రతిఫలించేలా ఈ టైటిల్ పెట్టినట్టు మేకర్స్ చెబుతున్నారు. దీని అర్థం పైకి చెప్పుకోవడానికి ఎలా ఉన్నా... స్లాంగ్‌లో దీన్ని బూతు మాటగానే ఉపయోగిస్తారు.

# సంక్రాంతి కానుకగా తెలుగు జన నాయకుడు



దళపతి విజయ్ చివరి చిత్రం జన నాయగన్. వచ్చే యేడాది సంక్రాంతి కానుకగా ఇది విడుదల కాబోతోంది. పూజా హెగ్డే నాయికగా నటించిన ఈ సినిమాను హెచ్. వినోద్ తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రాన్ని కె.వి.ఎన్. ప్రొడక్షన్స్ బ్యానర్ పై ఎన్. కె. లోహిత్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమాను తెలుగులో జన నాయకుడు పేరుతో డబ్ చేస్తున్నామని ఆయన అన్నారు. బుధవారం తిరుమలలో స్వామి వారిని దర్శనం చేసుకున్న అనంతరం ఎన్. కె. లోహిత్ అక్కడ మీడియాలో మాట్లాడారు. విజయ్ తో తాను నిర్మిస్తున్న జన నాయగన్ ఘన విజయం సాధించాలని కోరుకున్నానని, అతి త్వరలోనే తెలుగులోనూ ఓ భారీ చిత్రాన్ని నిర్మించబోతున్నానని ఆయన అన్నారు. జన నాయగన్ సినిమా విషయానికి వస్తే... ఈ సినిమా సెట్స్ కు వెళ్ళడానికి ముందే విజయ్ సొంత రాజకీయ పార్టీని అనౌన్స్ చేశారు. అయితే ముందుగా కుదర్చుకున్న ఒప్పందం ప్రకారం ఆయన దీనిని చివరి చిత్రంగా చేయడానికి ముందుకొచ్చారు. ఇటీవల విజయ్ బర్త్ డే సందర్భంగా విడుదల చేసిన ఫస్ట్ రోర్ వీడియోకు మంచి స్పందన లభించింది. అనిరుధ్ రవిచందర్ ఈ సినిమాకు సంగీతాన్ని అందిస్తున్నారు. జనవరి 9న ఈ సినిమా గ్రాండ్ గా తెలుగు, తమిళ భాషల్లో విడుదల కానుంది.



### ప్రతిష్టాత్మకంగా

## పారడైజ్

నేచురల్ స్టార్ నాని ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ది పారడైజ్. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో లిజు సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ మోస్ట్ ఎవైటెడ్ మూవీని భారీగా నిర్మిస్తున్నారు. దసరా బ్లాక్ బస్టర్ తర్వాత నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ఈ చిత్రం కోసం మరోసారి చేతులు కలిపారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ఆర్‌ఎఫ్సీలో జరుగుతోంది. స్పెషల్‌గా వేసిన మ్యాసివ్ సెట్‌లో ఫైట్ మాస్టర్ రియల్ సతీష్ సూపర్విజన్‌లో భారీ యాక్షన్ ఎపిసోడ్‌ను చిత్రీకరిస్తున్నారు. ఈ హైఇన్‌టెన్సిటీ యాక్షన్ సీక్వెన్స్ కోసం రియల్ సతీష్ మాస్టర్‌తో పాటు ఫారిన్ స్టంట్ మాస్టర్స్ కూడా వర్క్ చేస్తున్నారు. ఈ యాక్షన్ సీక్వెన్స్ సినిమాలో హైలెట్‌గా ఉండనుంది. ది పారడైజ్ గ్లోబల్ లెవెల్‌కు వెళ్లబోతోంది. ఈ సినిమా తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్ 8 భాషలలో విడుదల కానుంది. టైటిల్ పోస్టర్, గ్లింప్స్‌తో సినిమాపై అంచనాలు పెరిగాయి. ముఖ్యంగా గ్లింప్స్‌లో ఉన్న పవర్‌ఫుల్ డైలాగ్, విజువల్స్, రాక్‌స్టార్ అనిరుధ్ రవిచంద్రన్ బ్యాగ్రౌండ్ స్కోర్, నాని స్ట్రాంగ్ ఎంట్రీ... ఇవన్నీ సినిమా పై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి.

## న్యూ టాలెంట్‌కు ఊతం



షార్ట్ ఫిలిమ్స్ స్థాయి నుంచి హీరోగా తనకొక స్థాయి సంపాదించుకునే వరకు ఎదిగారు కిరణ్ అబ్బవరం. ఈ క్రమంలో ఫిలింమేకింగ్‌లో ఆయన ఎన్నో ఇబ్బందులు, కష్టాలు చూశారు. ఎవరి సపోర్ట్ లేకుండా గుర్తింపు తెచ్చుకున్నారు. స్ట్రాంగ్ కంటెంట్, ఇన్నోవేటివ్ మేకింగ్‌తో మూవీస్ చేస్తున్నారు. ఒక్క ఛాన్స్ కష్టాలు తెలిసిన హీరో కాబట్టే తనలా ఏ బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీలో పేరు తెచ్చుకోవాలని ఆశపడే ఔత్సాహిక నటీనటుల, సాంకేతిక నిపుణులకు అండగా నిలుస్తానని దిల్ రూబా సినిమా ఈవెంట్స్ లో చెప్పారు కిరణ్ అబ్బవరం. చెప్పినట్లే తన మాట మీద నిలబడుతూ కొత్త వాళ్లతో తన సొంత బ్యానర్ పై మూవీ ప్రొడ్యూస్ చేస్తున్నారాయన. తన గత సినిమాల్లో కెమెరా అసిస్టెంట్‌గా పనిచేసిన సాయి తేజ్ ను హీరోగా పరిచయం చేస్తూ సినిమా నిర్మిస్తున్నారు కిరణ్ అబ్బవరం. తన మూవీస్ కు ఆన్‌లైన్ ఎడిటింగ్ చేసిన టెక్నీషియన్ మునికి దర్శకుడిగా అవకాశం కల్పిస్తున్నారు. నిజ జీవిత ఘటనల స్ఫూర్తితో ఎమోషనల్ డ్రామాగా మంచి కథా కథనాలతో ఈ సినిమా తెరకెక్కనుంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నాయి. త్వరలోనే ఈ సినిమా ఫస్ట్ లుక్, టైటిల్ అనౌన్స్ చేయనున్నారు. ఈ ఏడాది చివరలో షూటింగ్ ప్రారంభించనున్నారు. తను నడిచొచ్చిన దారిని మర్చిపోని కిరణ్ అబ్బవరం కెరీర్ ప్రారంభంలో తనతో పనిచేసిన ఎంతోమంది టెక్నీషియన్స్ నే తమ కొత్త మూవీస్ కు కొనసాగిస్తున్నారు.



## ఆగస్ట్7న కూలీ

ప్రస్తుతం సౌత్‌లో గట్టి హైప్ ని సెట్ చేసుకొని అదరగొట్టేందుకు వస్తున్న భారీ సినిమా ఏదన్నా ఉంది అంటే అది కూలీ అని చెప్పవచ్చు. సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా కింగ్ నాగార్జున, అమీర్ ఖాన్ అలాగే ఉపేంద్ర లాంటి స్టార్స్ కలయికలో టాలెంటెడ్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ తెరకెక్కించిన ఈ సాలిడ్ వర్క్ కోసం తమిళ్ తో పాటుగా తెలుగు ఆడియెన్స్ కూడా చాలా ఎగ్జైటెడ్ గా ఎదురు చూస్తున్నారు. ఇక తెలుగు వెర్షన్‌కి సంబంధించే లేటెస్ట్ న్యూస్ అయితే తెలుస్తుంది. దీనితో ఈ ఆగస్ట్7న తెలుగులో మేకర్స్ గ్రాండ్ ప్రీరిలీజ్ ఈవెంట్‌కి సెట్ చేసినట్టుగా తెలుస్తోంది.

# నన్ను విలన్‌లా చూశారు



2002లో చిన్న పాత్రతో సినీ కెరీర్ మొదలుపెట్టిన అడివి శేష్.. ఇప్పుడు హీరోగా పాన్ ఇండియా సినిమా చేసే స్థాయికి ఎదిగారు. అమెరికాలో సినిమా కోర్సులో చేరినప్పటికీ, ఒక సంఘటనతో చదువును మధ్యలోనే ఆపేసినట్లుగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. తండ్రికి హీరో అవ్వాలనే కోరిక ఉన్నప్పటికీ, కొన్ని కారణాల వల్ల అది నెరవేరలేదని శేష్ తెలిపారు. పవన్ కళ్యాణ్ హీరోగా చేసిన ఖిపంజాఖి సినిమాలో విలన్‌గా నటించిన తర్వాత, అన్నీ నెగెటివ్ రోల్స్‌లో అవకాశాలు వచ్చాయన్నారు. 2002లో సొంతం సినిమా చిన్న పాత్రలో నటించిన టాలెంటెడ్ యాక్టర్ అడివి శేష్.. ఇప్పుడు హీరోగా ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే ఈ స్థాయికి రావడానికి శేష్ చాలా కష్టపడ్డారు. కెరీర్ ప్రారంభంలో పవన్ కళ్యాణ్, ప్రభాస్, రవితేజ సినిమాల్లో విలన్ క్యారెక్టర్స్ పోషించారు. ఖిక్షణంఖి చిత్రం అతని కెరీర్ ను మలుపు తిప్పింది. అక్కడి నుంచి మళ్ళీ వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన పరిస్థితి రాలేదు. ప్రస్తుతం ఖిడెకాయిట్ఖి, ఖిగూఢచారి 2ఖి వంటి పాన్ ఇండియా చిత్రాల్లో నటిస్తున్న శేష్.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పలు ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. అడివి శేష్ సినిమాల్లోకి రావాలనే ఇంట్రెస్ట్ తో అమెరికాలో శాన్ ఫ్రాన్సిస్కో స్టేట్ యూనివర్సిటీలో బ్యాచిలర్స్ ఇన్ సినిమా కోర్స్ లో జాయిన్ అయినట్లుగా చెప్పారు. కానీ ఒక లేడీ కారణంగా థర్డ్ ఇయర్ లో డ్రాప్ అవుట్ అయ్యానని తెలిపారు. ఖిఖిథర్డ్ ఇయర్ ఫైనల్ ఎగ్జామ్స్ కోసం చదువుతున్నప్పుడు, లైబ్రరీలో ఓ లేడీ హెల్ప్ చేస్తున్నారు. ఏం చేస్తుంటారని ఆమెను క్యాజువల్ గా అడిగితే.. ఫిలింలో పీహెచ్డీ చేశానని చెప్పింది. డిగ్రీలతో సినీ ఇండస్ట్రీలో జాబ్స్ దొరకవని, తీస్తే సినిమా తీయాలి లేకపోతే లేదు అని చెప్పింది. సో సినిమా తీయడమే బెటర్ కదా అనుకొని చదువు ఆపేసి బయటకు వచ్చేసా. ఒక్క ఏడాది ఆగితే కోర్స్ కంప్లీట్ అయ్యేది కదా అని ఇప్పుడు రిగ్రెట్ అవుతున్నా. అర్జెంట్ గా హీరో అయిపోదామనే తాపత్రయంలో, తెలియని తనంలో అలా వచ్చేశాఖిఖి అని శేష్ చెప్పారు.

## కూలీల నుండి వ్యాపారులుగా..



పద్మజ ఆదాయం నెలకు రూ.40 వేలు. ప్రభావతి రూ.30వేలకు పైనే సంపాదిస్తారు. వీళ్ల మాదిరిగానే ఆ చుట్టుపక్కల గ్రామాల్లో వందల మంది మహిళల ఆదాయం ఇప్పుడు రూ.20-40 వేల మధ్య ఉంటోంది. అలాగని వాళ్లేమీ ఉద్యోగాలు చేయలేదు. పని చేస్తున్నది వ్యవసాయ రంగంలో ఈ మార్పు ఎలా సాధ్యమైందంటే...

వ్యవసాయ కూలీల్లో ఎక్కువ మంది మహిళలే వారి ఆదాయాలు మాత్రం దేశంలో అరకొరగా ఉంటాయి. మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్ జిల్లా కర్మడ్ పరిధిలోని మహిళలూ మినహాయింపు కాదు. కానీ ఇప్పుడు వాళ్లు రోజుకు రూ.700 నుంచి రూ.1500 వరకూ సంపాదిస్తు న్నారు. సావిత్రీబాయి పూలే ఫౌండేషన్, నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ (నాబార్డ్)ల చొరవతో వీరి జీవితాల్లో విప్లవాత్మక మార్పు వచ్చింది. ఈ రెండు సంస్థలూ కలిసి 2020లో రైతు ఉత్పత్తిదారుల సంఘాల (ఎపిఓ) ఏర్పాటు దిశగా అడుగులు వేశాయి. దీనికోసం 'వి ఫర్ విమెన్ ఎంపవర్‌మెంట్ సంస్థను ఏర్పాటు చేశాయి. ఈ సంస్థ డైరెక్టర్ల బోర్డులోని ఏ మహిళల సంస్థ పరిధిలో మూడు వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్ యూనిట్లు ఉన్నాయి. శంభాజీనగర్‌కు 30 కి.మీ. దూరంలో ఉండే కర్మద్ పరిసర గ్రామాలకు చెందిన 3,500 మందికి పైగా మహిళలకు ఇక్కడ ఉపాధి లభిస్తోంది ఉల్లి, వెల్లుల్లి, అల్లం, టొమాటో, మొక్కజొన్నల్ని ఇక్కడ ప్రాసెస్ చేస్తారు హోటళ్లు, ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీలకు ఉత్పత్తులను అందిస్తున్నారు. రుణాలు అందించడంతో పాటు యూనిట్ల అవకాశాలను ఏర్పాటు చేయడం, సాంకేతికత, మార్కెట్ చూపుతోంది నాబార్డ్, మొక్కజొన్నను ప్రాసెస్ చేస్తే ఆరు రకాల ఉత్పత్తులు వస్తాయి పౌల్ట్రీ ఆహారం, నూనె, పిండి.. లాంటి ఉప ఉత్పత్తుల్ని వేర్వేరు కంపెనీలకు అమ్ముతారు.

**రూ. 74 కోట్ల టర్నోవర్...**

మహారాష్ట్రలో ఉల్లి, టొమాటో రైతులు ఎక్కువ. ఒకప్పుడు గిట్టుబాటు ధర లభించక వీళ్లంతా ఇబ్బంది పడేవారుప. ఈళ్ల నుంచి పంటలను కొనుగోలు చేసి ప్రాసెసింగ్ చేయించడానికి 'వి ఫర్ విమెన్' ప్రాధాన్యత ఇస్తోంది. ఈ సంస్థ 2024-2025లో రూ. 74 కోట్ల టర్నోవర్ సాధించింది. వీరికి మొక్క జొన్న ఉల్లిపాయల ప్రాసెసింగ్ నుంచే అధిక ఆదాయం వస్తోంది. రోజుకు సగటున 3 టన్నుల మొక్కజొన్నను ప్రాసెస్ చేస్తారు. ఈ పరిశ్రమలో పనిచేసే పద్మజ మేదపాతక్ మాట్లాడుతూ. గతంలో వ్యవసాయ కూలీగా వెళ్లినప్పుడు రోజుకు రూ.300 వచ్చేవి. కాన్నీ ఇప్పుడు రోజుకు రూ.1000- 1500 దాకా వస్తున్నాయి. దీంతో జీవితం మారి పోయింది' అని చెబుతారు. సంపాదన పెరిగాక మహిళలు కుటుంబం అప్పులు తీర్చేయడమే కాదు, పొదుపు. దిశగానూ అడుగులు వేస్తున్నారు.

## గురువులకు అభివందనాలు

మన సనాతన ధర్మంలో గురువుకు చాలా పెద్దపీట వేశారు మన పెద్దలు. 'తల్లి, తండ్రి,' 'గురువు, దైవం' అంటే తల్లి, తండ్రి తర్వాత గురువుకు ప్రాధాన్యతనిస్తున్నాం. గురువే జగత్ మూలం. అందుకే ఆలయం లేని గ్రామం గురువులేని జ్ఞాన సమపార్జన నిష్ప్రయోజనమని గురువు పాత్రను గొప్పగా నిర్వహిం చాయి పురాణాలు. ప్రతి మనిషిలోను జ్ఞానం ఉంటుంది, సత్ప్రవర్తన ఉంటుంది, మంచి ఉంటుంది. వాటిని బయటకు తీసి జ్ఞానాన్ని బోధించి ఋజువర్తన నేర్పించి మంచి మార్గంలో నడిపించే దైవమే గురువు. తల్లిదండ్రులు జన్మనిస్తే గురువు జీవితాన్ని ఇస్తారు. ప్రాచీన కాలం నుంచి గురువును దైవంగా భావించే సంస్కృతి మనది. సంప్రదాయాలు, కాలం మారుతున్న నేటి తరుణంలో గాడి తప్పుతున్న సమాజాన్ని సన్మార్గంలో పెట్టడంలో గురువులు పాత్ర ఎంతో కీలకమైంది. 'గురువు' అంటే జ్ఞానాన్ని బోధించేవాడని అర్థం. గురువులో 'గు' శబ్దం అంధకారానికి చిహ్నం. 'రు' అంటే అంధకారాన్ని తొలగించే



కాంతి అని అర్థం. అజ్ఞానమనే చీకటిని పారద్రోలి స్వయం ప్రకాశమగు పరబ్రహ్మను తెలియజేసే శక్తి గురువు. వ్యక్తులు, సమాజం దారి తప్పినప్పుడు దానిని సన్మార్గంలో పెట్టే అంకుశం ఆచార్యుడు. అందుకే "ఆచార్యదేవోభవ" అంటూ గురువుని దైవంతో సమానంగా పూజిస్తుంది మన భారతీయ సంస్కృతి. తల్లిదండ్రులు జన్మని ఇస్తారు, సహోదరులు ప్రేమను పంచుతారు, స్నేహితులు ఆప్యాయతను అందిస్తారు, పరిచయం ఉన్న ప్రతి ఒక్కరితో ఇలా ఏదో ఒక అనుబంధాన్ని కలిగి ఉంటాం. వారందరితో అనుబంధం మనం జీవించి ఉన్నంతవరకే ఉంటుంది. కానీ గురువు సకల జ్ఞానాన్ని మనకు అందిస్తారు. గురువుతో ఉన్న సంబంధం అద్భుతమైనది, ఆధ్యాత్మిక మైనది, వెలకట్టలేనిది. అందుకే మనకి మార్గదర్శకంగా నిలిచిన వారిని గురు స్థానంలో ఉంచుదాం. ఈ గురు పూర్ణిమ ఇప్పుడు వచ్చినటువంటిది కాదు. ద్వాపరం చివరలో వ్యాసుల వారి జయంతిని గురుపూర్ణిమగా చెప్పుకొంటాం. ప్రధానంగా గురుపూర్ణిమని వ్యాసుల వారి జయంతి అని చెప్పుకోవడానికి కారణమేమిటంటే ఆ కాలం నుండి మన భారతదేశంలో ఉన్నటువంటి భారతీయ తత్వంలో అప్పుడు ఉన్నటు వంటి హైందవ సంప్రదాయమే ఉంది కనుక అక్కడ ఈ సంప్ర దాయం కొనసాగాలంటే గురుతత్వం ఉండాలి. ఇది ఏ గురుతత్వం వల్ల వచ్చింది అంటే ఆయన విభజించినటువంటి వేదాల వల్ల, ఆయన రచించినటువంటి పురాణాల వల్ల, ఉప పురాణాల వల్లభారతం వల్ల, మన సంస్కృతి మిగిలింది. ఆయన గురుతుల్యంగా ఉన్నారు కాబట్టి ఆ గురుతుల్యమైనటువంటి వారి యొక్క జన్మదినం ఆషాడ పౌర్ణమి కనుక ఆ రోజు నుండి గురుపూర్ణిమి ఆషాడ పౌర్ణమిగా గురుపౌర్ణమిగా జరుపుకుంటున్నాము. 2025వ సంవత్సరం గురు పౌర్ణమి ఆషాడమాసం శుక్లపక్షం జూలై 10న గురువారం రోజున వచ్చింది. ఈ గురు పౌర్ణమి రోజు ప్రతి ఒక్కరూ తమ గురువుల్ని భక్తిశ్రద్ధలతో గౌరవించి పూజిస్తారు. ఎవరైతే విద్యను అందిస్తారో లేదా ఎవరైతే గురు స్థానంలో ఉంటారో వాళ్ళని పూజించడం కావచ్చు, వాళ్ళని గౌరవించడం కావచ్చు ఇదొక సంప్రదాయకంగా మన పూర్వీకుల నుంచి వచ్చినటువంటిదిగా భావించి ఈరోజు మన గురువుల్ని సత్కరించి గౌరవించుకుంటాం. ఇలా సమస్త గురువుల్ని ఈ రోజున ఆరాధిస్తే మంచి శుభాలు కలుగుతాయని భక్తుల, శిష్యుల నమ్మకం."గురువే సర్వలోకానాం" అంటే లోకాన్నంతటిని శాసించేవాడు, లోకాన్నంతటినీ సన్మార్గంలో పెట్టేవాడు గురువే. కనక ఆ గురువును ఆరాధిస్తే మనకి సద్బుద్ధి



కలిగి మంచి శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. ఇలా గురువుల పరంపర కొనసాగుతుండగా ఈ కలియుగంలో ఇప్పుడు గురువులు జ్ఞానాన్ని అందిస్తున్నారు కావున గురువుల్ని ఆశ్రయిస్తే




శుభాలు కలుగుతాయి. భక్తులు శ్రద్ధా భక్తులతో గురువును ఆశ్రయిస్తే తప్పకుండా గురువు యొక్క అనుగ్రహం కలిగి అనేక శుభాలు కలుగుతాయి. ప్రపంచంలో ఉన్న మానవులకు రెండు రకాల కోరికలు ఉంటాయి. అవి 'భౌతికం, ఆధ్యాత్మిక'. ఎక్కువ మంది భౌతికమైన కోరికల్ని కోరుతారు. మంచి విద్య, మంచి ఉద్యోగం, మంచి జీవితం లాంటివి. మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు మంచి సంస్కారాన్ని ఇస్తే విద్య నేర్పే గురువులు ఆ సంస్కారానికి మెరుగులు పెట్టి మన భవిష్యత్తుకి పునాదులు వేస్తారు. ప్రపంచంలో ఏ గొప్ప స్థాయిలో ఉన్న వ్యక్తి అయినా వారికి బలమైన పునాదులు వేసింది వారి గురువులే. వారు చేసేదల్లా ఆ పునాదులపై కష్టపడి శ్రమించి ఆ పునాదులపై అంతస్తులు వేసుకుంటూ ముందుకు సాగడమే. లౌకికమైన విద్య ఉదర పోషణకు, ఆధ్యాత్మిక విద్య మరు జన్మ లేకుండా చేసేందుకు ఉపయోగపడుతుంది. "విద్యా దధాతి వినయం/ వినయా ద్యాతి మాత్రతం/ పాత్రత్వ ధన మాప్నోతి/ ధనాతే ధర్మంతతా సుఖం/" .అంటే విద్య వినయాన్ని ఇస్తుంది. వినయం యోగ్యతను ప్రసాదిస్తుంది. యోగ్యతతో ధనప్రాప్తి కలుగుతుంది. ధనంతో ధర్మం, ధర్మంతో సుఖం కలుగుతాయి. దాంతో ఈ జగత్ సుభిక్షంగా ఉంటుంది. అందుకే తరాలు మారినా, యుగాలు మారినా గురు స్థానం ఎప్పుడూ గురు స్థానమే. ఆది గురువు వ్యాసుడు, దత్తాత్రేయ. సద్గురువు షిరిడి సాయి, రఘవేంద్ర మొదలు మనకు పాఠం చెప్పిన ప్రతి ఒక్క గురువు అందరూ పూజ్యనీయులే. గురువులందరికి శతకోటి వందనాలు, జేజేలు.

- పింగళి భాగ్యలక్ష్మి

## కొత్త అందాలతో మ్యాటీలు

ఫ్యాషన్ ఫ్యాషన్














కాలేజీకీ స్టైలిష్‌గా, ఆఫీసుకి సింపుల్‌గా, హుందాగా వెళ్లే అమ్మాయిలు.. ట్రెడిషనల్ లుక్‌ని ఏం ఇష్టపడతారు? అంటూ పెదవి విరిచే రోజులు కావివి. పెళ్లి, పండుగ.. ఇలా శుభ సందర్భం ఏదైనా పట్టు చీరలు కట్టేస్తున్నారు. అలనాటి నగల డిజైన్లను ఎంచుకొని ధరించడంలోనూ ముందుంటున్నారు. అలా వీరి మనసు ఇప్పుడు మ్యాటీలపైకి మళ్లింది. చెవులకు చెంపసరాలు ఉన్నా సరే! ముఖానికి మ్యాటీలు తెచ్చే మెరుపు అంతా ఇంతా కాదు. అందుకే ఒకప్పుడు పెళ్లీడుకొచ్చిన అమ్మాయిలకు చేయించాల్సిన నగల్లో ఇవి ముందుండేవి. అయితే, కాలచక్రంలో కొన్నేళ్లపాటు కనుమరుగై మళ్లీ ఇప్పుడు కొత్త అందాలను అద్దుకుని వచ్చేశాయి. అయితే సాదాసీదాగా కాకుండా పసిడి చెక్కుళ్లు, ముత్యాలు, పచ్చలు, టెంపుల్ డిజైన్లతో అదరగొట్టేస్తున్నాయి. మరి ఆ డిజైన్లను మీరూ ఒకసారి చూస్తారా?

















## డెలివరీ తర్వాతే ఎందుకు ?

జుట్టు రాలడం. ఎక్కువమంది అమ్మాయిల్లో తరచుగా కనిపించే సమస్య అయితే, ప్రసవం తర్వాత కాస్త ఎక్కువగా కనిపిస్తుంది. అలా ఊడిపోవడాన్ని పూర్తిగా ఆపలేకపోవచ్చు కానీ, కొన్ని చిట్కాలు పాటించడం వల్ల తీవ్రతను కొంతవరకు తగ్గించండి. ప్రసవనంతరం హార్మోన్ల అసమతుల్యత, మానసిక ఒత్తిడి కారణంగా మహిళల్లో ఎక్కువగా జుట్టు రాలిపోతుంది. మొదట్లో ఈ సమస్య ఎక్కువగా కనిపించినా, మెల్లగా తగ్గుతుంది. దీని కోసం ప్రొటీన్, ఐరన్, జింక్, ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. వీటితోపాటూ జీవనశైలిలోనూ కొన్ని మార్పులు చేసుకోవాలని బిగుతుగా ఉంటే పోనీటెయిల్ వేసుకోకుండా జుట్టును వదులుగా వదిలేయాలి. తలస్నానం చేసినప్పుడు కురులను గాలికి అదనిచ్చి, పెద్దపళ్లు ఉన్న దువ్వెనతో చిక్కు తీసుకోవాలి, ముఖ్యంగా విటమిన్ డి3, బి12 లోపం, థైరాయిడ్ వంటి సమస్యలను చెక్ చేసుకుంటే మేలు గర్భధారణ సమయంలో థైరాయిడ్ కొందరిలో వచ్చినా జుట్టు ఎక్కువగా



రాలుతుంది. దీనితోపాటు ఒత్తిడి తగ్గించుకునేందుకు యోగ, మెడిటేషన్, బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్‌లు వంటివి.

## పెనం మీదే పూరీలు

పూరీలు గోధుమపిండితో చేస్తాం. నూనెలో వేయిస్తాం. కానీ బియ్యప్పిండితో.. పైగా నూనెలో దేవకుండానే పూరీలు తయారైతే ఎలా ఉంటుంది? ఇది అతిశయం కాదు, నిజంగానే చేయొచ్చు. రుచీ, ఆరోగ్యం కూడా. అందుకోసం.. బియ్యప్పిండి 2 కప్పులు, బంగాళదుంప ఒకటి, కొత్తిమీర తరుగు చారెడు, మెంతి ఆకుల పొడి, చిల్లీ ఫ్లేక్స్ చెంచా చొప్పున, ఉప్పు రుచికి తగినంత, నూనె నాలుగు చెంచాలు తీసుకోవాలి. ఎలా చేయాలంటే.. బంగాళదుంపను ఉడికించి, పొట్టు తీయాలి. అడుగుభాగం మందంగా ఉన్న పాత్రలో కప్పున్నర నీళ్లు పోసి సన్న సెగ మీద మరిగించాలి. అందులో చల్లీ ఫ్లేక్స్ ఉప్పు, మెంతి ఆకుల పొడి, బియ్యప్పిండి వేసి కలియబెట్టాలి. అన్నీ కలిశాక అర నిమిషం మూత పెట్టేసి ఉంచి, తర్వాత దించేయాలి. అందులో బంగాళదుంపను తురిమి మొత్తం కలిసిపోయేలా బాగా కలపాలి.



మెత్తటి పిండి తయారయ్యాక.. పూరీలు చేసి ఎనం మీద చెంచాతో కొద్దిగా నూనె రాస్తూ కాల్చుకోవాలి. నూనెలో వేసిన పూరీలకు మల్లేనే పొంగుతాయివి. రంగూ రుచీ కూడా వారెవా అనిపిస్తుంది. నచ్చితే మీరూ చేసి చూడండి.

## బాడీలోషన్ రాస్తున్నారా?



ఎప్పటికప్పుడు మారే వాతావరణం చర్మంపైనా ప్రతికూల ప్రభావం చూపుతుంది. తద్వారా చర్మం పొడిబారి నిర్జీవంగా మారుతుంది. అయితే చర్మంలో తేమని నిలిపి ఉంచడానికి ఏదో ఒక క్రీమ్/బాడీ లోషన్ రాసుకుంటే సరిపోతుందనుకుంటారు చాలా మంది. కానీ వీటిలో కూడా చర్మతత్వానికి నప్పే లోషన్లను ఎంచుకోవడం ముఖ్యమంటున్నారు నిపుణులు. అప్పుడే ఫలితం ఉంటుందంటున్నారు.

**కాస్త తడిగా ఉన్నప్పుడే..** ముఖానికి చర్మానికి క్రీమ్‌లు, లోషన్లు.. మొదలైనవి రాసుకునే ముందు చర్మాన్ని శుభ్రం చేసుకోవడం తప్పనిసరి. అలాగే చర్మం కాస్త తడిగా ఉన్నప్పుడే వాటిని రాసుకోవాలి. అప్పుడే అది చర్మ గ్రంథుల్లోకి చేరే అవకాశం ఉంటంది. తద్వారా చర్మం తేమను కోల్పోకుండా జాగ్రత్తపడచ్చు. స్నానం చేసిన వెంటనే.. క్రీమ్ లేదా బాడీ లోషన్స్ ఎప్పుడు పడితే అప్పుడు కాకుండా.. స్నానం చేసిన వెంటనే రాసుకోవాలి. ఎందుకంటే ఆ సమయంలో చర్మ కణాలు తెరుచుకొని ఉంటాయి. కాబట్టి ఆ సమయంలో క్రీమ్ లేదా లోషన్స్ రాసుకుంటే అది చర్మ గ్రంథుల్లోకి చేరి సులభంగా ఇంకుతుంది. అలాగే స్విమ్మింగ్ పూల్ ఈత కొట్టిన తర్వాత కూడా తప్పకుండా క్రీమ్ లేదా బాడీ లోషన్ రాసుకోవాలి. లేదంటే నీటిలో ఉండే క్లోరిన్ వల్ల చర్మం మరింత పొడిగా మారే ప్రమాదం ఉంటుంది.

**చర్మం ఉష్ణోగ్రతను బట్టి..** అలాగే చర్మం కాస్త ఉన్నప్పుడే క్రీమ్ లేదా లోషన్స్ రాసు కుంటే అవి చర్మంలోకి సులభంగా ఇంకుతాయంటున్నారు నిపుణులు. అందుకే క్రీమ్ లేదా లోషన్ రాసుకునే ముందు చర్మం చల్లగా అనిపిస్తే.. గోరువెచ్చని నీళ్లలో ముంచిన టవల్‌తో తుడుచుకొని ఆపై లోషన్‌ను చర్మానికి అప్లై చేసుకోవాలంటు న్నారు.

**ఎన్నో ప్రయోజనాలు..**

1 పొడిబారి నిర్జీవంగా మారిపోయిన చర్మానికి క్రీమ్ లేదా లోషన్ రాసుకోవడం వల్ల అది తేమను సంత రించుకుంటుంది.

2. బాడీ లోషన్ చర్మంపై ఉన్న మచ్చల్ని క్రమంగా తగ్గించ డానికీ ఉపయోగపడుతుంది. అలాగే బాడీ లోషన్ వెదజల్లే పరిమళాలు మానసిక ప్రశాంతతనూ అందిస్తాయి. గరుకుగా ఉండే చర్మ ఏ భాగాలపై తరచుగా క్రీమ్ లేదా లోషన్స్ అప్లై చేయడం వల్ల కొన్నాళ్లకు అవి మృదువుగా మారతాయి.

## వ్యథ: బాధలు చెప్పుకుంటే తీరవు

**ప్రశ్న:** బాధలు చెప్పుకుంటే తీరవు నా భర్త నాకు, నా పిల్లలకు నరకం చూపిస్తున్నారు. ఆయన వ్యసనాలు మాకు శాపంగా పరిణమిస్తోంది. ఏరి కోరి ఎంచుకున్న భర్తతో వేగలేకపోతున్నాను. బిడ్డల కోసం ఆత్మహత్య చేసుకోలేక పోతున్నాను. నా చదువు, జ్ఞానం తెలివితేటలు బూడిదలో పోసిన పన్నీరులా అయ్యాయి. క్షణం, క్షణం ఒక యుగంలా బ్రతుకు సాగిస్తున్నాను. ఆఫీసులో సక్రమంగా పనిచేయలేక పోతున్నాను. ఎంటెక్ చదివి మల్టీనేషనల్ కంపెనీలో మంచి ఉద్యోగం చేస్తున్నాను. పదేళ్ళ క్రితం పలు మ్యారేజిబ్యూరోల ద్వారా అన్వేషించి మంచి ఉద్యోగం చేస్తున్న వ్యక్తిని ఎంచుకుని పెళ్లి చేసుకున్నాను. ఆయన కూడ ఎంటెక్ చదివి ఒక మల్టీనేషనల్ కంపెనీలో మేనేజరుగా పని చేస్తున్నారు. నెలకు రెండు లక్షల జీతం సంపాదిస్తున్నారు. నాకు ఒకటిన్నర లక్షరూపాయలు జీతం వస్తోంది. ఆయన హోదా, జీతానికి ఆకర్షితురాలిని అయ్యాను. ఇద్దరి జీతంతో విశాలమైన ఇల్లు, మంచి కారు సంపాదించుకుని దర్జాగా బ్రతకవచ్చని భావించాను. అయితే పెళ్ళయిన రెండు రోజులకే ఆయనకు తాగుడు అలవాటు ఉన్నట్టు తెలుసుకున్నాను. వారం తరువాత ఆయన తాగుడు అలవాటు గూర్చి చర్చించాను. అది ఆరోగ్యానికి, అన్యోన్యతకు మంచిదికాదని సున్నితంగా చెప్పాను. తన ఉద్యోగ బాధ్యతల్లో అప్పుడప్పుడు పార్టీలు ఇవ్వడం, పార్టీలో పాల్గొనడం తప్పదని చెప్పుకొచ్చారు. నలుగురితో కలసినపుడు కంపెనీకోసం కొద్దిగా అయినా తాగక తప్పడం లేదని సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. అయితే క్రమంగా మానేస్తానని హామీ ఇచ్చారు. అయితే ఆ వ్యవసనం క్రమంగా ఆయనను లొంగ దీసుకున్నది. ఇప్పుడు ఒళ్ళు తెలియకుండా తాగుతున్నారు. ఇంటికి వచ్చి నానా అల్లరిచేస్తున్నారు నా మీద, పిల్లల మీద చేయి చేసుకుంటున్నారు. బూతులు తిట్టి నానా భీవత్సం చేస్తున్నారు. ఈ స్థితిలో నాకు సరైన పరిష్కార మార్గం చెప్పండి.

- ఒక సోదరి, నెల్లూరు





**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

**జవాబు:** అమ్మా, మీ సమస్య అర్థం అయ్యింది. సుఖమయ దాంపత్య జీవితానికి డబ్బు, హోదాకంటే సఖ్యత, సాన్నిహిత్యం ముఖ్యం. మన సమాజంలో పెళ్లిళ్ల పట్ల దృక్పథం మారి పోతోంది. జీతాన్ని బట్టి అబ్బాయి, ఉద్యోగాన్ని బట్టి అమ్మాయిని ఎంచుకుంటున్నారు. డబ్బు, హోదానే సర్వస్వం అనుకుంటున్నారు. ఏమి చేసినా, ఎలా సంపాధించినా డబ్బు ఉంటే చాలనుకుంటున్నారు. వ్యక్తిత్వం ప్రవర్తన సంస్కారం, కుటుంబ నేపథ్యం గూర్చి ఎవరూ పట్టించు కోవడం లేదు. వ్యసనాలను నాగరిక లక్షణంగా భావించే స్థితికి చేరుకుంటున్నాము. పెళ్ళయిన తరువాత ప్రేమ, అన్యోన్యత, అనురాగం కోరుకుంటు న్నారు. దీనితో దంపతుల మధ్య సంఘర్షణలు తలెత్తుతు న్నాయి. కేసులు, విడాకులు, ఆత్మ హత్యలు శరణ్యంగా భావిస్తున్నారు. ఇలాంటి వారి కోసం మన పెద్దలు ఒక సామెత చెప్పారు. ముళ్ల కంపమీద ఆరబెట్టిన బట్టను నెమ్మదిగా తీసు కోవాలి. అంటారు. పెళ్లికి ముందే జాగ్రత్తలు తీసుకోవడం ఉత్తమం. పెళ్లయిన తరువాత లోపాలు గుర్తిస్తే నెమ్మదిగా, సున్నితంగా పరిష్కరించు కోవడం మంచిది మీవారు పూర్తిగా వ్యసనానికి బానిస అయ్యారు. ఆయన హితోపదేశాలు వినరు, భయపెట్టినా లొంగరు. కాబట్టి ఏదో ఒక విధంగా ఆయనను డి-అడిక్షన్ కేంద్రంలో చేర్పించి చికిత్స చేయించండి. పరిస్థితిని బట్టి 15 రోజులు లేదా నెల అయినా అక్కడే ఉంచండి. తరువాత కూడ జాగ్రత్తలు తీసుకోండి. అంతే తప్ప నిత్యం బాధపడుతూ బ్రతకడం మంచిది కాదు.



## ఆర్చరీ ప్రపంచ కప్..
# జ్యోతి, రిషబ్ వరల్డ్ రికార్డు

**న్యూఢిల్లీ:** ఆర్చరీ ప్రపంచ కప్-2025 కాంపౌండ్ మిక్స్‌డ్ విభాగంలో భారత్ అథ్లెట్లు వెన్నం జ్యోతి సురేఖ-రిషబ్ యాదవ్ కొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పారు. ఆర్చరీ ప్రపంచ కప్ స్టేజ్ 4 లో మిక్స్‌డ్ కాంపౌండ్ టీమ్ క్వాలిఫికేషన్ రౌండ్‌లో ఈ ఇరువురు అద్భుత ప్రదర్శన చేశారు. మాడ్రిడ్‌లో జరిగిన ఈ ఆర్చరీ పోటీల్లో జ్యోతి మరియు రిషబ్ మొత్తం 1431 స్కోరుతో 2023 యూరోపియన్ గేమ్స్ తర్వాత డెన్మార్క్‌కు చెందిన టాంజా గెల్లెంథియన్ మరియు మథియాస్ ఫుల్లెర్టన్ పేరిట ఉన్న 1429 పరుగుల ప్రపంచ రికార్డును అధిగమించారు. ముఖ్యంగా రిషబ్ పూర్తి స్థాయిలో రాణించాడు. పురుషుల వ్యక్తిగత కాంపౌండ్ అర్హత రౌండ్‌లో అతను 716 పాయింట్లు సాధించి వేదికపై అగ్రస్థానంలో నిలిచాడు. ఇది అతని కెరీర్‌లో అత్యుత్తమ స్కోరు మాత్రమే కాదు, 716 స్కోరు బ్రాడెన్ గెల్లెంథియన్ పేరిట ఉన్న పురుషుల వ్యక్తిగత ప్రపంచ రికార్డుకు కూడా కొంచెం దూరంలో ఉంది. అదే సమయంలో జ్యోతి అంతర్జాతీయ వేదికపై కూడా వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శన చేసింది, మహిళల వ్యక్తిగత కాంపౌండ్ అర్హత రౌండ్‌లో 715 పాయింట్లు సాధించి అగ్రస్థానంలో నిలిచింది. మిశ్రమ కాంపౌండ్ జట్టు మొత్తం అంటే ఇద్దరు ఆర్చర్ల వ్యక్తిగత స్కోర్లు కలిపితే వస్తుంది.



# వింబుల్డన్‌లో జోకోవిచ్ ముందడుగు

**న్యూఢిల్లీ:** ఏడు సార్లు ఛాంపియన్ నొవాక్ జకోవిచ్ 2025 వింబుల్డన్ టోర్నమెంట్‌లో తనదైన ముద్ర వేశాడు. నాలుగో రౌండ్‌లో అలెక్స్ డి మినార్‌ను ఓడించి క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లాడు. మొదటి సెట్ కోల్పోయినప్పటికీ అద్భుతంగా పుంజుకొని తర్వాతి మూడు సెట్లు గెలిచి మ్యాచ్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. ఆదిలో తడబడినప్పటికీ జకోవిచ్ అద్భుతమైన పోరాట పటిమను ప్రదర్శించాడు. 2016 తర్వాత వింబుల్డన్‌లో ఇంత త్వరగా బయటపడే ప్రమాదం ఉన్నప్పటికీ జకోవిచ్ డి మినార్‌ను 1-6, 6-4, 6-4, 6-4తో ఓడించి క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నాడు. 38 ఏళ్ల జకోవిచ్ పేలవమైన ఆరంభం చేసి మొదటి సెట్‌ను చేజార్చుకున్నాడు. అయితే జకోవిచ్ వెంటనే పుంజుకుని తర్వాతి రెండు సెట్లు గెలిచి 2-1 ఆధిక్యంలో నిలిచారు. నాలుగో సెట్‌లో డి మినార్ మళ్లీ 4-2 ఆధిక్యం సాధించాడు. కానీ ప్రపంచ మాజీ నంబర్ వన్ ఆటగాడు జకోవిచ్ వరుసగా రెండు సార్లు ప్రత్యర్థి సర్వీస్‌ను బ్రేక్ చేసి సెట్‌ను, మ్యాచ్‌ను గెలుచుకున్నాడు. ఎనిమిదో వింబుల్డన్ టైటిల్, రికార్డును మెరుగుపరిచే 25వ సింగిల్స్ గ్రాండ్‌స్లామ్ టైటిల్ కోసం ప్రయత్నిస్తున్న జకోవిచ్ తదుపరి రౌండ్‌లో ఇటలీకి చెందిన 22వ సీడ్ ఫ్లావియో కోబోలితో తలపడనున్నారు. ఫ్లావియో కోబోలి 2014 యూఎస్ ఓపెన్ ఛాంపియన్ మారిన్ సిలిక్‌ను 6-4, 6-4, 6-7, 7-6తో ఓడించి తన కెరీర్‌లో తొలిసారిగా గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్ క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నారు.

# నేటి నుండి మూడో టెస్టు

## సిరీస్ అధిక్యం కోసం భారత్ పట్టు.. టీమ్‌లో మరిన్ని ఛేంజింగ్స్

**న్యూఢిల్లీ:** ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను కైవసం చేసుకోవాలని భారత్ గట్టి పట్టుదలతో ఉంది. ఈ క్రమంలో టీమిండియాలో మళ్లీ మార్పులు చోటు చేసుకోనున్నాయి. ఈ నెల 10 నుంచి 14 వరకు లండన్‌లోని లార్డ్స్ మైదానంలో జరగనున్న మూడో టెస్టు మ్యాచ్‌లో విజయం సాధించి సిరీస్‌లో ఆధిక్యంతో దూసుకెళ్లేందుకు భారత్ వ్యూహాత్మకంగా బరిలోకి దిగబోతోంది. హెడింగ్లీ వేదికగా జరిగిన తొలి టెస్టులో ఓడిపోయినా ఎడ్జ్ బాస్టన్‌లో జరిగిన రెండో టెస్టు మ్యాచ్‌లో భారత్ ఘన విజయాన్ని





అందుకుంది. దీంతో ప్రస్తుతానికి సిరీస్ 1-1తో సమంగా ఉంది. రెండో టెస్టులో విజయం సాధించినప్పటికి మూడో టెస్టులో జట్టులో మార్పులు తప్పవనే విషయాన్ని కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఇప్పటికే వెల్లడించాడు. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా రెండో టెస్టుకు విశ్రాంతినిచ్చిన జస్‌ప్రీత్ బుమ్రా మూడో టెస్టులో ఆడడం ఖాయం. అదే సమయంలో జట్టులో ఇంకొన్ని మార్పులు చోటు చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇంగ్లాండ్‌తో సిరీస్ ప్రారంభానికి ముందు ప్రాక్టీస్ మ్యాచ్‌ల్లో సత్తా చాటడడంతో పేస్ ఆల్‌రౌండర్‌గా ఆస్ట్రేలియాలో రాణించిన నితీశ్ కుమార్‌ని కాదని శార్దూల్ ఠాకూర్‌ను తొలి టెస్టుకు తీసుకున్నారు. అయితే శార్దూల్ ఈ మ్యాచ్‌లో దారుణంగా విఫలం అయ్యా డు. బ్యాటింగ్‌లో తొలి ఇన్నింగ్స్ 8 బంతుల్లో 1 పరుగు చేయగా, రెండో ఇన్నింగ్స్‌లో 12 బంతుల్లో 4 పరుగులు మాత్రమే చేశాడు. ఇక బౌలింగ్‌లో 2 వికెట్లు మాత్రమే తీశాడు. దీంతో రెండో టెస్టుకు శార్దూల్‌ను పక్కన బెట్టిన మేనేజ్‌మెంట్ నితీశ్‌కు చోటు ఇచ్చింది. వచ్చిన అవకాశాన్ని ఈ హైదరాబాదీ ఆటగాడు సద్వినియోగం చేసుకోలేక పోయాడు. తొలి ఇన్నింగ్స్‌లో 6 బంతుల్లో 1 పరుగే చేయగా, రెండో ఇన్నింగ్స్‌లో 2 బంతులు ఆడి 1 పరుగే చేశాడు. ఇక బౌలింగ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో 6 ఓవర్లు వేసి 29 పరుగులు ఇచ్చాడు. దీంతో రెండో ఇన్నింగ్స్‌లో కెప్టెన్ అతడి చేతికి బంతినే ఇవ్వలేదు. ఈ మ్యాచ్‌లో నితీశ్ ఒక్క వికెట్ కూడా తీయలేదు. ఈ క్రమంలో లార్డ్స్ టెస్టులో పేస్ ఆల్‌రౌండర్ కోటాలో ఎవరిని ఆడించాలోనని టీమ్‌మేనేజ్‌మెంట్ సందిగ్ధంలో పడింది. అటు శార్దూల్, ఇటు నితీశ్ కుమార్‌లు ఘోరంగా విఫలం కావడంతో జట్టుకు ఎం చేయాలో పాలుపోవడం లేదు. లార్డ్స్ పిచ్ పేసర్లకు అనుకూలం కావడంతో ముగ్గురు పేసర్లతో పాటు వీరిద్దరిలో ఎవరో ఒకరికి జట్టులో చోటు దక్కడం ఖాయం. మరి నితీశ్‌కే అవకాశం ఇస్తారా? లేదంటే అనుభవానికి ఓటు వేసి శార్దూల్‌కు అవకాశం ఇస్తారా? అన్నది చూడాల్సిందే. లేక వీరిద్దరిని కాదని మరో ఆటగాడికి ఛాన్స్ ఇస్తారా ?అన్నది ఆసక్తికరంగా మారింది.







# వరల్డ్ నం. 1గా హ్యారీ బ్రూక్

## బౌలింగ్ టాప్‌లో బుమ్రా..

## బ్యాటర్ల టాప్10లోకి గిల్

**న్యూఢిల్లీ:** ప్రపంచ నెంబర్1గా ఇంగ్లండ్ స్టార్ ప్లేయర్ హ్యారీ బ్రూక్ నిలిచాడు. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టెస్టు బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో సరికొత్త రారాజుగా ఉద్భవించాడు. ఐసీసీ ప్రకటించిన తాజా ర్యాంకింగ్స్‌లో బ్రూక్ తన సహచరుడు జో రూట్‌ను అధిగమించి అగ్రస్థానానికి చేరుకున్నాడు. ఈ ఇంగ్లండ్ వైస్ కెప్టెన్ 886 పాయింట్లతో టాప్ ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు. అతడి తర్వాత స్థానంలో జో రూట్ 868 పాయింట్లతో ఉన్నాడు. భారత్‌తో ఇటీవల ముగిసిన రెండో టెస్టు మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో బ్రూక్ 158 పరుగులతో అద్భుతమైన సెంచరీ చేసి చెలరేగాడు. అంతకు ముందు తొలి టెస్టు మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో బ్రూక్ రాణించాడు. ఈ క్రమంలో అతడు వర్ల్డ్ నెంబర్ 1 టెస్టు బ్యాటర్‌గా అవతరించాడు. ఇక ఎడ్జ్‌బాస్టన్ టెస్టులో ఇంగ్లండ్‌పై తొలి ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీ (269), రెండో ఇన్నింగ్స్‌లో భారీ శతకం (161) సాధించిన టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ సైతం తాజా ర్యాంకింగ్స్‌లో అదరగొట్టాడు. గిల్ 807 పాయింట్లతో ఏకంగా 15 స్థానాలు మెరుగుపరచుకుని తన కెరీర్ బెస్ట్ ర్యాంకింగ్ ఆరో స్థానానికి చేరుకున్నాడు. ఇక గిల్‌తో పాటు, మరో ఇద్దరు బ్యాటర్లు టాప్10లో చోటు దక్కించుకున్నారు.

యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ 4వ స్థానంలో ఉండగా, వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ 8వ స్థానంలో నిలిచాడు.. మరోవైపు భారత్‌తో రెండో టెస్టులో సత్తా చాటిని ఇంగ్లండ్ కీపర్ జెమీ స్మిత్ 753 పాయింట్లతో 16 స్థానాలు ఎగబాకి 10వ ప్లేస్‌కు చేరుకున్నాడు. అయితే బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో పెద్దగా మార్పులు చోటు చేసుకోలేదు. టీమిండియా పేస్ గుర్రం జస్ప్రీత్ బుమ్రా (898) టాప్ ర్యాంక్‌లో కొనసాగుతుండగా, సఫారీ పేసర్ కగిసో రబాడ (851) రెండో ప్లేస్‌లో ఉన్నాడు. ఇక అల్ రౌండర్ల ర్యాంకింగ్స్‌లో రవీంద్ర జడేజా అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.

## ఆసియా ఛాంపియన్‌షిప్‌లో..
# ఛాంపియన్‌గా భారత్ రెజ్లింగ్ టీమ్

## ఖాతాలో 6 స్వర్ణాలు సహా 8 పతకాలు

**న్యూఢిల్లీ:** ఆసియా అండర్ 15 ఛాంపియన్‌షిప్‌లో భారత్ రెజ్లింగ్ బృందం ఆధిపత్యం చెలాయించింది. బిష్కెక్‌లో జరిగిన ఈ పోటీల్లో పురుషుల ఫ్రీస్టైల్ జట్టు ఛాంపియన్‌గా, మహిళల జట్టు రన్నరప్‌గా నిలిచింది. కిర్గిజస్థాన్‌లోని బిష్కెక్‌లో జరిగిన 2025 అండర్15 ఆసియా రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ రెజ్లింగ్ జట్లు అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చాయి. ఫ్రీస్టైల్ జట్టు 6 స్వర్ణాలు, 1 రజతం, 1 కాంస్యంతో సహా 8 పతకాలను గెలుచుకుని మొత్తం 203 పాయింట్లను సాధించాయి. ఈ నేపథ్యంలో 166 పాయింట్లతో జపాన్‌ను అధిగమించి మొత్తం ఛాంపియన్‌గా నిలిచింది. ఉత్కంఠ భరితంగా జరిగిన ఫైనల్లో 9 8 స్కోరుతో జపాన్ ప్రత్యర్థిపై విజయం సాధించి వాన్ష్ అహ్లావత్ పతకాల పట్టికను ప్రారంభించాడు. 44 కిలోల విభాగంలో ఆర్యన్ కిర్గిజ్ రెజ్లర్‌ను సాంకేతిక ఆధిపత్యంతో (16 6) ఓడించాడు. అలాగే



ప్రథమేష్ సూర్యకాంత్ పాటిల్ తన ఉజ్బెక్ ప్రత్యర్థిని 74 తేడాతో, శరదృతువు నాటికి సచిన్ (68 కిలోలు) తన ఉజ్బెక్ ప్రత్యర్థిని ఓడించి గెలిచారు. రోహిత్ మాన్ తజికిస్తాన్‌పై 100 టెక్నికల్ సుపీరియారిటీ విజయాన్ని సాధించాడు. కార్తీక్ (85 కిలోలు) కజకిస్తాన్‌పై 31 విజయంతో పోరాడాడు. కాగా మహిళల జట్టు సాహసోపేతమైన ప్రదర్శనను ప్రదర్శించి, 202 పాయింట్లతో మొత్తం మీద రెండవ స్థానంలో నిలిచింది. జపాన్ 217 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. భారతదేశం మరియు జపాన్ మధ్య జరిగిన పోటీలో భారతదేశం 2 స్వర్ణాలు, కాంస్యాన్ని గెలుచుకుంది, చివరికి మొత్తం 3 స్వర్ణాలు, 5 రజతాలు మరియు 1 కాంస్య పతకాన్ని సాధించింది. జియా (33 కిలోలు) తన జపాన్ ప్రత్యర్థిపై 42 తేడాతో విజయం సాధించి స్వర్ణం గెలుచుకోగా, పూర్వి శర్మ (66 కిలోలు) తన జపాన్ ప్రత్యర్థిపై 80 తేడాతో ఆధిపత్యం చెలాయించింది. ఇక దీక్ష (39 కిలోలు) తన కిర్గిజ్ ప్రత్యర్థిని పతనంలో ఓడించడం ద్వారా అద్భుత ప్రదర్శన ఇచ్చింది. 58 కిలోల కాంస్య పతక పోరులో, భారతదేశం జపాన్‌ను అధిగమించి మరో పతకాన్ని జోడించింది. గ్రీకో రోమన్ రెజ్లర్లు కఠినమైన సవాళ్లను ఎదుర్కొని మొత్తం పతకాల జాబితాలో 5వ స్థానంలో నిలిచారు. చాలా మంది రెజ్లర్లు కాంస్య పతక పోటీలలో ఓడిపోయినప్పటికీ, అభిషేక్ (48 కిలోలు) ఫైనల్‌కు చేరుకుని రజత పతకాన్ని సాధించాడు, కజకిస్తాన్‌పై 80 స్కోరుతో ఓడిపోయాడు. అదనంగా, పర్నమ్ సింగ్ (68 కిలోలు) కిర్గిజ్ రెజ్లర్‌పై 101 తేడాతో ఘన విజయం సాధించి కాంస్యం సాధించాడు.

# వాణిజ్యం

# ఆపిల్ సిఒఒగా సబిహ్ ఖాన్..

**వాషింగ్టన్, జులై 9:** టెక్ దిగ్గజం ఆపిల్ నాయకత్వ బాధ్యతల్లో కీలక మార్పులు చేసింది. భారతీయ మూలాలున్న వ్యక్తికి ముఖ్య బాధ్యతలు అప్పగించింది. చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ జెఫ్ విలియమ్స్ కంపెనీని వీడనుండడంతో, సిఇఒ టిమ్ కుక్ అదనపు భారం స్వీకరించనున్నారు. విలియమ్స్ సిఇఒ బాధ్యతలను ఆపిల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సబిహ్ ఖాన్‌కు ఈ నెలాఖర్లో అప్పగించనున్నారు. ఈక్రమంలో డిజైనింగ్ టీమ్ బాధ్యతలను నేరుగా టిమ్ కుక్ స్వీకరించనున్నారు. ఇక విలియమ్స్ స్థానంలో బాధ్యతలు స్వీకరించనున్న సబిహ్ ఖాన్‌కు సంస్థలో 30యేళ్ల అనుభవం ఉంది. గత ఆరేళ్లుగా ఆపిల్ గ్లోబెల్ సప్లై చైన్ ఇన్‌ఛార్జీగా వ్యవహరిస్తున్నారు. ఉత్పత్తి కార్యకలాపాలనూ పర్యవేక్షిస్తున్నారు. ఖాన్ మూలాలు భారత్‌లో ఉన్నాయి. ఆయన ఉత్తరప్రదేశ్ మొరాదాబాద్ జిల్లాలో 1966వ సంవత్సరంలో జన్మించారు. ఖాన్‌కు ప్రమోషన్‌పై సిఇఒ టిమ్ కుక్ మాట్లాడుతూ, ఆపిల్ పంపిణీ వ్యవస్థలను పర్యవేక్షిస్తూనే,



అత్యాధునిక ఉత్పాదక విధానాలకు సంబంధించి కీలక టెక్నాలజీల్లో సంస్థకు మార్గదర్శకత్వం చేశారు. అమెరికాలో ఆపిల్ కంపెనీ మానిఫ్యాక్చరింగ్ విస్తరణలో ఆయన కృషి ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ఎదురవుతున్న సవాళ్లను ఆపిల్ చురుగ్గా ఎదుర్కొనేలా సిద్ధం చేశారు అని పేర్కొన్నారు. ఈ యేడాది విలియమ్స్ సిఇఒ పదవి నుంచి వైదొలగినా, సిఇఒ టిమ్ కుక్‌తో కలిసి కొంత కాలం పనిచేయనున్నారు. దీంతో పాటు డిజైన్ టీమ్, ఆపిల్ వాచ్, కంపెనీ హెల్త్ ఇనీషియేటివ్‌ను పర్యవేక్షించనున్నారు. కానీ డిజైన్ టీమ్ మాత్రం టిమ్‌కుక్‌కు రిపోర్టింగ్ చేయ నుంది. జెఫ్‌తో కలిసి సుదీర్ఘకాలం పనిచేశాను. అతడు లేకుండా నేడు ఆపిల్ ఇలా ఉండేది కాదు. ఆయన ప్రపం చంలోనే అత్యంత గౌరవప్రద మైన పంపిణీ వ్యవస్థను సృష్టించారు. ఆపిల్ వాడ్ లాంచింగ్, దాని డెవలప్‌మెంట్ పర్యవేక్షించారు. ఇక ఆపిల్ హెల్త్ వ్యూహాన్ని రూపొందించారు. అద్భుతమైన దార్శనికతతో మా డిజైనర్స్ బృందానికి నాయకత్వం వహించారు అని సిఇఒ టిమ్ కుక్ పేర్కొన్నారు.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 9:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిసాయి. రేంజిబౌండ్ సెషన్ తర్వాత దిశా సంకేతాలు లేకపోవడంతో భారత ఈక్విటీ బెంచ్‌మార్క్ సూచీలు నష్టాల వద్ద ముగిసాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 176.43 పాయింట్లు క్షీణించి 83,536.08 వద్ద, ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 46.4 పాయింట్లు నష్టపోయి 25,476.10 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ మిడ్‌క్యాప్100 0.13శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.59శాతం పెరిగాయి. రంగాలవారీగా చూస్తే నిఫ్టీ రియాల్టీ, మెటల్, ఆయిల్ అండ్ గ్యాస్ వరుసగా 1.49శాతం, 1.4శాతం, 1.25శాతం నష్టపోయాయి. నిఫ్టీ ఎనర్జీ, ఐటి, మీడియా, పిఎస్‌యు బ్యాంకు, హెల్త్‌కేర్ వంటి షేర్లు క్షీణించాయి. వేదాంత షేర్లు 3శాతానికిపైగా నష్టపోయాయి. నిఫ్టీ ఎఫ్‌ఎంసిజి, ఆటో, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఫార్మా, కన్స్యూమర్ డ్యూరబుల్స్ లాభాల్లో ముగిసాయి. సెన్సెక్స్‌లోని 17 షేర్లు ప్రతికూలంగా ముగిసాయి. అదే సమయంలో హెచ్‌సిఎల్ టెక్, టాటా స్టీల్, టెక్ మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్, భారత్ ఎలక్ట్రానిక్స్ షేర్లు రెండు శాతం వరకు నష్టపోయాయి. బజాజ్ ఫైనాన్స్, హిందుస్థాన్ యూనిలీవర్, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఏసియన్ పెయింట్స్ భారీ లాభాల్లో ముగిసాయి.




# ఆర్‌బిఐ బాండ్లకు 8శాతానికిపైగా వడ్డీ!

**న్యూఢిల్లీ, జులై 9:** ఆర్‌బిఐ రెపో రేటును తగ్గించడంతో దాదాపు అన్ని బ్యాంకులూ ఫిక్స్‌డ్ డిపాజిటర్లపై వడ్డీరేట్లను తగ్గించాయి. దీంతో అధిక వడ్డీనిచ్చే ప్రత్యామ్నాయ పెట్టుబడి మార్గాల కోసం చాలా మంది చూస్తున్నారు. అధిక ప్రతిఫలం ఉన్న చోట రిస్క్ కూడా పొంచి ఉంటుంది. అలా రిస్క్ వద్దనుకునే వారికి మరో స్కీమ్ అందుబాటులో ఉంది. అదే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రవేశ పెట్టిన ఫ్లోటింగ్ రేట్ సేవింగ్స్ బాండ్స్ 2020. ఈ బాండ్లపై అధిక వడ్డీతో పాటు ఆర్‌బిఐ సార్వభౌమ గ్యారెంటీ కూడా లభిస్తుంది. మన డబ్బుకు పూర్తి భద్రత, దీర్ఘ కాలంలో మంచి రాబడి లభిస్తుంది. ఫ్లోటింగ్ రేట్ సేవింగ్స్ బాండ్లలో వడ్డీ రేటు ఎల్లప్పుడే ఒకేవిధంగా ఉండదు. ఆరు నెలలకోసారి మారుతూ ఉంటుంది. చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో ఒకటైన నేషనల్ సేవింగ్స్ స్కీమ్ (ఎన్‌ఎస్‌సి)తో ఈ వడ్డీ రేట్లు ముడిపడి ఉంటాయి. ఎన్‌ఎస్‌సి వడ్డీ రేటును పెంచితే ఈ బాండ్ల రేటు కూడా పెరుగుతుంది. అలాగే




ఎన్‌ఎస్‌సి వడ్డీ రేటు తగ్గితే ఈ బాండ్లపై వడ్డీ కూడా తగ్గుతుంది. ఎన్‌ఎస్‌సి అందించే వడ్డీ రేటు కన్నా 0.35శాతం ఎక్కువ రేటు ఈ బాండ్లపై లభిస్తుంది. 2025 జులై-డిసెంబరు అర్ధ వార్షికానికి 8.05శాతంగా వడ్డీ రేటును ఆర్‌బిఐ జులై 1న ఖరారు చేసింది. నేషనల్ సేవింగ్స్‌స్కీమ్ 7.7శాతం వడ్డీరేటు లభిస్తుండగా, ఆర్‌బిఐ బాండ్లపై 8.05శాతం వడ్డీ అందుతుంది. యేడాదికి రెండుసార్లు జనవరి1, జులై1 వడ్డీ మొత్తంఖాతాలో జమ అవుతుంది.

# 24% పెరిగిన 'ఫండ్స్' పెట్టుబడులు

## 'ఆంఫీ' లెక్కలప్రకారం మొత్తం రూ.74.4 లక్షల కోట్ల టర్నోవర్

**ముంబై, , జులై 9:** భారత్ ఈక్విటీ మ్యూచువల్‌ఫండ్స్ మార్కెట్‌లోకి పెట్టుబడులు ఒక్కసారిగా పెరిగాయి. గతనెలలో 24శాతం పెరిగి 23,587 కోట్ల రూపాయలు వచ్చినట్లు మ్యూచువల్ ఫండ్స్ అసోసియేషన్ వెల్లడించింది. గడచిన ఐదునెలల క్షీణత నుంచి ఒక్కసారిగా మెరుగుపడింది. ఈక్విటీ రంగాల్లోకి మ్యూచువల్ ఫండ్స్ 23,587 కోట్లు వచ్చాయి. అంతకుముందు నెలలో 19,013 కోట్ల కంటే ఎక్కువ పెట్టుబడులు ఉన్నట్లు తేలింది. గడచిన సంవత్సరం డిసెంబరు నుంచి వరుసగా తగ్గుతూనే వచ్చాయి. 41,156 కోట్ల నుంచి డిసెంబరులో 39,688 కోట్లకు దిగివచ్చాయి. ఫిబ్రవరిలో 29,303 కోట్లు, మార్చిలో 25,082కోట్లు, ఏప్రిల్‌లో 24,269 కోట్లు పెట్టుబడులు క్షీణించాయి. ఈ తగ్గుదలకు ముందు పెట్టుబడులు నవంబరులో 35,943 కోట్లు వరకూ వచ్చాయి. ఇక ఇతరత్రా చూస్తే డెట్‌ఫండ్స్‌లో 1711 కోట్లు విత్‌డ్రా అయ్యాయి. మేనెలలో 15,908 కోట్ల కంటే కొంతమేర మెరుగనిపించింది. అంతకుముందు ఏప్రిల్‌లోనే ఫండ్స్ మార్కెట్‌లోకి కరెన్సీ, ఈక్విటీ, ఫండ్స్ రంగాల్లోకి 2.2 లక్షల కోట్లు పెట్టుబడులుగా రావడం విశేషం. మొత్తంగా మ్యూచువల్‌ఫండ్ రంగం మొత్తం 49 వేల కోట్ల మేర జూన్‌నెలలో పెట్టుబడులు వచ్చినట్లు తేలింది. ఈ మొత్తంతో ఫండ్స్‌రంలో మొత్తం పెట్టుబడులు 74.4 లక్షల కోట్లుగా ఉన్నాయి. మేనెలాఖరునాటికి 72.2 లక్షల కోట్లుగా ఉంటే కొంతమేర మెరుగుపడింది. ఈక్విటీ అనుసంధానిత పెట్టుబడుల పథకాల్లో 556 కోట్లు వరకూ పెట్టుబడులు వచ్చాయి. ఈక్విటీ ఫండ్ కేటగిరీల్లో ఫ్లెక్సీ క్యాప్‌ఫండ్స్ జూన్‌నెలలో 5733కోట్ల వరకూ పెట్టుబడులు అందాయి. వీటికి అదనంగా స్మాల్ క్యాప్‌ఫండ్స్ 4024కోట్లు, మిడ్‌క్యాప్ ఫండ్స్ 3754 కోట్లు పెట్టుబడులు సాధించాయి. భారీ పెట్టుబడులపరంగా ఫండ్స్ నికరంగా 1694 కోట్లు మాత్రమే వచ్చాయని ఆంఫీ ప్రకటించింది.




# జూన్‌లో సిప్ పెట్టుబడుల రికార్డ్

**న్యూఢిల్లీ, జులై 9:** క్రమానుగల పెట్టుబడి విధానం (సిప్)లో పెట్టుబడులు పెట్టే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. జూన్ నెలలో రికార్డు స్థాయిలో రూ.27,269 కోట్లు మ్యూచువల్ ఫండ్లలోకి పెట్టుబడులు వచ్చాయి. మే నెలలో ఈ మొత్తం రూ.26,668 కోట్లుగా ఉంది. సిప్ పెట్టుబడులు తొలిసారి రూ.27వేల కోట్ల మార్కు దాటడం ఇదే తొలిసారి. గత నెలతో పోలిస్తే మొత్తంగా మ్యూచువల్ ఫండ్లలోకి పెట్టుబడులు 67శాతం మేర పెరిగాయి. మే నెలలో రూ.29,572 కోట్లు పెట్టుబడులు రాగా, జూన్‌లో ఈ మొత్తం రూ.49,310 కోట్లుగా ఉన్నట్లు మ్యూచువల్ ఫండ్ సంస్థల సంఘం (ఆంఫీ) బుధవారం వెల్లడించింది. ఈక్విటీ మ్యూచువల్ ఫండ్ కేటగిరీలో జూన్ నెలలో రూ.23,587 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. మే నెలలో ఈ మొత్తం రూ.19,013 కోట్లుగా ఉంది. ఇఎల్‌ఎస్‌ఎస్ ఫండ్స్ మినహా అన్ని ఈక్విటీ కేటగిరీల్లోనూ పెట్టుబడులు తరలివచ్చాయి. ఫ్లెక్సీ క్యాప్ ఫండ్స్‌లోకి అత్యధికంగా రూ.5,733 కోట్లు రాగా, స్మాల్ క్యాప్ ఫండ్స్‌లోకి రూ.4,024 కోట్లు, మిడ్‌క్యాప్ ఫండ్స్‌లోకి రూ.3,754 కోట్లు వచ్చాయి. డెట్ మ్యూచుల్ ఫండ్స్ కేటగిరీలో జూన్ నెలలో నికరంగా రూ.1,711 కోట్లు పెట్టుబడులు తరలి వెళ్లాయి. మే నెలలో ఈ మొత్తం రూ.15,908 కోట్ల ఔట్‌ఫ్లో ఉంది. షార్ట్ డ్యూరేషన్ ఫండ్స్‌లోకి రూ.10,276 కోట్లు, మనీ మార్కెట్ ఫండ్స్‌లోకి రూ.9,484 కోట్లు వచ్చాయి. లిక్విడ్ ఫండ్స్ నుంచి అత్యధికంగా రూ.25,196 కోట్లు తరలిపోయాయి. హైబ్రిడ్ ఫండ్స్‌లోకి ఇన్‌ఫ్లోస్ 12శాతం మేర పెరిగి రూ.23,222 కోట్లుగా నమోదైనట్లు డేటా వెల్లడించింది. ఆర్బిట్రేజ్ ఫండ్స్‌లోకి రూ.15,584 కోట్లు వచ్చాయి. జూన్ నెలలో గోల్డ్ ఇటిఎఫ్‌ల్లోకి అత్యధికంగా రూ.2,080 కోట్లు వచ్చాయి. మ్యూచువల్ ఫండ్స్ నిర్వహణలోని మొత్తం ఆస్తుల విలువ 3శాతం పెరిగి రూ.74.14 లక్షల కోట్లకు చేరింది. మే నెలలో ఈ మొత్తం రూ.71.93 లక్షల కోట్లుగా ఉంది. జూన్ నెలకుగానూ సిప్ చేసిన ఖాతాల సంఖ్య మే నెలతో పోలిస్తే 8.56 కోట్ల నుంచి 8.64 కోట్లకు పెరిగాయి.




# రిలయన్స్ జియో ఐపిఒ ఈ యేడాది లేనట్లే!

**ముంబై, జులై 9:** ఇన్వెస్టర్లు ఎంతగానో ఎదురుచూస్తున్న ఐపిఒల్లో రిలయన్స్ జియో ఒకటి. రాబోయే ఐదేళ్లలో రిలయన్స్ నుంచి రిటైల్, జియో కంపెనీలు లిస్టింగ్‌కు రాబోతున్నాయంటూ ముఖేష్ అంబానీ ప్రకటించినప్పటి నుంచి జియో ఐపిఒ పట్ల ఇన్వెస్టర్లలో ఆసక్తి నెలకొంది. కానీ ఎప్పటికప్పుడు ఈ ప్రణాళికలు వాయిదా పడుతూనే ఉన్నాయి. ఈ యేడాది కూడా ఐపిఒకు తీసుకురాకూడదని రిలయన్స్ భావిస్తోందని సంబంధిత వర్గాలు తెలిపాయి. అతిపెద్ద టెలికం కంపెనీ అయిన జియో విలువను 100 బిలియన్ డాలర్లుగా అనలిస్టులు పేర్కొంటున్నారు. ఈ మొత్తాన్ని ఐపిఒకు ముందే పెంచాలని జియో భావిస్తోంది. టెలికం విభాగంలో అధిక ఆదాయం సాధించడంతో పాటు సబ్‌స్క్రైబర్ల బేస్ పెంచుకోవడం ఇందులో




మొదటిది. జియో ప్లాట్‌ఫామ్స్‌కు వచ్చే వార్షికాదాయంలో దాదాపు 80శాతం ఆదాయం టెలికం వ్యాపారం నుంచే సమకూరుతోంది. ఈ సంస్థ టెలికం వ్యాపారంతో పాటు వివిధ యాప్స్‌ను, కనెక్టెడ్ డివైజులు, ఎంటర్‌ప్రైజెస్‌కు ఎఐ సొల్యూషన్లను అందిస్తోంది. దీన్ని విస్తరించాలని భావిస్తోంది. తద్వారా రెవెన్యూను పెంచుకోవాలనుకుంటోందని కూడా పేర్కొన్నాయి. జియోను ఐపిఒకు తీసుకురావానుకుంటున్న విషయాన్ని 2019లో ముఖేష్ అంబానీ ప్రకటించారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.